మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

రాజన్న సిరిసిల్ల | సోమవారం | 06.07.2026 | సంపుటి : 01 | సంచిక : 181 | పేజీలు : 12 | వెల : 2/-

RAJANNA SIRICILLA | MONDAY | 06.07.2026 | Volume : 01 | Issue :181 | Pages : 12 | Cost : 2/-

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006

## మెట్రోపై ప్రత్యేక
# చొరవ చూపండి

● తెలంగాణకు ఫేజ్-1 ● అప్పగింతలో వేగం పెంచాలి ● ఫేజ్-2 నిర్మాణానికి తక్షణమే అమోదం తెలపాలి ● ఎస్‌బీఐ క్యాప్స్‌ను తక్షణమే నియమించండి ● ఆలస్యమయ్యేకొద్దీ ప్రాజెక్టు వ్యయం పెరిగే ప్రమాదం ● కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి వేర్వేరు లేఖలు



**హైదరాబాద్, జూలై 05:** హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-1ను తెలంగాణకు బదిలీ చేసే విషయంలో వేగం పెంచాలనీ, ఫేజ్-2 నిర్మాణానికి తక్ష?ణమే ఆమోదం తెలపాలని ఆయన విన్నవించారు. ఎస్‌బీఐ క్యాప్స్‌ను తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేసే కొద్దీ మెట్రో రైలు ప్రాజెక్టు వ్యయం పెరిగే ప్రమాదం ఉందని మిగతా2లో...

## నన్ను, పవన్‌ను తిట్టించడానికి వైసీపీ ఫండింగ్: సీఎం చంద్రబాబు



**హైదరాబాద్,జూలై 05:**మీడియాతో చిట్‌చాట్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను తిట్టించడానికి వైసీపీ పార్టీ సోషల్ మీడియా బ్యాచ్‌కి భారీగా ఫండింగ్ ఇస్తోందని అన్నారు. డబ్బులు ఎరచూపి తమపై దుష్ప్రచారం చేయిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా2లో...

## వచ్చే మూడు రోజులు వర్షాలు..

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం



**హైదరాబాద్, జూలై 05:**బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారిందని, ఇది ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతానికి సమీపంలో కేంద్రీకృతమై మిగతా2లో...



## మజ్లిస్ అంటే భయమా? ప్రేమా?

- కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 05:** సల్కం చెరువు బఫర్ జోన్ లో బారిస్టర్ ఫాతిమా ఒవైసీ విద్యా సంస్థలు ఉన్నట్లు తీవ్ర ఆరోపణలు వస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. మజ్లిస్ అంటే భయమా? ప్రేమా? లేక రెండూ ఉన్నా యా? అని ఆయన ఆదివారం 'ఎక్స్' వేదికగా రాష్ట్ర ప్ర భుత్వాన్ని ప్రశ్నించారు. మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకునే

మిగతా2లో...

## కేసీఆర్‌పై కక్షతోనే కాళేశ్వరం మోటార్లు
# నడపడంలేదు?

- వారం రోజులు అప్పగిస్తే రాష్ట్రమంతా నీళ్లు పారిస్తాం

●మేడిగడ్డతో అవసరం లేకుండానే కన్నెపల్లి నుంచి నీటి తరలింపు సాధ్యం ●ప్రభుత్వం స్పందించకుంటే 50వేల మందితో పంప్‌హౌస్ ముట్టడి : బీఆర్ఎస్ వర్కింగ్ ●ప్రెసిడెంట్ కేటీఆర్ పంప్‌హౌస్ పరిశీలన



**మహదేవపూర్/ జనగామ/అదిలాబాద్, జూలై 05:** కేసీఆర్‌పై ఉన్న రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మోటార్లను నడపడంలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల బృందం జయశంకర్ ?భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించింది.. ఈ సందర్భంగా ?ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ ప్రస్తుతం 98వేల క్యూసెక్కుల గోదావరి నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందని తెలిపారు. ఎంతటి కరువులోనైనా నీటి నిల్వ ఉండే అద్భుతమైన ప్రాంతం కన్నెపలి అని, మేడిగడ్డ మిగతా2లో...



## దక్షిణ కొరియా భారత రాయబారి గౌరంగలాల్ దాస్‌తో మంత్రి లోకేశ్ భేటీ..

**సియోల్, జూలై 05:** సౌత్ కొరియాలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. సియోల్‌లో ఇవాళ (ఆదివారం) మంత్రి లోకేశ్‌తో దక్షిణ కొరియా భారత రాయబారి గౌరంగలాల్ దాస్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శాంసంగ్, ఎల్‌జీ, ఎస్‌కే, ఏఎస్ఐపీ-ఏపీఏసీటీ ఓశాట్‌ల ఆధారంగా ఇండియా సెమీకండక్టర్ మిషన్, ఏపీ ఎలక్ట్రానిక్స్ పాలసీ 4.0 కోసం చర్యలు చేపట్టాలని మిగతా2లో...

## మేడిగడ్డలో నీరు నింపడం
# అసాధ్యం

ప్రమాదమని ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించింది

పొరపాట్లను కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

2027 లోగా కాళేశ్వరం మరమ్మతులు పూర్తి చేస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, జూలై 05:** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఈ ఏడాది నీరు నింపడం సాధ్యం కాదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని సచివాల యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 'మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లో లోపాలున్నాయని నిపుణులు తెలిపారు. నీరు నిల్వ చేస్తే మేడిగడ్డ కొట్టుకుపోతుంది. భద్రాచలంతో పాటు దాదాపు 40 గ్రామాలు మునిగిపోతాయని ఇంజినీర్లు చెప్పారు. ప్రాజెక్ట్ నాణ్యతతో నిర్మించి ఉంటే వినియోగించేందుకు మాకు అభ్యంతరం లేదు. బ్యారేజీల గేట్లు దింపే మిగతా2లో...



## మేడిగడ్డపై బిఆర్ఎస్ నాయకుల రాజకీయ డ్రామాలు: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూలై 05:** మేడిగడ్డ బ్యారేజ్ విషయంలో బిఆర్ఎస్ నాయకులు రాజకీయ డ్రామాలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేయడం లేదని, ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ ఏకైక లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ, సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేయడం లేదని, ప్రజల ప్రాణ రక్షణే ప్రభుత్వ లక్ష్యమని, కేంద్ర నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ స్పష్టమైన సూచనలు ఇచ్చిన తర్వాత కూడా

మిగతా2లో...

## ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఆ కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

●హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ ● ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబాటు ● 361 మంది లబ్ధిదారులకు 2 బీహెచ్‌కే పట్టాల పంపిణీ : మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజహరుద్దీన్




**హైదరాబాద్, జూలై 05:** ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పేదలు ఉపాధి పొందుతున్న ప్రాంతాలకు సమీపంలోనే గృహాలు నిర్మించి అందజేస్తామని తెలిపారు. ఇందుకోసం అవసరమైతే విలువైన ప్రభుత్వ భూములను కేటాయించడానికీ వెనుకాడబోమన్నారు. ఆదివారం హైదరాబాద్ జిల్లా మిగతా2లో...

# మెట్రోపై ప్రత్యేక చొరవ చూపండి

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మనోహర్‌లాల్ ఖట్టర్, జి.కిషన్‌రెడ్డిలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం వేర్వేరుగా లేఖలు రాశారు. గత నెల 23, 24 తేదీల్లో కిషన్‌రెడ్డి సమక్షంలో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, మనోహర్‌లాల్ ఖట్టర్‌తో జరిగిన సమావేశాల్లో హైదరాబాద్ మెట్రో ఫేజ్–1 బదిలీ, ఫేజ్–2 విస్తరణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, వాటిల్లో ఏ ఒక్కటీ అమల్లోకి రాలేదని సీఎం ఎత్తిచూపారు. ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ (ఎస్‌బీఐ క్యాప్స్)కు హైదరాబాద్ మెట్రో ఫేజ్–1 విలువ నిర్ధారణ, ఆర్థిక పరిస్థితుల సమీక్ష, తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ చేసేందుకు అవసరమైన ఆర్థిక పరిశీలన బాధ్యతలు అప్పగించేందుకు అంగీకరించిన విషయాన్ని గుర్తుచేశారు.ప్రస్తుతమున్న అధిక వడ్డీ రుణాలను తక్కువ వడ్డీ రుణాలుగా మార్చే రీఫైనాన్సింగ్ అవకాశాలను కూడా ఎస్‌బీఐ క్యాప్స్ పరిశీలించాలంటూ నిర్ణయించిన విషయాన్ని ప్రస్తావించారు. మెట్రో ఫేజ్–2 నిర్మాణానికి భారీ స్థాయిలో పెట్టుబడులు అవసరమవుతాయని వివరించారు. అందుకే అదే సంస్థ ద్వారా అవసరమైన ఆర్థిక నమూనా, దీర్ఘకాలిక రుణాలు, నిధుల సమీకరణ మార్గాలు, ప్రాజెక్టు అమలుకు కావాల్సిన ఆర్థిక వ్యూహాన్ని రూపొందించాలని సమావేశంలో నిర్ణయించినట్టు తెలిపారు. ఈ ప్రక్రియ కోసం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్)ను వెంటనే ఖరారు చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ వ్యవహారాన్ని సమన్వయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే మున్సిపల్ పరిపాలనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నోడల్ అధికారిగా నియమించినట్టు పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు కేంద్రం ఎస్‌బీఐ క్యాప్స్‌ను అధికారికంగా నియమించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌ను కూడా ఇంకా రాష్ట్ర ప్రభుత్వానికి పంపలేదని గుర్తుచేశారు.దీంతో మెట్రో ఫేజ్–1 బదిలీ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయిందనీ, రోజువారీ నిర్వహణలో కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌బీఐ క్యాప్స్ జాప్యం వల్ల మెట్రో ఫేజ్–2 సమగ్ర ప్రాజెక్టు నివేదికలకు కేంద్ర అనుమతులు కూడా ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల నిధుల సమీకరణ ముందుకు సాగట్లేదనీ, ప్రాజెక్టు ప్రారంభం మరింత ఆలస్యమవుతున్నదని తెలిపారు. ఇలా ఆలస్యమయ్యే కొద్దీ ధరల పెరుగుదల, వడ్డీ భారం, నిర్మాణ సామగ్రి వ్యయం పెరగడం వంటి కారణాలతో ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటనీ, పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీ, విస్తరిస్తున్న నగర పరిధి, భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకుంటే మెట్రో విస్తరణ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఫేజ్–1 బదిలీ పూర్తయి, ఫేజ్–2 వేగంగా అమలైతే నగర ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా నగరాభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని సీఎం కోరారు.

# కేసీఆర్‌పై కక్షతోనే కాళేశ్వరం మోటార్లు నడపడంలేదు?

(మొదటి పేజీ తరువాయి)

బ్యారేజీతో అవసరం లేకుండానే కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లు ఆన్ చేసి ఫ్లడ్ ఫ్లో ద్వారా మిడ్ మా నేరు, ఎస్సారెస్పీ, ఎల్లంపల్లికి నీటిని తరలించవచ్చని పేర్కొన్నారు. నీళ్లు ఇవ్వాలని రైతులు, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, రసమయి బాలకి షన్ కోరినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కన్నెపల్లి పంపులు ఆన్ చేస్తే నీళ్లు వస్తాయనే విషయం కాంగ్రెస్ నాయకులకు కూడా తెలుస న్నారు. ఒకవేళ నీళ్లిస్తే రైతులకు యూరియా, మద్దతు ధర, బోనస్, 24 గంటల కరెంట్ ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే రేవంత్ రెడ్డి సర్కార్ మోటా ర్లు ఆన్ చేయడం లేదని ఆరోపించారు. ఎన్డీఎస్ఏ నివేదికలను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందన్నారు. కేసీఆర్‌కు వారం రోజు లు కాళేశ్వరం ప్రాజెక్టును అప్పగిస్తే రాష్ట్రమంతటా నీళ్లు పారిస్తామని సవాల్ విసిరారు.

**హైదరాబాద్‌కు తాగునీటి సంక్షోభం**

రాష్ట్రంలో 26 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని, ఎల్‌నినో ప్రభావం ఉంటుందని తాము మూడు నెలల క్రితమే హెచ్చరించామని కేటీఆర్ గుర్తు చేశారు. ఉమ్మడి ఏడు జిల్లాలకు సాగునీటితో పాటు హైదరాబాద్ కు తాగునీరు అందించే సామర్థ్యం కాళేశ్వరానికి ఉందన్నారు. కాంగ్రెస్ చేతకానితనం వల్ల ప్రాజెక్టును పడావు పెట్టడంతో హైదరాబాద్‌లో రోజుకు 15 వేల వాటర్ ట్యాంకర్లు తిరుగుతున్నాయని అన్నారు. త్వరలోనే తీవ్ర తాగునీటి సంక్షోభం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రూ.94 వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే .. అందులో రూ. లక్ష కోట్ల అవినీతి జరిగిందని ప్రచారం చేయడంపై కేటీఆర్ మండిపడ్డారు. 'సీఎం రేవంత్‌రెడ్డికి సోయి ... మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి స్పృహ ఉందా..అని ప్రశ్నించారు. కాళేశ్వరం వల్లే రాష్ట్రం వరి ఉత్పత్తిలో పంజాబ్‌ను దాటి నెంబర్ వన్ స్థానాని కి చేరిందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో సుంకిశాల గోడ కూలినా, వట్టెం పంప్‌హౌస్ కొట్టుకుపోయినా, ఎస్ఎల్బీసీ టన్నెల్ కూలి ఎనిమిదిమంది చనిపోయినా పట్టించుకోని ప్రభుత్వం, కాళేశ్వరంపై మాత్రం విషం చిమ్ముతోందని ధ్వజమెత్తారు. కక్షపూరిత రాజకీయాలు పక్కన పెట్టి కన్నెపల్లి మోటర్లు నడపాలని, లేనిపక్షంలో 50 వేల మంది రైతులతో కలిసి పంప్‌హౌస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. పర్యటనలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుతో పాటు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**కన్నెపల్లి పంప్ హౌస్ పర్యటన ఉద్రిక్తం**

కేటీఆర్ కన్నెపల్లి పంప్ హౌస్ పర్యటన సందర్భంగా జనగామ జిల్లా పెంబర్తి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పంప్‌హౌస్ సందర్శనకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన కేటీఆర్ కాన్వాయిను పెంబర్తి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు అడ్డుకున్నారు. హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారిపై భారీ సంఖ్యలో పోలీసులు మోహరించి, కేటీఆర్‌తో పాటు వస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతుల వాహనాలను పలుచోట్ల నిలిపివేశారు. పెంబర్తి వద్ద రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో కేటీఆర్ కాన్వాయి ముందుకు సాగలేకపోయింది. దీంతో కేటీఆర్ వాహనం దిగి పోలీసు అధికారులతో మాట్లాడారు. అంతలో అక్కడికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

# మేడిగడ్డలో నీరు నింపడం అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి లేదు. నీరు నిల్వ చేయకుండా ఎత్తిపోయడం సాధ్యం కాదు' అని ఉత్తమ్ ఈ సదర్భంగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతల కక్కుర్తితో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.11 వేల కోట్లు ఖర్చు చేసిన తర్వాత కమీషన్ల కోసమే ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చారని విమర్శించారు. ఎక్కువ ఖర్చు చేస్తే ఎక్కువ కమీషన్లు వస్తాయని భావించి చేసిన తప్పిదం ఉత్తర తెలంగాణకు శాపంగా మారిందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.1.81లక్షల కోట్లు ఖర్చు చేసి లక్ష ఎకరాల ఆయకట్టుకు కూడా నీరివ్వలేక పోయారని ఎద్దేవా చేశారు. పాలమూరు రంగారెడ్డి, సీతారామ సాగర్, కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, నెట్టెంపాడు, డిండీ మొదలగు ప్రాజెక్ట్‌లన్ని అసంపూర్తిగానే ఉన్నాయని గుర్తు చేశారు.తాము అధికారంలో వచ్చాక ఇరిగేషన్ శాఖను చక్కదిద్దామని వివరించారు. 'ఉల్టా చోర్ కొత్వాల్‌కు దండే' అన్నట్టుగా బీఆర్ఎస్ నేతల తీరు ఉందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టింది కేసీఆర్ హయాంలోనే.. కూలిపోయింది కూడా ఆయన హయాంలోనే అని ఇంజినీర్లు రిపోర్ట్ ఇచ్చారని ప్రస్తావించారు. కన్నెపల్లి పంపు ఆన్ చేసి నీరివ్వాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రాజెక్టును సరిగ్గా కడితే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కాళేశ్వరం సమస్యను రాజకీయ కోణంలో కాకుండా ఇంజినీరింగ్ కోణంలో చూడాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యంత కీలక అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం బాధ్యతారాహిత్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025 ఏప్రిల్ 24న కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ పూర్తి స్థాయి నివేదిక ఇస్తూ పలు సిఫారసులు చేసిందని మంత్రి గుర్తు చేశారు. అది చేసిన సూచనల మేరకు గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ సర్వేలు, 80 మీటర్ల లోతు వరకు బోర్ హోల్స్, హైడ్రాలిక్ మోడలింగ్, కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్, డిజిటల్ ట్విన్ సిమ్యులేషన్లు వంటి అత్యాధునిక పరీక్షలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ పనులను పుణేలోని కేంద్ర జల, విద్యుత్ పరిశోధన సంస్థ (సీడబ్ల్యూపీఆర్ఎస్), ఐఐటీ ముంబాయి, ఎన్‌డీఎస్‌ఏ, కేంద్ర జల సంఘం పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. భద్రతపై పూర్తి స్థాయి నమ్మకం వచ్చిన తర్వాతే బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తీసుకొని పంపింగ్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. అపోహలు సృష్టించే రాజకీయ ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డ వద్ద కనిష్ట పాండ్ లెవెల్ లేకపోవడంతో కన్నెపల్లి పంపింగ్ అసాధ్యంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో డిజైన్‌లను ఖరారు చేసి, వరదలు తగ్గిన వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని వివరించారు.

# ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఆ కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్ ఓవైసీ, మాజీద్ హుస్సేన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలతో కలిసి మంత్రి 361 మంది లబ్ధిదారులకు 2 బీహెచ్‌కే గృహాల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. పేదలు వివిధ వృత్తుల ద్వారా ఉపాధి పొందుతున్న ప్రాంతాలకు సమీపంలోనే గృహాలు నిర్మించి ఇవ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఇందుకోసం అవసరమైన ప్రభుత్వ భూములను వినియోగిస్తామని చెప్పారు. గత పదేండ్లుగా ఇండ్ల కోసం ఎదురుచూస్తూ పేదలు పడిన ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. ఆ ఆలస్యానికి ప్రభుత్వ ప్రతినిధిగా విచారం వ్యక్తం చేస్తున్నానని, ఇకపై సంక్షేమ పథకాల అమలులో జాప్యానికి తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు.అర్హులైన ప్రతి కుటుంబానికి 48 గంటల్లోనే రేషన్ కార్డు జారీ చేస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు. నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. త్వరలో మరో రెండు లక్షల సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు చేయనున్నట్టు తెలిపారు.

వాంబే హౌసింగ్, జేఎన్ఎన్‌యూఆర్ఎం కింద నిర్మించిన పాత భవనాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి వాటి స్థానంలో కొత్త గృహాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కొత్త ఇండ్ల కేటాయింపులో వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ.. పేదలకు శాశ్వత నివాసం కల్పించడం సామాజిక న్యాయంలో భాగమని, ప్రభుత్వం నిరంతరం పేదల పక్షాన నిలుస్తుందన్నారు.ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ.. మొత్తం 361 మంది లబ్దిదారులకు గృహాల పట్టాలు పంపిణీ చేసినట్టు తెలిపారు.

ఇందులో చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని బండ్లగూడ మండలానికి చెందిన 187 మంది, నాంపల్లి నియోజకవర్గంలోని ఆసిఫ్‌నగర్ మండలానికి చెందిన 79 మంది, నాచారం కాలనీకి చెందిన 95 మంది లబ్దిదారులు ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మినరల్ కార్పొరేషన్ చైర్మెన్ అనిల్ కుమార్, వాల్మీకి బోయ కార్పొరేషన్ వైస్ చైర్మెన్ నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ నారాయణ, హైదరాబాద్ ఆర్డీఓ రామకృష్ణ, సికింద్రాబాద్ ఆర్డీఓ సాయిరామ్, ఖైరతాబాద్ తహసీల్దార్ ప్రేమ్ కుమార్, ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ జ్యోతి, బండ్లగూడ తహసీల్దార్ ప్రవీణ్, గృహనిర్మాణ, రెవెన్యూ శాఖల అధికారులులు, పాల్గొన్నారు.

# నన్ను, పవన్‌ను తిట్టించడానికి వైసీపీ ఫండింగ్: సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. రాష్ట్రంలో సైబర్ దాడులు, అసభ్య పోస్టులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన.. ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# వచ్చే మూడు రోజులు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. వచ్చే 24 గంటల్లో ఇది పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతూ ఉత్తర ఒడిశా తీరాన్ని దాటే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. దీని ప్రభావంతో వచ్చే మూడ్రోజులు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.వర్షాలు కురిసే సమయంలో గంటకు 50–60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నది. భారీ వర్షాలు కురుసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరోవైపు నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని, రాబోయే మూడ్రోజులు గుజరాత్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లోని ప్రాంతాలకు విస్తరిస్తాయని వెల్లడించింది.

# మజ్లిస్ అంటే భయమా? ప్రేమా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని ఆయన దుయ్యబట్టారు. భూములు, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో కమీషన్ల కోసం ఆరాటపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం, సామాన్య ప్రజల జీవనోపాధిని బలిచేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో మజ్లిస్ పార్టీని కాపాడేందుకు ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడటం లేదని ఆయన దుయ్యబట్టారు. రేవంత్ సర్కార్ సెలక్టివ్ గవర్నెన్స్ (పక్షపాత పాలన)కు హైడ్రా ఓ ఉదాహరణ అని తెలిపారు.సామాన్య ప్రజల విషయంలో మాత్రం వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ, కఠినంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం సల్కం చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్, బఫర్ జోన్‌లో ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బారిస్టర్ ఫాతిమా ఓవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్ విషయంలో మాత్రం మౌనంగా ఉంటూ మీనమేషాలు లెక్కిస్తోందని ఆయన విమర్శించారు. రాష్ట్ర హైకోర్టు పలుమార్లు జోక్యం చేసుకుని ప్రభుత్వ జాప్యంపై చీవాట్లు పెట్టినా ప్రభుత్వ తీరులో రావడం లేదని, హైడ్రా, విద్యా శా ఖ సహా పలు శాఖల నుంచి వివరాలు కోరినా సామాన్య ప్ర జల విషయంలో చూపే తొందరపాటును ఫాతిమా కాలేజ్ వ్యవహారంలో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చూపించడం లేదని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మజ్లిస్ పార్టీని యా వత్ ముస్లిం సమాజానికి ప్రతినిధిగా భావిస్తున్నట్లుగా వ్యవహరిస్తోందని ఆయన దుయ్యబట్టారు. ఇది పూర్తిగా తప్పు. హైడ్రా చర్యల వల్ల పేద ముస్లింల ఇళ్లు కూడా కూల్చివేయబడ్డాయని, వారి జీవనోపాధి దెబ్బతిన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమయంలో వారి తరఫున మజ్లిస్ గానీ, కాంగ్రెస్ గానీ ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆ యన తెలిపారు.కానీ ఒవైసీ సోదరుల ఆస్తుల విషయంలో మాత్రం ఈ రెండు పార్టీలు ఒకే ఆలోచనతో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ముస్లిం సమాజంపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమలేదని, తమ మిత్రుడైన ఒవైసీకి ఇబ్బంది కలగకూడదన్నట్లుగా, మజ్లిస్ ప్రయోజనాలకు కాపాడేలా రేవంత్ సర్కారు వ్యవహరిస్తోందని స్పష్టంగా అర్థమవుతోందని ఆ యన పేర్కొన్నారు. ఫాతిమా విద్యా సంస్థల వ్యవహారం కాం గ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలను, మజ్లిస్ ద్వం ద్వ వైఖరిని బట్టబయలు చేసిందని ఈ రెండు పార్టీలకు తా ము ముస్లిం సమాజానికి ప్రతినిధులం అని చెప్పుకునే హ క్కులేదని ఈ విషయం తేటతెల్లం చేసిందని తెలిపారు.

# దక్షిణ కొరియా భారత రాయబారి గౌరంగలాల్ దాస్‌తో మంత్రి లోకేశ్ భేటీ..

(మొదటి పేజీ తరువాయి)

గౌరంగలాల్ దాస్‌ని లోకేశ్ కోరారు. ఇందుకు అనుగుణంగా కొరియన్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు, చిప్ దిగ్గజాలను ఆంధ్రప్రదేశ్‌కు రప్పించేందుకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఏపీలో శ్రీసిటీ, నాయుడుపేట, కొప్పర్తి, విశాఖపట్నంలో రెడీ టు యూజ్ క్లస్టర్లు సిద్ధంగా ఉన్నాయని మంత్రి లోకేశ్ తెలిపారు. ఐఐటీ తిరుపతి, ఐఐఐటీ శ్రీసిటీ, ఆంధ్ర విశ్వవిద్యాలయాలతో కలిసి కొరియా–అనుసంధాన నైపుణ్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఏప్రిల్ 2026లో సౌత్ కొరియా అధ్యక్షుడు లీ జే–మ్యుంగ్ భారత్ పర్యటన సందర్భంగా 'కొరియా ఎన్‌క్లేవ్'కు సిద్ధంగా ఉన్నామన్నారు. కొరియన్ చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం ఉద్దేశించిన ప్లగ్–అండ్–ప్లే టౌన్‌షిప్‌కు శ్రీసిటీలో ఆతిథ్యం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కొరియా ప్రాధాన్యతారంగ పరిశ్రమలను ఏపీకి తీసుకొచ్చేందుకు చొరవ చూపాలని ఈ సందర్భంగా గౌరంగలాల్ దాస్‌ను కోరారు. అనంతపురంలో కియా, హ్యుందాయ్ మోబిస్ ఆటో–ఈవీ క్లస్టర్‌ను విస్తరించడంపైనా వారిద్దరూ చర్చించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తీరంలో హెచ్‌డీ హ్యుందాయ్ తరహా గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్, బ్యాటరీ/గ్రీన్–హైడ్రోజన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేశ్ సూచించారు. ఏపీ–సౌత్ కొరియా మధ్య సంబంధాల బలోపేతానికి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొరియా ప్లస్, ఖూ=ూ, భారత్–కొరియా పారిశ్రామిక సహకార కమిటీలను అనుసంధానిస్తూ ఒక ప్రత్యేక ఏపీ–కొరియా డెస్క్ ఏర్పాటు చేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. 10న నిర్వహించే సియోల్ ఇన్వెస్టర్ రోడ్‌షో, +2+ అవగాహన ఒప్పందాల వైపు మళ్లించేలా చొరవ చూపాల్సిందిగా భారత రాయబారి గౌరంగలాల్ దాస్‌కి మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# మేడిగడ్డపై బిఆర్ఎస్ నాయకుల రాజకీయ డ్రామాలు: మంత్రి సీతక్క

(మొదటి పేజీ తరువాయి)



బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీలో నీటిని నిల్వ చేయొద్దని, కన్నేపల్లి పంప్‌హౌజ్ నుంచి నీటిని ఎత్తిపోసే విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని నిపుణులు హెచ్చరించారని గుర్తుచేశారు.అయినప్పటికీ కెటిఆర్, కెసిఆర్‌లు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరంగా కాకుండా బిఆర్ఎస్ అవినీతికి ప్రతీకగా మారిందని ఆరోపించారు. లక్షన్నర కోట్లు ఖర్చుపెట్టి కట్టిన కాళేశ్వరం కూలేశ్వరమైందన్నారు. మేడిగడ్డ కుంగిపోవడం, పంపులు మునిగిపోవడం, వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా కావడం బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతికి శాశ్వత సాక్ష్యాలన్నారు. ఇది నీళ్ల ఎత్తిపోతల పథకం కాదని, నిధుల ఎత్తిపోతల పథకమని తెలంగాణ ప్రజలు ఇప్పటికే తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. కెటిఆర్ ఒక మాట, కెసిఆర్ మరో మాట మాట్లాడుతున్నారని, నిజంగా తమ మాటలపై విశ్వాసం ఉంటే ఢిల్లీలోని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఎదుట తమ వాదనను నిరూపించాలని సవాల్ విసిరారు. మీడియా కెమెరాల ముందు డ్రామాలు చేయడం కంటే నిపుణుల ముందు నిలబడి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం ప్రకటిత ఇంజినీర్ల మాటలు వినదని, నిపుణుల సూచనల మేరకే ముందుకుసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# వర్షం పడితే చాలు... గ్రామ రహదారి చెరువుగా మారుతోంది



ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్, జులై 05,సిర్పూర్ టీ: మండలం పారిగాం గ్రామంలో స్వల్ప వర్షం కురిసినా ప్రధాన రహదారిపై నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం, రహదారి సరిగా లేకపోవడంతో వర్షపు నీరు బయటకు వెళ్లకుండా రోడ్డుపైనే నిలిచిపోతోంది. దీంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో నిలిచిన నీటిలో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లుగా ఇదే సమస్య కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టి, రహదారిని మరమ్మతు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని వారు అధికారులను కోరుతున్నారు.

# ప్రధాన రహదారిపై గుంతలు.... పట్టించుకోని అధికారులు



ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్, జులై 05,సిర్పూర్ (టి): మండల కేంద్రంలోని బంధన్ బ్యాంకు సమీపంలో ప్రధాన రహదారిపై భారీ గుంతలు ఏర్పడి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతు చర్యలు చేపట్టకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాల కారణంగా గుంతలు మరింత పెద్దవిగా మారి ప్రమాదాలకు కారణమవుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని, రాత్రి సమయంలో ఈ మార్గంలో ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారిందని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిని వెంటనే మరమ్మతు చేయాలని, ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# వేములవాడలో ఘనంగా మాల సంఘం బోనాల వేడుకలు...!

- బీజేపీ నేతల సందడి, సంటి మహేష్‌కు శుభాకాంక్షలు.



సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జులై -05 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి. మాల సంఘం ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని పోచమ్మ తల్లి ఆలయంలో బోనాల వేడుకలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. మహిళలు సంప్రదాయ వస్త్రాలలో బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పుళ్లు, పాటలతో ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో నిండిపోయింది.ఈ వేడుకల సందర్భంగా బీజేపీ నేతలు కూడా పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సంటి మహేష్ నివాసానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శులు ప్రతాప రామకృష్ణ, రేగుల మల్లికార్జున్ వెళ్లి కలిసి సంటి మహేష్‌కు బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పండుగలు జరుపుకోవాలని, తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక అని వారు అన్నారు. కార్యక్రమం చివరలో ప్రతాప రామకృష్ణను సంటి మహేష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంటి అంజిబాబు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధ వరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి.



మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి జూలై 5. పాపన్నపేట్ మండలం కుర్తివాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దుర్గయ్య కుమార్తె నిఖిత వివాహం ఆనంద్ తో మండలంలోని అనంత పద్మనాభ స్వామి ఫంక్షన్ హాల్లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి,మండల నాయకులకు కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి.జగన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి , మాజీ సర్పంచ్లు లింగారెడ్డి నరసింహ గౌడ్, నాయకులు వెంకటేశం సెట్, శ్రీనివాస్, రఘు, మన్నె వెంకటేశం,దుర్గా దాస్, మధు తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ పరిధిలోవనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్







జమ్మికుంట జులై 5 (ప్రజావాణి) జమ్మికుంట పట్టణ పరిధిలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో ప్రతి కౌన్సిలర్ ప్రతి పౌరుడు ప్రతి మహిళ అందరు కూడా వారి నివాసం ఉంటున్నటువంటి గృహాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలి తల్లి జన్మనిస్తే మొక్కలు పునర్జన్మ ఇస్తాయంటూ పట్టణంలో పెరుగుతున్న జనాభాకు దృశ్య కాలుష్యం నివారించాలంటే తప్పనిసరిగా మొక్కలు నాటాలంటూ ఖాళీ ప్రదేశాలలో తప్పనిసరిగా గృహాలలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొలుగురి సురేష్ చందా రాజు శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్,బొళ్ళ సదానందం ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సి ఎల్ ఆర్ పి లు ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు..

# డైనమిక్ లీడర్ డా. మైనంపల్లి రోహిత్ గారి కృషి ఫలితం

- మెదక్ లో రూ. 22.50 కోట్లతో మంజీరా నదిపై కొత్త HLB + Approach Road కు సాంక్షన్



మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి. జూలై 5.మెదక్:ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న మెదక్ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ గారి అవిరళ కృషి ఫలితంగా ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది. ధర్మారెడ్డి నుండి ముద్దాపూర్ వరకు వెంకంపల్లి మీదుగా పాపన్నపేట వైపు మంజీరా నదిపై HLB + Approach Road నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 22.50 కోట్లు నిధులు మంజూరు చేసింది.గత 20 ఏళ్లుగా వరదల సమయంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పాపన్నపేట్, ముద్దాపూర్ మరియు చుట్టుపక్కల 10 కి పైగా గ్రామాల సమస్యను డా. రోహిత్ గారు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ భారీ నిధులు సాధించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ గారు మాట్లాడుతూ, "మెదక్ అభివృద్ధే మా లక్ష్యం. రైతులు, విద్యార్థులు, రోగులు పడుతున్న బాధలకు ఇకపై తెరపడుతుంది. ఈ వంతెన నిర్మాణంతో 10 గ్రామాలకు సత్వర రవాణా సౌకర్యం కలగడమే కాకుండా, మెదక్ నియోజకవర్గం అభివృద్ధిలో మరో అడుగు ముందుకు పడుతుంది" అని తెలిపారు.ప్రజల హర్షం: ఈ శుభవార్తతో పాపన్నపేట్ మండల గ్రామ ప్రజలు మరియు ముద్దాపూర్ గ్రామ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ, "మా సమస్యలను అర్థం చేసుకొని నిధులు తీసుకొచ్చిన మా డైనమిక్ లీడర్ డా. మైనంపల్లి రోహిత్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. మా రవాణాకు ఇంతటి మంచి సహకారం అందించినందుకు మేము ఎప్పటికీ రుణపడి ఉంటాము" అని సంతోషం వ్యక్తం చేశారు.డా. మైనంపల్లి రోహిత్ గారి నాయకత్వంలో మెదక్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# గిరిజనుల సర్వతోముఖాబివృద్ధికి పాటు పడుతున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ సారధ్వలో బిజెపి ప్రభుత్వం



ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం జులై 5.పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం. రాష్ట్ర బిజెపి నాయకులు నోముల రామారావు మాట్లాడుతూ గిరిజనులసర్వ తో ముఖాబి వృద్ధికి పాటు పడు ఖుఃుతున్న కేంద్రంలోని, నరేంద్రమోడీ సారధ్యంలో బీజేపీ ప్రభుత్వాన్ని, విమర్శించటమే పరిపాటిగా పెట్టుకోవటం దురదుష్ట కరం, కేంద్ర ప్రభుత్వం ఆజాద్ కా అమృత్ మహోత్సవ వేడుకల సందర్భంగా, దేశం లో స్వాతంత్ర పోరాటం లలో భాగంగా, ఈనెల కోసం అసువులు బాసిన, నాయకులను వెలుగులోకి తీసుకొచ్చి, జాతి బిడ్డలకు సము చిత గుర్తింపు ఇవ్వటంలో భాగంగా, మన ఆదివాసి బిడ్డ, బిర్సముండా గారిని వెలుగులోకి తీసుకు వచ్చి, స్వాతంత్ర పోరాటంలో, వారి సంస్కృతి పరిరక్షణ, భారత దేశ విముక్తి కొరకు, వారు నివసించు జర్ఖండ్ రాష్టంలో ఆదివాసీ బిడ్డలతో పోరాటం చేసి అసువులు బాసిన యోధుడు, వారికీ గుర్తింపుగా, నవంబర్ 15న జన్ జాతీయ గౌరవ దివస్ గా ప్రకటించటం, ప్రభుత్వ కార్యక్రమంగా వేడుకలు, నిర్వహించటం. పార్లమెంట్ ఆవరణలో బిర్స ముండా విగ్రహం, దేశంలో 11గిరిజనుల స్వతంత్ర సమరహోధుల మ్యూజీయం లకు ఆమోదం, నాణ్యమైన విద్య కోసం ఏ కలవ్య పాఠశాలలు 722 ఏర్పాటు చేయటం, దేశంలో ట్రైబల్ యూనివర్సిటీలు ఏర్పాటు, 3958, వన్ దన్ వికాస కేంద్రాలు, మాజూరు, దేశంలో ఉన్న 710 తెగల 12కోట్ల వనబందువులకు, ఉచిత సోలార్ విద్యుత్, అటవీ, జనజాతి కొండ రెడ్ల సోదరులకు, ప్రధాని ఆవాసగృహాలు, కొండ ప్రాంతాలకు రహదారుల విస్తరణ, దేశంలో కేబినెట్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, జాతీయ గిరిజన కమిషన్ ఏర్పాటు, మధ్యప్రదేశ్, చత్తిస్ గడ్, ఒరిస్సా, జర్ఖండ్, రాష్టాలలో, గిరిజన ముఖ్యమంత్రులు, దేశ ప్రథమ మహిళ, రాష్ట్ర పతి ని చేసిన ఘనత కేంద్రంలో ఉన్న బిజెపి పాలన లో ప్రధాని నరేంద్రుడు, దేశంలో మారుమూల మన్యం ప్రాంతాలకు జాతీయ రహదారులు, మన్య ప్రాంతాలను టూరిజం హబ్ గా, ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తూ, వారి సంస్కృతి, సంప్రదాయా లను, కాపాడుతూ ముందుకు తీసుకెలు తున్న ప్రభుత్వాలపై, వామపక్ష భావజాలకులు, పేటెంట్ హక్కుల గురించి మాటలాడటం, కుంచిత మనస్తాత్వానికి నిదర్శనం అని, బిజెపి, రాష్ట్ర నాయకుడు, నోముల రామారావు, కూనవరం మండలఅధ్యక్షులు, కరక పవన్, తుర్రం అశోక్, చింతూరు మండలఅధ్యక్షులు, బట్టాలక్ష్మణ్, బిజెపి సీనియర్ నాయకులు కురసం సుబ్బారావు, సన్యాసి మల్లయ్య, సున్నం సుధారాణి, మడకం చంద్రయ్య, సోడి బుచ్చి రాజు, కారం సాగర్, చిచ్చడి, నారాయణ, పూనెం సురేష్, బొగ్గా రమేశ్, తుర్రం నారాయణ, కట్టం ముత్తయ్య, నామాల శ్రీనివాసరావు, బొర్రా కామేశ్వరి, ముత్యాల వెంకట రమణ, కారం అనిల్, తుష్టి సుబ్బయ్య,,గేద శ్రీను, నోముల సత్యం, బిజెపి నాయకులు సంయుక్తం గా పత్రికా ప్రకటన ఇవ్వటం జరిగింది.

# భక్తిశ్రద్ధలతో వడ్లు విత్తనాలు పూజ కార్యక్రమం

- శ్రీరామదాసు భక్త మండలి వ్యవస్థాపద్యక్షులు రామదాసు తిరుపతి ఈవో కిదేవస్థాన అధికారులు
- ఈవో చేతుల మీదుగా శ్రీరామదాసు భక్త మండలి వారి భద్రాద్రి రామయ్య కోటి గోటి తలంబ్రాల కార్యక్రమానికి అంకురార్పణ







జమ్మికుంట జులై 5 (ప్రజావాణి)గత 11 సంవత్సరాలుగా శ్రీ రామదాసు భక్త మండలి చెల్పూర్ జయశంకర్ భూపాలపల్లి వారు కోటిగోటి తలంబ్రాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం భక్తజనులకు విధితమే ప్రతి ఏడు లాగే 2027 లో శ్రీరామ నవమి నాడు జరగబోయే భద్రాచల సీతారాముల కళ్యాణార్థమై శ్రీ రామదాసు భక్త మండలి వారు నిర్వహించే 11 వసంతాల కోటిగోటి తలంబ్రాల కార్యక్రమానికి ఈరోజు భద్రాచల సీతారాముల సన్నిధిలో ఆలయ వేద పండితుల సమక్షంలో భద్రాచల దేవస్థానం ఈవో చేతుల మీదుగా విత్తనపు వడ్ల పూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తుల కోలాహలంతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరిగినదిఈ సందర్భంగా శ్రీరామదాసు భక్త మండలి వ్యవస్థాపద్యక్షులు రామదాసు తిరుపతి ఈవో కిదేవస్థాన అధికారులు పూజారులు సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమం లో భాగంగా విత్తనపు వడ్ల పూజ మొదలు తలంబ్రాలుగా మలిచి దేవస్థానంలో అందించే వరకు గల కార్యక్రమాల వివరాలు అందించి వారి సహకారం కోరడం జరిగినదిఈవో సానుకూలంగా స్పందిస్తూ తదితరులు పాల్గొన్నారు

# దళిత బంధు పథకం పై దాగుడు మూతలు ఆడుతున్నప్రణవ్

- కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి వొడితలద ప్రణవ్అన్న పథకం ఏదన్నా
- పూర్తిస్థాయి పథకాలు అందలేదని హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత కుటుంబాల రోదనలు









జమ్మికుంట జులై 5 (ప్రజావాణి)హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట ఇల్లందకుంట వీణవంక మండలాలలో దళిత కుటుంబాలకు రావాల్సిన సంక్షేమ పథకమైన దళిత బంధు పథకం పూర్తిస్థాయిలో అందలేదని దళిత కుటుంబాల రోదనలు మిన్నంటుతున్నాయిగత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంలో దళిత కుటుంబాలకు పథకం ప్రకటించినప్పటికినీ సగం వరకే లబ్ధి పొందిన విషయం విధితమేత దనంతరం కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో పూర్తిస్థాయిలో దళిత కుటుంబాలకు దళితబంధు పథకం అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమవుతుందని హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలువా పోతున్నారుహుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి వొడితల ప్రణవ్ తక్షణమే స్పందించి దళిత కుటుంబాల సంక్షేమం కోరాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందిదళిత బంధు పథకంతో దొరలుగా చూడాల్సిన ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు పై దృష్టి కేంద్రీకరించి నియోజకవర్గంలోని పూర్తిస్థాయి నివేదిక తెప్పించుకోవాలని దళిత సంఘాలు కోరుతున్నాయిదళిత బంధు పథకం పూర్తి స్థాయిలో అందజేయని పక్షంలో హుజురాబాద్ నుండి హైదరాబాద్ అసెంబ్లీ వరకు పెద్ద ఎత్తున దళిత కుటుంబాలు తరలి వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం

# జమ్మికుంట ఫ్లైఓవర్ పై భారీ గుంతలు ప్రమాదాలకు రహదారి పట్టించుకోని అధికారులు

జమ్మికుంట జూలై 5 (ప్రజావాణి):జమ్మికుంట పట్టణంలోని ఫ్లైఓవర్ రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్డుపై గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో వాటి లోతు కనిపించకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రతిరోజూ వందలాది ద్విచక్ర వాహనాలు కార్లు బస్సులు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నప్పటికీ రోడ్డు మరమ్మతులు చేపట్టడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని పేర్కొంటున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ గుంతలను వెంటనే పూడ్చి, ఫ్లైఓవర్ రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని స్థానికులు రోడ్లుభవనాల (ఆర్ అండ్ బి) శాఖ అధికారులను కోరుతున్నారు





# దుబ్బాక అభివృద్ధి లక్ష్యం-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నూతనంగా ఏర్పాటైన నార్సింగి మండలానికి ఎమ్మార్వో కార్యాలయ భవనం మంజూరు చేయడంతో పాటు, రాయపోల్, అక్బర్‌పేట్-భూంపల్లి, నార్సింగి నూతన మండలాలకు ఎంపీడీవో కార్యాలయ భవనాల నిర్మాణానికి అవసరమైన పరిపాలనా అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా దుబ్బాక నియోజకవర్గంలోని



ఆర్‌డబీ (R&B) మరియు పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్ల అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి, అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఈ నూతన మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల సొంత భవనాలు లేకపోవడంతో అధికారులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఆధునిక సౌకర్యాలతో ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణం చేపడితే ప్రజలకు పరిపాలనా సేవలు మరింత వేగవంతంగా, సౌకర్యవంతంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వినతిని సానుకూలంగా స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు సంబంధిత అధికారులతో చర్చించి నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు.

## బొల్లారంలో పోచమ్మ--నల్ల పోచమ్మ ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి





**పటాన్చెరు, జూలై 5 (ప్రజావాణి):** పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొల్లారం డివిజన్‌లో శ్రీ పోచమ్మ--నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని, పటాన్‌చెరు నియోజకవర్గం సుఖశాంతులు, సుభిక్షాలతో అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాదంలో తనకు న్యాయం చేయాలని బాధితురాలు కుసుమ అరుణ విజ్ఞప్తి

**ప్రజావాణి శాయంపేట:** మండల శివారులోని సర్వే నంబర్ 405/1/2లో తనకు చెందిన భూమిని అక్రమంగా ఆక్రమించి అన్యాయం చేస్తున్నారని బాధితురాలు కుసుమ అరుణ ఆరోపించారు. శాయంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2008లో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నం. 1499/2008 ద్వారా, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన పట్టా పాస్‌బుక్ ఆధారంగా తనకు 1 ఎకరం 20 గుంటల భూమి ఉందని తెలిపారు. అయితే అదే భూమిని మామిడి తిరుపతమ్మ, అల్లం విజయలక్ష్మి దౌర్జన్యంగా ఆక్రమించి తమను భూమిలోకివెళ్లనీయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు తాము వ్యవసాయం చేసేందుకు వెళ్లినప్రతిసారీ దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడటమే కాకుండా రెవెన్యూ అధికారులు, పోలీసులను తప్పుదోవ పట్టించి తమపై అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారని వాపోయారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం మామిడి తిరుపతమ్మ పేరుపై ప్రస్తుతం 4 ఎకరాల 4 గుంటల భూమి మాత్రమే ఉండాల్సి ఉండగా, 5 ఎకరాల 24



గుంటల భూమి ఉన్నట్లు తప్పుడు వివరాలు చూపిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇదే సర్వే నంబరులో అల్లం విజయలక్ష్మి పేరుతో కూడా 1 ఎకరం 20 గుంటల భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని, దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. 2025లో అప్పటి ఎంఆర్వో ఇచ్చిన నివేదికలో అనేక తప్పులు ఉన్నాయని, వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా నివేదిక రూపొందించారని విమర్శించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సమక్షంలో పక్కభూయజమానుల వాంగ్మూలాలు తీసుకున్నప్పటికీ వాటిని తుది నివేదికలో పొందుపరచలేదనిఆరోపించారు. గత ఐదేళ్లుగా లేని భూమికి రైతుబంధు సాయం పొందుతున్నారని పేర్కొంటూ, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. భూ సర్వే నిర్వహించి వాస్తవాలను వెలికితీయడంతో పాటు, తమకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులు, పోలీసులను ఆమెవేడుకున్నారు. ఈ అంశానికి సంబంధించిన భూ పత్రాలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, రెవెన్యూ రికార్డులు తదితర ఆధారాలను అధికారులకు సమర్పించినట్లు కుసుమ అరుణ తెలిపారు.

## సంగారెడ్డి జిల్లాలో బీజేపీ మండల ఇంచార్జిల నియామకం



C. GODAVARI ANJI REDDY
BJP DISTRICT PRESIDENT
SANGAREDDY

**రామచంద్రపురం, జూలై 5 (ప్రజావాణి):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని వివిధ మండలాలకు మండల ఇంచార్జిలను నియమించారు. పార్టీ సంస్థాగత విస్తరణ, బలోపేతం మరియు కార్యాచరణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మండల ఇంచార్జిలకు ఆమె అభినందనలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సేవలో చురుకుగా పనిచేస్తూ, బీజేపీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన ప్రతి మండల ఇంచార్జికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి పదవీకాలం విజయవంతంగా సాగాలని గోదావరి అంజిరెడ్డి ఆకాంక్షించారు.

# అక్రమాలు కళ్ళెదుటే ఉన్నా చలించని యంత్రాంగం..

- ఆక్రమించు అమ్ముకో
- అక్రమనకు గురవుతున్న ప్రభుత్వ భూములు
- కన్నెత్తి చూడని అధికారులు
- భూములకు హద్దులు కరువు
- ఇష్టారాజంగా క్రమార్కుల అక్రమణం
- గ్రామంలో ప్రభుత్వ భూములు కనుమరుగు







**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, జూలై 05:** కళ్ళముందే నిబంధనలు గాల్లో కలిసిపోతున్న అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న తామేమి ఎరుగునట్లు అధికారులు అధికారులకు తెలువదా తెలిసిన తెలియనట్టు నటిస్తున్నారా అనే తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. గ్రామ సర్పంచ్ పట్టించుకోవడం లేదు. గ్రామంలో అరాచకం రోజురోజుకు పెరిగిపోతుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అందిన కాడికి అందుకుని అడుగు బయటకు వేయడం లేదన్న అపవాదులు అవినీతి అధికారులు మూటగట్టుకుంటున్నారు. వికారాబాద్ మండలం నారాయణపూర్ గ్రామ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిబంధనలకు తూట్లు పొడుస్తూ "సర్కారు భూమి(అసైన్డ్)సర్వే నెంబర్,139 లో" అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛంగా కబ్జా కోసం షెడ్లు వేయడం జరుగుతుంది. ఈ నిర్మాణాల వైపు గ్రామ ప్లానింగ్ అధికారులు. కన్నెత్తి చూడకపోవడం స్థానికంగా చర్చనీయంశంగా మారింది. అనుమతులు లేకుండా చట్ట వ్యతిరేకంగా బడా బాబులు సాగిస్తున్న అక్రమాలకు అధికారులు అండగా నిలుస్తున్నట్లు ఆరోపణలు వెల్లుఎత్తుతున్నాయి.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి





**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి. జూలై 5.** మెదక్ పట్టణంలోని హెచ్ కన్వెన్షన్‌లో ఆదివారం ఔరంగాబాద్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు నాగన్నగారి శ్రీనివాస్ గౌడ్, సంతోష్ దంపతుల కుమార్తె నందిని వివాహం నరేష్ గౌడ్‌తో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జులై 2న పెళ్లి జరిగిన సంతోష్ కుమార్ గౌడ్ నివేదితకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ అరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ బీమరి కిషోర్, నాయకులు లింగారెడ్డి, కృష్ణ గౌడ్, ప్రభు రెడ్డి, రమేష్ గౌడ్, వెంక గౌడ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణపై విస్తృత ప్రచారం - ప్రతి ఓటరుకు సమాచారం అందించేందుకు చర్యలు...!

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జులై -05 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి.** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రతి ఓటరికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. ఆదివారం వేములవాడ మున్సిపాలిటీలోని 15వ వార్డులో ఆయన ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన సవరణలు చేసుకునేలా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై అపోహలు, సందేహాలకు తావులేకుండా ప్రజలకు సరైన సమాచారం అందించడం ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల బాధ్యత అని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ఈ ప్రక్రియపై వివరాలు తెలియజేస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్ఐఆర్‌కు సంబంధించిన సమాచారం, మార్గదర్శకాలు, అవసరమైన సహాయం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే విధుల్లో ఉన్న సిబ్బంది (బీఎల్ఏలు) వెంటనే నివృత్తి చేసి అవసరమైన సహకారం అందిస్తారని పేర్కొన్నారు. ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకల్వల భూ నిర్వాసిత రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు:

- బీజేపీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి: జులై 05** పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామం వద్ద ప్రతిపాదిత బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అధికారులు రైతులను సంప్రదించకుండా ఏకపక్షంగా వ్యవసాయ భూముల్లో మార్కింగ్‌లు వేయడాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆందోళన చేస్తున్న భూ నిర్వాసిత రైతులకు ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో గ్రామ ప్రజాప్రతినిధికి చెందిన స్థలానికి సమీపంగా బైపాస్ రోడ్డు నిర్మించాలని నిర్ణయించినప్పటికీ, ప్రస్తుతం ప్రణాళికను మార్చి చిన్న, సన్నకారు రైతుల సారవంతమైన వ్యవసాయ భూముల మీదుగా రోడ్డును మళ్లించడం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. రైతులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, నోటీసులు జారీ చేయకుండా హడావుడిగా ఎర్రజెండాలు పాతడం వెనుక అధికార పార్టీ నేతల స్వార్థ ప్రయోజనాలు దాగి ఉన్నాయని విమర్శించారు. ఒక రైతుకు మూడు ఎకరాల వరకు భూమి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, దీంతో ఆయా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటుందని అన్నారు. దాదాపు 15 ఎకరాల సారవంతమైన వ్యవసాయ భూమి ఈ సర్వే వల్ల ప్రభావితమవుతుందని తెలిపారు. కొందరు బడా వ్యక్తుల అక్రమ కట్టడాలను కాపాడేందుకు పేద రైతుల భూములను బలి ఇవ్వడం సమంజసం కాదని ప్రశ్నించారు. భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించకుండా, రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్వహిస్తున్న సర్వేలను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతుల సమస్యను పరిష్కరించకుండా బలవంతపు భూసేకరణకు ప్రయత్నిస్తే, రైతుల పోరాటానికి బీజేపీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని, అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నల్ల మనోహర్ రెడ్డి హెచ్చరించారు.

# తొలకరి జల్లులతో సలుగుపల్లిలో సందడి.... పోచమ్మకు ప్రత్యేక పూజలు



**ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్, జులై 05, బెజ్జూర్:** మండలం పరిధిలోని సలుగుపల్లి గ్రామంలో తొలకరి జల్లులు కురవడంతో గ్రామంలో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. వర్షాలు ప్రారంభమైన సందర్భంగా గ్రామ రైతులు, మహిళలు గ్రామదేవత పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో మహిళలు బిందెలతో నీటిని చల్లుతూ సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించారు.గ్రామస్థులంరూ పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామానికి సుభిక్షం కలగాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని, ఈ ఏడాది పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు. తొలకరి వర్షాలు కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ వ్యవసాయ పనులకు సిద్ధమవుతున్నారు. గ్రామంలో సంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన ఈ వేడుకలు ఆధ్యాత్మికతతో పాటు గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలిచాయి.

# చందపల్లి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా

- గంగుల రాకేష్ ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 5:**పెద్దపల్లి మండలంలోని చందపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా గంగుల రాకేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామంలో సంఘ పెద్దలు, సభ్యుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో ఆయనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గంగుల రాకేష్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, యువతకు ప్రోత్సాహం, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. అనంతరం సంఘ పెద్దలు, సభ్యులు గంగుల రాకేష్‌ను పుష్పగుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో చందపల్లి మున్నూరు కాపు సంఘం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సభ్యులు "ఐక్యతే మన బలం... అభివృద్ధే మన లక్ష్యం" అనే నినాదంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సామాజిక సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

# ముత్యాలమ్మ తల్లి ప్రతిష్టలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్





**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి జూలై 5:**ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ఆదివారం జరిగిన ముత్యాలమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడాలి గోవిందరావు,తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రేగూరి వాసవి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కట్టెకోల నాగేశ్వరరావు,నేలకొండపల్లి మాజీ జెడ్పిటిసి మీసా ముత్తయ్య,రేగూరి హనుమంతరావు నాగేశ్వర రావు,గండారపు రామారావు,అనంతు నాగేందర్ బాబు,గుండు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతుల కోసం సీపీఎం నిరాహార దీక్ష..

- గుంతల రోడ్లపై సీపీఎం గర్జన: బీజెఆర్ చౌరస్తాలో దీక్ష
- సీపీఎం జిల్లా కార్యదర్శి మైపాల్ డిమాండ్.



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,జూలై 05:** వికారాబాద్ పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్. మైపాల్ ఆధ్వర్యంలో బీజె ఆర్ చౌరస్తాలో నిరాహార దీక్ష చేపట్టారు.వికారాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లు గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని మైపాల్ ఆరోపించారు.అధికారులు,ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలని,లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ వెంటనే రోడ్డుబాగు చేయాలి అన్ని వారు డిమాండ్ చేశారు. వికారాబాద్ లో రోజు రోజు కు ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతుంది అన్ని పేర్కొన్నారు.ఈ దీక్షకు సీపీఎం నాయకులు, అక్బర్ ఎమ్మెల్యే తేజ సత్య నారాయణ కార్యకర్తలు, ప్రజా సంఘాల నేతలు పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారు.

# ప్రజల తీర్పే అంతిమం - తెలంగాణ అభివృద్ధిధ్యేయం

- టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు.
- గుమ్మడి లింగయ్య.



**మన ప్రజావాణి. మంతని ప్రతినిధి.** మంథని మండలంలోని చిల్లపల్లి గ్రామ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుమ్మడి లింగయ్య చిల్లపల్లి సిరిపురం దుబ్బ పల్లి బెస్తపల్లి గ్రామాల అభివృద్ధి ధ్యేయమని సీనియర్ నాయకుడు గుమ్మడి లింగయ్య అన్నారు గ్రామాల అభివృద్ధి కోసం పార్టీ ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో జీవితాల్లో గణనీయ మార్పులు తీసుకొచ్చాయని ఆయన అన్నారు గ్రామ ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందేందుకు గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే కార్యక్రమాలు చేపడతామని చెప్పారు మాకు గ్రామాలలో మంచి ఆదరణ ఉందని నేను ఎంపిటిసి గాని జెడ్పిటిసి గాని తప్పకుండా పార్టీ నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రజలు మాకు మంచి ఆదరణ చూపిస్తున్నారని వారికి తప్పకుండా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేయడమే తమ బాధ్యత అని అన్నారు

# జెర్రిపోతులగూడెంలో భారత మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) గ్రామ శాఖ సమావేశం నిర్వహణ



**చిలుకూరు జూలై 05(ప్రజావాణి):**చిలుకూరు మండలం జెర్రిపోతులగూడెంలో భారత మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) గ్రామ శాఖ సమావేశానికి రాష్ట్ర మహిళా సమైక్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన హాజరై మాట్లాడుతూ దేశంలో మహిళలకు సరైన భద్రతా లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతగా మహిళలకు భద్రతకు సంబంధించిన చట్టాలు తీసుకొచ్చి న్యాయం చేయాలని ప్రతినిత్యం సమాజంలో మహిళలపై అత్యాచారాలు లైంగిక వేధింపులు మానభంగాలు అవమానాలు జరుగుచున్నవి ఇలాంటివి పునరావతం కాకుండా ప్రభుత్వాలు బాధ్యతగా పనిచేసినప్పుడే మహిళలకు న్యాయం జరుగుతుంది అన్నారు. మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవర మల్లేశ్వరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సును పునరుద్దించాలి, ప్రతి మహిళలకు 2500 రూపాయలు అర్హులైన పేదలకు ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వృద్ధాప్య వితంతు వికలాంగు ఒంటరి స్త్రీ పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని అంతర్రాష్ట్ర మార్కెట్లో బ్యారల్ రేటు తగ్గిన పెట్రోల్ రేటు తగ్గడం లేదని నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశానికి అంటుతున్నాయి దాని వలన ప్రజలు ఏం కొనేటట్టు లేదు నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీ చిలుకూరు మండల అధ్యక్షురాలు రేమిడాల జయసుధ సర్పంచ్ గుగులోతు లలిత రమేష్ ఉపసర్పంచ్ ఉర్దండు దుర్గమ్మ నారాయణ పాల్గొన్నారు.ఈ సమావేశంలో మహిళా సమైక్య నూతన అధ్యక్షురాలుగా నంద్యాల ఉషా లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా రణబోతు అనిత శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంతు పుష్పలత, సహాయ కార్యదర్శి కాంపాటి నాగమణి ,కోశాధికారి వజ్రపు స్వప్న,కార్యవర్గ సభ్యులు రణపంగు శైలజ,గినికెల యశోద,రెడపంగు హైమావతి,గౌరవ సలహాదారులుగా గుగులోతు లలిత ఉద్దండు దుర్గమ్మను ఎన్నుకోవడం జరిగింది.

# పల్లె (హరిపూర్) గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

- నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారుల కుటుంబాలు
- లబ్ధిదారుల దంపతులకు సర్పంచ్ తరపున వస్త్రాల కానుక
- సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించిన సర్పంచ్





**ఆర్మూర్ టౌన్, జూలై 05 (మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఎస్.కె. చిన్నారెడ్డి ఆదేశాల మేరకు ఆర్మూర్ మండలంలోని పల్లె (హరిపూర్) గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ చేతుల మీదుగా గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గృహప్రవేశం చేసిన లబ్ధిదారుల దంపతులకు సర్పంచ్ తరఫున వస్త్రాలను కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనీషా సంజీవ్ మాట్లాడుతూ, ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రజాపాలన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. పేదలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా కుటుంబాలకు భద్రత, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి బాటలు పడతాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుంకపక రవి, వార్డు సభ్యులు ఎల్క శాంతి, బేర చంద్రశేఖర్, జోరిగే లావణ్య, ఎం. మధుమిత, కె. కవిత, కొంపల్లి సుధాకర్, కొంపల్లి భూమేష్, గ్రామ సెక్రటరీ రానాతరుణం తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ నూతన కమిటీ సభ్యులకు సన్మానం



**ప్రజావాణి నంగునూరు, జూలై 5:** నంగునూరు మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట జిల్లా కమిటీకి నూతనంగా ఎంపికైన నాయకులకు ఆదివారం సన్మానం నిర్వహించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ లో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాపోలు రాజ్ బహుదూర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీసీ ఉపాధ్యక్షునిగా కొండంరాజపల్లికి చెందిన ఎల్ల శ్రీనివాస రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పాలమాకులకు చెందిన రంగు అశోక్ గౌడ్, మగ్దుంపూర్ కు చెందిన శేరి సురేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యునిగా రాజగోపాలపేటకు చెందిన కాటం కనకయ్య లు ఎంపికయ్యారు. వీరిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాపోలు రాజ్ బహుదూర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, రాజగోపాల్‌పేట సర్పంచ్ చేర్యాల వాణి రాధాకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ జీవన్ నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ బొల్లు శ్రీశైలం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ కార్యవర్గానికి ఎంపికైన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ డీసీసీ కమిటీలలో అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. బాధ్యతలు అప్పగించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, సిద్దిపేట నియోజకవర్గ ఇంఛార్జి పూజల హరికృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటం విద్యాసాగర్, గడ్డం కరుణాకర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రవి, వర్దోలు అయిలయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు గాలికొదిలి కౌలు రైతులను వ్యవసాయ కూలీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రజాప్రభుత్వంలోకౌలురైతులువ్యవసాయ కూలీల భరోసా ఎక్కడ
- సీపీఎం పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శిచెల్పూరి రాము



**జమ్మికుంట జూలై 5 (ప్రజావాణి):**ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులు వ్యవసాయ కూలీల జీవితాలను పూర్తిగా విస్మరించిందని సీపీఎం పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శి రాముతీవ్రంగావిమర్శించారుఎన్నికల సమయంలో కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు కూడా15000 వేల రూపాయల భరోసా ఇస్తామని అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. మాటల్లో రైతు సంక్షేమం చేతల్లో రైతు నిర్లక్ష్యమే ప్రభుత్వ విధానంగా మారిందని అన్నారువ్యవసాయానికి వెన్నెముకగా నిలిచిన కౌలు రైతులకు ఇప్పటికీ చట్టబద్ధమైన గుర్తింపు లేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. పంటలు నష్టపోయినా నష్టపరిహారం లేదు బ్యాంకు రుణాలు లేవు పంట బీమా అందదు రైతు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు రైతు కష్టాన్ని ఎన్నికల నినాదాలకే పరిమితం చేయడం దురదృష్టకరమనిఅన్నారువ్యవసాయ కూలీల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. పనిదినాలు తగ్గిపోవడం పెరుగుతున్న ధరలు కనీస వేతనాల అమలులో నిర్లక్ష్యం ఉపాధి హామీ పనుల్లో జాప్యం వల్ల గ్రామీణ పేదలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడ్డారనిపేర్కొన్నారుప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా ప్రచారానికే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. రైతు కూలీ సంక్షేమంపై స్పష్టమైన కార్యాచరణ లేకపోతే ప్రజా ప్రభుత్వంఅనే మాట ప్రజలను మభ్యపెట్టే నినాదంగా మాత్రమే మిగిలిపోతుందనిఅన్నారుప్రభుత్వం వెంటనే కౌలు రైతులకు చట్టబద్ధమైన గుర్తింపు కల్పించి రైతు భరోసా పంట రుణాలు పంట బీమా పంట నష్టపరిహారం అన్ని సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలను కచ్చితంగా అమలు చేసి ఏడాది పొడవునా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారుప్రజల సమస్యలను విస్మరించి హామీలను అమలు చేయకపోతే గ్రామగ్రామాన ప్రజలను సమీకరించి సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని రాము హెచ్చరించారు.

# సౌదీ లో గల్ఫ్ కార్మికుడు మృతి



దొబ్బల దాసు

**ప్రజావాణి వేములవాడ టౌన్ 5 జులై 2026:** బతుకుదెల కోసం 2014 సంవత్సరంలోగల్ఫ్ దేశం సౌదీ కెళ్ళి 12 సంవత్సరాల తర్వాత శవం అయి ఇంటికి వచ్చిన తీరు గ్రామస్తులను కంటతడి పెట్టించింది వివరాల్లోకెళ్తే కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దొబ్బల దాసు 2014లో కుటుంబ పోషించుకోవడం కోసం గలుపు దేశం సౌదీకి వెళ్లారు ఇంటి సమస్యలు కడుపు పేదరికం అయిన కుటుంబాన్ని పోషించడం కోసం గ్రామానికి రాకుండా 12 సంవత్సరాలుగా గల దేశం లో కార్మికుడిగా పనిచేస్తూ ఉన్నారు అయినా అప్పులు తీరాక కుటుంబ భారం ఎక్కువై మానసిక వేదనాకు గురైన దాసు ఈనెల 17నా గుండెపోటుతో మృతి చెందడం జరిగింది దాసుకు ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు తల్లి కూడా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నది ఇలాంటి పరిస్థితులు దాసుమరణం కుటుంబమే కాకుండా గ్రామస్తులను సైతం కటదని పెట్టించింది

స్వా గ్రామానికి పార్తివదేహం దాసు మరణ వార్త వినగానే ఆయన పార్టీ అభిమాని స్వగ్రామానికి తీసుకురావడానికి ప్రభుత్వ విప్ ఆది శీనన్న కేంద్రమంత్రి బండి సంజయ్ అలాగే అక్కడ ఉన్నటువంటి GWAC మహమ్మద్ అబ్దుల్ ఫారక్ మరియు వారి టీం కృషి వల్ల ఆయన పార్థివ దేహం తొందరగా స్వా గ్రామానికి రావడం జరిగింది

కుటుంబాన్ని ఆదుకోవాలి నిరుపేద కుటుంబమైన దాసు కుటుంబ పోషణకై ఘనపు దేశంలో వెళ్లి మరణించడం చాలా బాధాకరమని కాడు పేదరికం లో ఉన్న దాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక నాయకులు కచ్చకాయల ఎల్లయ్య ,బాల్ రెడ్డి, సాసాల రాజు ,చిలువేరి కిషన్ సోమిశెట్టి నాగరాజు, దొబ్బల ప్రవీణ్ కుమార్ వివిధ పార్టీల నేతలు కోరుతున్నారు

# వేములవాడలో ఘనంగా అంబేద్కర్ సంఘం బోనాల ఉత్సవం.. ఊరేగింపులో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

- పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: పుల్కం రాజు
- సంప్రదాయ బోనాలతో తరలివచ్చిన మహిళలు.. వేములవాడలో ఆధ్యాత్మిక శోభ



ప్రజావాణి వేములవాడ టౌన్ 5 జులై 2026:వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక కౌన్సిలర్లు కుమ్మరి శంకర్, కుమ్మరి శిరీష--శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్కం రాజు వార్డు ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద వృద్ధి చెంది, పట్టణంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలతో పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్థానిక భక్తులు, అంబేద్కర్ సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తుమ్ మధు, ఏఎంసీ వైస్ చైర్మన్, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కోటగిరి మండల ప్రెస్ క్లబ్ ఎన్నిక.

- అధ్యక్షులుగా పుల్కంటి.కృష్ణ కుమార్.



కోటగిరి/ప్రజావాణి:-కోటగిరి, పొతంగల్ మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పుల్కంటి.కృష్ణ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.ఆదివారం కోటగిరి మండల కేంద్రంలో తాజా మాజీ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పుల్కంటి కృష్ణ కుమార్ (V6 వెలుగు), ఉపాధ్యక్షుడిగా పుప్పల సైదయ్య (తెలంగాణ పత్రిక),ప్రధాన కార్యదర్శిగా బి సాయిలు (ప్రభ న్యూస్),కోశాధికారిగా గాయక్వాడ్ రాము (జనం సాక్షి),సహాయ కార్యదర్శిగా పి. పెంటయ్య (ఆంధ్ర ప్రభ),ముఖ్య సలహాదారుగా రాజు (అక్షర టుడే),బేగరి రాములు (పోరు న్యూస్),గౌరవ అధ్యక్షు లుగా గోగినేని హన్మంత్ రావు (జ్ఞాన తెలంగాణ),సాయిబాబా గౌడ్ (భారతి డిజిటల్ న్యూస్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కాసుల శ్రీకాంత్ (నవ తెలంగాణ),గంగాధర్,ఎడ్డెడి.అనిల్ (ప్రజావాణి),పబ్బ నవీన్ (నమస్తే ఇందూరు వార్త)హైమద్ (ఆజ్ కా తెలంగాణ),వి.నరేష్ (సమయం), గంట్ల రాజు (మనతెలంగాణ) తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ లో సెప్టెంబర్ 20,21 తేదీలలో ఏఐకేఎం కిసాన్ జాతీయ మహాసభలు..

- జాతీయ కార్యధర్శి డి. హరనాద్ పిలుపు



పలాస ప్రజావాణి ప్రతినిధి : పంజాబ్ జలందర్ లోఅఖిలభారత కిసాన్ మహాసభలు జాతీయ మహాసభ షహీద్ భగత్ సింగ్ పుట్టిన గడ్డపై పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్లో 20 26వ సంవత్సరంసెప్టెంబర్ 20, 21 తేదీలలో జరగనున్నాయని అఖిల భారత కిసాన్ మహాసభ జాతీయ కార్యదర్శి డి. హరినాథ్ రాజస్థాన్లోని జుంఝునూలో లో జరిగిన జాతీయసమావేశంలో నిర్ణయించారనివిస్సన్నపేటలోతెలియజే శారు. ఈ మహాసభలు విజయవంతం చేయటానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అమెరికా ఇండియా వాణిజ్య ఒప్పందం ద్వారా భారత రైతు తీవ్రంగా నష్టపోతున్నారని, దీన్నిపూర్తిగా రద్దు చేయాలనిహరినా థ్ డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో బలవంత భూసేక రణ కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టనునటు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు పాలన లో వేలాది ఎకరాలు కార్పొరేట్ లకుకట్టబెట్టే విధానానికి వ్యతిరేకంగా అన్ని రైతు సంఘాలతో ఐక్య ఆందోళన చేపడతామని హరినాథ్ తెలిపారు. రాష్ట్రంలోని 30 లక్షల మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని హరినాథ్ ఆరోపించారు. కనీసం యూరియా కూడా రాష్ట్ర ప్రభుత్వం అందించలేక వైఫల్యం చెందింది .ఇటీవల యూరియా సరఫరా పైతెచ్చిన జీవో రద్దు చేయాలని ఒకేసారి రైతుకు యూరియా సరఫరా చేయాలని హరినాథ్ డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారంజ2050 గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు 16లక్ష ల కోట్ల రుణాలను రద్దు చేసే ప్రభుత్వం అప్పుల ఊబిలో ఉన్న రైతాంగానికి రుణ మాఫీ చేయాలని హరినాథ్ డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు పైబడిన రైతుకు నెలకు పదివేల పెన్షన్ ఇవ్వాలి సాగునీటి ప్రాజెక్టులన్ని సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అటవీ భూములు సైతం ఆదా నీ అంబానీలకు కట్టబెట్టే విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హరినాథ్ హెచ్చరించారు. వ్యవసాయాన్ని! భూమిని! రైతుని! కాపాడుకుందాం! అని హరినాథ్ పిలుపునిచ్చారు.

# మండి నైట్స్ బిర్యానీ సెంటర్, స్కై ఫిట్ జిమ్ ప్రారంభించిన

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు





ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 5: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన మండి నైట్స్ బిర్యానీ సెంటర్ మరియు స్కై ఫిట్ జిమ్ను ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. రంగంపల్లి వద్ద ఏర్పాటు చేసిన మండి నైట్స్ బిర్యానీ సెంటర్తో పాటు, చీకురాయి రోడ్డులో ఏర్పాటు చేసిన స్కై ఫిట్ జిమ్ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి నూతన వ్యాపార సంస్థలు మరిన్ని ఏర్పడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నుగిల్లా మల్లయ్య మున్సిపల్ కౌన్సిలర్లు, క్రాంతి జగదీష్ పలు గ్రామాల సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నెపల్లికి చేరిన కేటీఆర్.. కాళేశ్వరంపై కాంగ్రెస్‌కు సవాల్

- మోటార్లు ఆన్ చేస్తే నీళ్లు వస్తాయన్న బీఆర్ఎస్..
- అడ్డుకోవడం సిగ్గుచేటన్న కేటీఆర్
- ప్రభుత్వం స్పందించకపోతే 50 వేల మందితో పంప్‌హౌస్ ముట్టడి హెచ్చరిక









మంథని నియోజక వర్గం ప్రతినిధి, జూలై 5, ప్రజావాణి: కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టించినప్పటికీ కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిని పరిశీలించినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కన్నెపల్లి వద్ద నీటి లభ్యత ఉన్నప్పటికీ ప్రభుత్వం రాజకీయ కక్షతో మోటార్లు ఆన్ చేయడం లేదని ఆరోపించారు. మేడిగడ్డలో మరమ్మతులు చేయకుండా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల 40 లక్షల ఎకరాలకు సాగునీరు అందిందని, హైదరాబాద్‌తో పాటు ఏడు జిల్లాలకు తాగునీటి భద్రత కల్పించిందని పేర్కొన్నారు. ప్రాజెక్టుపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకుని వెంటనే కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 50 వేల మంది రైతులతో కలిసి పంప్‌హౌస్‌ను ముట్టడించి మోటార్లు ఆన్ చేస్తామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ, కన్నెపల్లిలో నీళ్లు లేవని చెప్పే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌లు దమ్ముంటే కన్నెపల్లి వచ్చి పరిస్థితిని పరిశీలించాలని సవాల్ విసిరారు. కేటీఆర్ పర్యటనను పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, కాళేశ్వరం ప్రాజెక్టును అపఖ్యాతిపాలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే కళ్లు తెరిచి రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రాజెక్టును వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు.

# కేటీఆర్ పర్యటన సందర్బంగా బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



మంథని నియోజక వర్గ ప్రతినిధి, జూలై 05, ప్రజావాణి::కేటీఆర్ కాలేశ్వరం ప్రాజెక్టు కన్నెపల్లి పంపు హౌస్ సందర్శన సందర్భంగా స్వాగతం పలికేందుకు వెళుతున్న మంథని మండల బి ఆర్ ఎస్ నాయకులను మంథని పోలీసులు ఆదివారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మంథని మండల అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్ మాట్లాడుతూ కేటీఆర్ పర్యటన సందర్భంగా పార్టీ కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టు అయిన వారిలో పోయిల తిరుపతి, ఖలీల్ ఆసిఫ్, ఆరిఫ్ ఉన్నారు.

# మంత్రి సహకారంతో అభివృద్ధి చేస్తాం.



కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూలై 5. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని శ్రీ ఆది వరహాస్వామి ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్,కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు.ఆదివారం శ్రీ ఆదివార స్వామి రోడ్డు పనులను వారు ప్రారంభించారు.శ్రీ ఆదివార స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు అసంపూర్తిగా ఉండడంతో రోడ్డు పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును చైర్మన్ తో పాటు పలువురు కోరారు. దీంతో ఉపాధిహామీ పథకంలో 95 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులను మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేశారు. దీంతో ఆ రోడ్డు పనులను ప్రారంభించగా పి డి ఆర్ ప్రముఖ కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంథని నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత శ్రీధర్ బాబు అని అన్నారు.రోడ్డు పనుల కొరకు వెంటనే నిధులు కావాలని కోరగా మంత్రి స్పందించి భక్తుల సౌకర్యార్థం రోడ్డు కు నిధులు విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్,డైరెక్టర్లు తీగల రాజయ్య,బూస శ్రీనివాస్ గౌడ్,కొంతం శ్రీనివాస్, కుందారపు శంకర్,చాట్ల రాయమల్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై ప్రతి ఓటరికి అవగాహన కల్పించడమే లక్ష్యం

- వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



ప్రజావాణి వేములవాడ టౌన్ 5 జులై 2026:ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రతి ఓటరికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. ఆదివారం వేములవాడ మున్సిపాలిటీలోని 15వ వార్డులో ఆయన ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన సవరణలు చేసుకునేలా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై అపోహలు, సందేహాలకు తావులేకుండా ప్రజలకు సరైన సమాచారం అందించడం ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల బాధ్యత అని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ఈ ప్రక్రియపై వివరాలు తెలియజేస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్ఐఆర్‌కు సంబంధించిన సమాచారం, మార్గదర్శకాలు, అవసరమైన సహాయం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే విధుల్లో ఉన్న సిబ్బంది (బీఎల్ఏలు) వెంటనే నివృత్తి చేసి అవసరమైన సహకారం అందిస్తారని పేర్కొన్నారు.ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్వోలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్రులను అభినందించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి





మంథని నియోజకవర్గ ప్రతినిధి, జులై 05, ప్రజావాణి:ఇటీవల మంథని గోదావరి నదిలో గల్లంతై మృతి చెందిన కొమురయ్య మృతదేహాన్ని తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి వెలికితీసి, కుటుంబ సభ్యులకు అప్పగించిన గంగపుత్రుల సేవలను కొనియాడుతూ, ఈరోజు బెస్తపల్లి గ్రామంలో గంగపుత్రులను మరియు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గారిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రమాద సమయంలో ఏమాత్రం వెనుకాడకుండా మానవత్వంతో ముందుకు వచ్చి సేవలందించిన గంగపుత్రులు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. వారి సేవా భావం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మంథని మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, కొండ్రు లక్ష్మణ్, వార్డు సభ్యుడు కంచు మల్లేష్, తోట్ల రాజు, బొరె తిరుపతి, బొరె రాజేశం, ధర్మాజీ రాజేందర్, మహేష్, సందీప్, గుమ్మడి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్న రావణ్ తదితరులపై పాలకులు అనుసరిస్తున్న విధానాలను తప్పుపట్టిన పిడిఎం స్టేట్ అధ్యక్షులు జె వెంకటరావు

- రాజ్యాంగం అందరికీ హక్కు కల్పించింది,.
- ఉప ముఖ్యమంత్రి కి వేరుగా పౌరుడికి వేరుగా లేదు,

పలాస ప్రజావాణి ప్రతినిధి :తమ బావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుకుంటూ ఎదుటివారి హక్కుని గుర్తిస్తూ మాట్లాడటం ప్రజాస్వామిక పద్ధతి, పాలకులు ప్రజలు మాత్రమే ప్రజాస్వామ్యాన్ని పాలో కావాలి అనే విధానాం మంచివి కాదు. మనము రాచరిక సమాజంలో లేము, ప్రజాస్వామ్య సమాజంలో ఉన్నాము. అధికులమని భావజాలం అగ్రకుల ఆధిపత్య భావజాలం అది ఎవరికి ఉన్న దాన్ని వదిలించుకోక తప్పదు. ఇటీవల జరుగుతున్న పరిణామాలు, ప్రశ్న రావన్ పై ఒకే సమస్యపై అనేక కేసులు పెట్టడం వెంట వెంటనే అరెస్టులు చేయడం, విడుదల కావడ, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలు తిప్పటం ప్రజాదనాన్ని దుర్వినియోగం చేయటమే, అలాగే ఈ విధానం ప్రజాస్వామ్య పద్ధతి కాదు.పాలకులు ముందు ప్రజాస్వామ్యాన్ని చట్టాన్ని గౌరవించి ఏమి మాట్లాడాలి ఎలా మాట్లాడాలి తాము మాట్లాడుతుంది చట్టబద్ధమా అనేది గమనించుకొని, ఎదుటి వారి విధానాలపై మాట్లాడాలి. దీనిలో ఆంధ్రప్రదేశ్ పాలకులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదు. ఇది ప్రజాస్వామ్య పద్ధతి కాదు ఈ విధానాలు అందరూ వ్యతిరేకిచ్చాల్సిన అవసరం ఉన్నది. రాజ్యాంగబద్ధంగా ఉండాలని ప్రజలు ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన అవసరం ఉన్నదని, పాలకులు చేసే విధానాల్ని ఖండించాలని కోరుతున్నాము.జె వెంకట్రావు పిడియం రాష్ట్ర అధ్యక్షులు జి రామకృష్ణ పిడియం రాష్ట్ర కార్యదర్శి

## హుజురాబాద్‌లో నిలిచిపోయిన తెలంగాణ ఆర్టీసీ కార్గో సేవలను వెంటనే పునరుద్ధరించాలి

- అధికారుల తీరుపై కరీంనగర్ జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మిట్టపల్లి సురేందర్ ఆగ్రహం






**జమ్మికుంట జులై 05 (ప్రజావాణి):** నియోజకవర్గానికి హెడ్ క్వార్టర్ గా ఉన్న హుజురాబాద్ పట్టణం వరంగల్ కరీంనగర్ ప్రధాన రహదారిపై ఉంటూ నిత్యం 24 గంటల పాటు తీవ్ర రద్దీగా ఉంటుంది. ఇటువంటి కీలకమైన పట్టణంలో గత కొన్ని నెలలుగా తెలంగాణ ఆర్టీసీ కార్గో సేవలు నిలిచిపోవడం పట్ల కరీంనగర్ జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మిట్టపల్లి సురేందర్ తీవ్ర ఆందోళనవ్యక్తంచేశారునెలలు గడుస్తున్నా మూతపడిన ఆర్టీసీ కార్గో కేంద్రాన్ని తెరవకపోవడం అధికారులు కనీసం పట్టించుకోకపోవడం వల్ల హుజురాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారుఎంతో కీలకమైన ఈ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ఆర్టీసీ కార్గో సేవలు నిలిచిపోవడంతో పార్సిళ్లు వస్తువుల రవాణా విషయంలో స్థానిక ప్రజలు వ్యాపారులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతున్నప్పటికీ కళ్లెదుటే చూస్తున్న అధికారులు స్పందించకపోవడం దారుణమని ప్రజల ఇబ్బందులు అధికారులకు పట్టవాఅనిఆయనప్రశ్నించారుఅధికారులు వెంటనే ఈ సమస్యపై ప్రత్యేక చొరవ తీసుకొని, తక్షణమే నియోజకవర్గ హెడ్ క్వార్టర్ అయిన హుజురాబాద్‌లో తెలంగాణ ఆర్టీసీ కార్గో సేవలను పునరుద్ధరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని మిట్టపల్లి సురేందర్ విజ్ఞప్తి చేశారు.

## పలు నిశ్చితార్థ వేడుకలకు హాజరై కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్







**జమ్మికుంట జులై 5 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణ పరిధిలో వివాహ వేడుకకు పుట్టినరోజు వేడుకకు, గృహ ప్రవేశానికి పలు నిశ్చితార్థ వేడుకలకు హాజరై కాబోయే నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొలుగురి సురేష్ కౌన్సిలర్ ఒగ్గు రమేష్,ఎగిత అశోక్,డిడ్డి రాము మైస రవి,దయ్యాల శ్రీనివాస్,మంద రాజేష్ పాతకాల రమేష్,శ్రీనివాస్ అనిల్,శ్రీకాంత్,రవితేజ తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణాన్ని కాపాడేది ఎవరు?





**ప్రజావాణి పుల్కల్ ప్రతినిధి జులై 4.**పర్యావరణంలో పరిరక్షించవలసిన అధికారులు దర్జాగా చెట్లు నరికిన తమకు ఎందుకులే అన్న ధోరణితో వ్యవహరిస్తు ఉన్నారు. దీనికి నిదర్శనం పుల్కల్ మండల కేంద్రంలో దాసరి దస్తయ్య ఇంటి ఎదుట ఉన్న చెప్పాను ఆదివారం ఇలాంటి అనుమతి లేకుండా నరికి వేస్తూ దర్జాగా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొక్కలను నాటి పర్యావరణాన్ని పెంచి పోసేందుకు రాష్ట్ర ప్రభుత్వం. వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ పుల్కల్ మండల కేంద్రంలో దాసరి కేరి లో బాదం చెట్టును నరికి వేశారు. మండల కేంద్రంలోనే పట్టపగలే దర్జాగా చెట్లను నరికి వేస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం విచారకరం.

## భక్తిశ్రద్ధల మధ్య శ్రీ పోచమ్మ తల్లి ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం





**అమీన్‌పూర్, జూలై 5 (ప్రజావాణి):** బీరంగూడలోని లక్ష్మీసాయి మిడోస్ కాలనీలో వెలసిన శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమాలు, ధ్వజస్తంభ ప్రతిష్ట అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. అన్నదాన కార్యక్రమానికి అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, ఆయన సతీమణి లావణ్య దాతలుగా వ్యవహరించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములు కావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శివాలయం చైర్మన్ సుధాకర్, నాయకులు దండు రమేష్, మహేష్ తదితరులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు మల్లేష్, ఆలయ కమిటీ సభ్యులు అన్నదానానికి సహకరించిన దాతలకు, ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని శశిధర్ రెడ్డి దంపతులు శ్రీ పోచమ్మ అమ్మవారిని ప్రార్థించారు.

# విద్యార్థులను ప్రోత్సహించడం హర్షనీయం

**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూలై 5.** వేసవి సెలవుల్లో విద్యార్థులను ప్రోత్సహించి ఇంగ్లీషును 50 రోజులపాటు వర్క్ షీట్లను విద్యార్థులకు అందజేసిన జూలపల్లి ఇంగ్లీషు ఉపాధ్యాయుడు చేసిన సేవలు అమోఘమని ఉస్మానియా యూనివర్సిటీ ఎంబీఏ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ జహంగీర్ ప్రశంసించారు.ఏప్రిల్ 24 నుండి జూన్ 12 వరకు 50 రోజుల పాటు ఆంగ్ల భాష అభ్యాసనాన్ని ప్రోత్సహించేందుకు ఆదర్శవంతమైన నిబద్ధత అంకితభావంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రతిరోజు ఆంగ్లభాష వర్క్ షీట్లను పాఠ్యపుస్తకాల కనుగుణంగా లర్నింగ్ చేయడం జరిగింది. పాఠ్యపుస్తకాలకు అనుగుణంగా లర్నింగ్ ఔట్కం సాధించుట ఎంతో శ్రద్ధతో రూపొందించిన విద్యార్థులతో వాట్సాప్ గ్రూపులో వాట్సాప్



పంచుకున్నారు.దీంతో మరుసటి రోజు ఆ విద్యార్థులు జవాబు అందించడం ద్వారా విద్యార్థుల మేధాశక్తి పెరిగింది.ఇందులో భాగంగా పట్టణ అవగాహన, సుజనాత్మక రచన, వ్యాకరణం,పద సంపద, ఫంక్షనల్ ఇంగ్లీష్,సమకాలీన అంశాలపై జస్ట్ ఎ మినిట్ ఇంగ్లీష్ ఆంగ్లం నీతి కథలు జీకే ప్రశ్నలు థాట్ ఫర్ ది డే వరల్డ్ ఆఫ్ ది డే వంటి వాటిని విద్యార్థుల నైపుణ్యం పెరిగింది.ఈ సేవలన్నీ నాగరాజు చేయడం ప్రశంసనీయమని అన్నారు. హైదరాబాదులో ఆంగ్ల ఉపాధ్యాయుల డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ట్రైనింగ్లో నాగరాజును ప్రశంసించి అవార్డును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ మంగారెడ్డి,వనజ,టి వెంకటేశ్వరరావు,వినయధర్ రాజు,గడ్డం జగదీశ్వర్,డాక్టర్ పిఎం షేర్, శారద, రజనీ వందన,జి.రమేష్,తోపాటు కమాన్ పూర్ మండల విద్యాధికారి విజయకుమార్ అభినందించారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి:

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 5:** పెద్దపల్లి జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు మెరుగైన సేవలందించే అంశాలపై జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ & పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్ రావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు సంక్షేమ పథకాలను పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేసి ప్రజలకు సత్వర సేవలు అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని




సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నూతన అంబులెన్స్‌ను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు కలిసి ప్రారంభించారు. ఈ అంబులెన్స్ ద్వారా జిల్లా ప్రజలకు అత్యవసర వైద్య సేవలు



మరింత వేగంగా అందనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సిద్ధాంతపరమైన ప్రజా పోరాటాలే, సమాజ మార్పుకు దోహదపడతాయి

- సిద్ధాంత అవగాహనతోనే ప్రజా ఉద్యమాలు బలోపేతం
- కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**తొర్రూర్ జూలై 5 (ప్రజావాణి):**సిద్ధాంత అవగాహనతోనే ప్రజా ఉద్యమాలు బలోపేతం అవుతాయని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం స్థానిక లయన్స్ భవన్‌లో సీపీఐ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభ సందేశం అందించారు. శిక్షణ తరగతులకు హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి సిద్ధాంతపరమైన అవగాహన, క్రమశిక్షణతో కూడిన రాజకీయ చైతన్యం అవసరమని అన్నారు. పార్టీ నాయకులు సమాజంలోని మారుతున్న పరిస్థితులను అధ్యయనం చేస్తూ ప్రజల పక్షాన ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ అయోధ్య రామాలయాన్ని ఎన్నికల కోసం వాడుకొని ఆలయం నిర్మించిన తర్వాత భక్తులు



ఇచ్చినటువంటి విలువైనటువంటి కానుకలు డబ్బులు వెండి ఇటికలతో సహా అక్రమంగా ట్రస్ట్ పేరుతోటి కాలి చేస్తున్న కూడా పట్టించుకోకపోవడం ఇదేనా హిందుత్వం అని ప్రశ్నించారు చివరకు ఆర్టిఏ ఆక్ట్ కింద సమాచారం అడిగినా కూడా ఇవ్వకుండా ప్రభుత్వ పరిధిలో లేదని అది ట్రస్ట్ అని దాంట్లో యూపీ ప్రభుత్వం గానీ కేంద్రం గాని తలదూర్చ బోధని మాట్లాడడం దొంగలకు కొమ్ము కాయడమేనని అన్నారు. ప్రజలు గమనించి భక్తులే ఇప్పుడు తిరగబడతా ఉన్నారని తక్షణమే అయోధ్య రామ మందిరంతో సహా కేదార్నాథ్లో కూడా అవినీతి జరిగినట్టు వస్తున్నటువంటి నేపథ్యంలో వీటిపైన విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం గానీ యూపీ ప్రభుత్వం గానీ అవినీతి జరిగిన ట్రస్ట్ చైర్మన్ తో సహా సభ్యుల పైన కఠిన చర్యలు తీసుకొని అవినీతి సొమ్మును కక్కించకపోతే సిపిఐ దేశవ్యాప్త ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. సిపిఐ పార్టీ పూనుకో పోతా ఉన్నది అనంతరం వివిధ అంశాలపై రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. 'మార్క్సిజం -- సమకాలీన సమాజంలో దాని ప్రాధాన్యత' అంశంపై కామ్రేడ్ మధుకర్, 'తీవ్ర ఆర్థిక సంక్షోభంలో భారతదేశం -- పర్యవసానాలు' అంశంపై కామ్రేడ్ బీఎస్ఆర్ మోహన్ రెడ్డి, 'మతం, మతోన్మాదం -- లౌకికవాదం -- కేంద్రం లో అమలవుతున్న హిందుత్వ ఎజెండా' అంశంపై కామ్రేడ్ ఉమా మహేష్ బోధనలు నిర్వహించి నాయకులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయ్ సారధి, జిల్లా సహాయ కార్యదర్శులు బి. అజయ్ సారధి, నల్లు సుధాకర్, రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మాజీ సభ్యులు తమ్మెరా విశ్వేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మామిడ్ల సాంబా లక్ష్మి, పెరుగు కుమార్, వరిపెల్లి వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, రేషపల్లి నవీన్, పాండురంగా చారి, నెల్లూరి నాగేశ్వరావు, తొర్రూర్ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శులు గణపురం లక్ష్మణ్, పెరబోయిన కిరణ్, జిల్లాలోని వివిధ మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి..

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి.
- రేషనలైజేషన్ జీవో 25ను సవరించాలి.
- 23 వేల ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని ముఖ్యమంత్రి వెనక్కి తీసుకోవాలి.
- టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి.

**పాల్వంచ/మన ప్రజావాణి (జూలై 05):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడడానికి రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణమని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వాలు ప్రయత్నం చేయకపోవడం, తగిన బడ్జెట్ కేటాయించకపోవడం ప్రధాన కారణమని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ నాయక్ అధ్యక్షతన ఏహెచ్ఎస్ పాల్వంచలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా రంగంలో కార్పొరేట్ శక్తులను చొప్పిస్తూ వారికి అనుకూలమైన విద్యారంగాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని, దీనిని వ్యతిరేకించాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో 23 వేల పాఠశాలలను మూసివేస్తామని చెప్పడమంటే పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలను విద్యకు దూరం చేయడమేనన్నారు. ప్రజలు చైతన్యవంతులై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకించాలని, లేనిచో ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రస్థాయిలో వ్యవస్థీకృతమైన సమస్యలు పరిష్కరించబడకపోగా పెరుగుతున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితిల్లో టీజీఈజేఏసి నాయకత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన బలంగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. మూడు







సంవత్సరాలుగా పిఆర్సి పెండింగ్లో ఉండడం, ఆరు డిఏలు పెండింగ్లో ఉండడం ఉద్యోగ, ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. సమస్యలు పరిష్కరించబడాలంటే ప్రతి ఉపాధ్యాయులలో చైతన్యం రావాలన్నారు. నాయకత్వాలు ఇచ్చే పిలుపుకు ప్రతి ఉపాధ్యాయులు స్పందించాల్సిన అవసరం వచ్చిందన్నారు. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు టిపిటిఎఫ్ కట్టుబడి పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు జరుగుతున్న నష్టాన్ని, ఉపాధ్యాయులకు జరుగుతున్న నష్టాన్ని ప్రశ్నించాలన్నారు. ముఖ్యమంత్రి మాటలు చెబుతున్నారు గాని వారి హామీలు అమలు కావడం లేదన్నారు. ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని, 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు అన్నింటిని వెంటనే క్లియర్ చేయాలని, బదిలీలు పదోన్నతులు చేపట్టాలని, గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్, పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు పదోన్నతులు చేపట్టాలని, సిఆర్టిల సర్వీసును రెగ్యులరై చేసి వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు జీవో 190 ప్రకారం డిప్యూటేషన్ అవకాశాలు కల్పించాలని, జీవో 317 స్పౌజ్ బాధిత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, సిపిఎస్ ఉపాధ్యాయుల పెండింగ్ డిఏ ఏరియర్స్ చెల్లించాలని, హెల్త్ కార్డులకు సంబంధించి వెంటనే చర్చలు జరిపి అమలు చేయాలని, కేజీబీవీ సిబ్బంది సర్వీసును రెగ్యులరైజ్ చేసి వారికి మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని, ప్రభుత్వ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దర్శిని పత్రిక ప్రధాన సంపాదకులు ఏ.నాగిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాంబాబు, రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాద్ రావు, కె.మాధవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గంగరాజు, సరియా, కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి భాగ్యరావ్, రమేష్, కృష్ణయ్య, కృష్ణబాబు, కిషన్, హనుమంత, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్రాం, సర్వేశ్వరరావు, కె.వెంకటేశ్వర్లు, రాంజీ, సమ్మయ్య, కన్నమ్మ, జిల్లా కౌన్సిలర్స్ చెన్నారావు, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సోమవారం ,
జూలై 06, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు దినపత్రిక



# వైభవంగా మాతమ్మ తల్లి బోనాలు...!

- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,ప్రజాప్రతినిధులు.

**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జులై -05 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి.** వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ నగర్ (మాదిగ) కుల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ,మాతమ్మ,ఎల్లమ్మ తల్లుల బోనాల ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాతమ్మ కుల సంఘం బంధువులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంప్రదాయ పండుగలు సామాజిక ఐక్యతను,సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయన్నారు. అంబేద్కర్ కుల సంఘం భాందవుల అభ్యున్నతి కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు.మాతమ్మ అమ్మవారి ఆశీర్వాదాలు ప్రజలందరి పైన ఉండాలని మనస్ఫూర్తిగా



ఆకాంక్షించారు.బోనాల పండగ నిర్వహణను విజయవంతం చేయడానికి అంబేద్కర్ నగర్ కుల సంఘం సభ్యులు విశేషంగా కృషి చేశారు.బోనాల పండుగలో పాల్గొన్న అతిథులను కౌన్సిలర్లు కుమ్మరి శంకర్,కుమ్మరి శిరీష శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. సంఘం నాయకులు,యువకులు, మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఉత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణం



ఆధ్యాత్మిక వాతావరణం నిండుకొని భక్తుల కోలాహలంతో సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ తుమ్ మధు,కౌన్సిలర్లు బోనాల సారిక శివ,ముత్యం, వంగల శ్రీనివాస్,ప్రతాప హిమబిందు,అమర్ష,శ్రీనివాస్,నాయకులు పెంట బాబు, పెంట శంకరయ్య, రాజేశం లతో పాటు పెద్ద ఎత్తున కుల సంఘం పెద్దలు,మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం లో ఉద్యమ కారుల పాత్ర కీలకం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 5 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మలిదశ తెలంగాణ ఉద్యమకారులు నేర్థం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ అఖిలపక్ష పార్టీల తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి గజ్జెల సత్యరాజ్ గౌడ్ సభాధ్యక్షుడు గా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉద్యమకారులు తరలి రావడం జరిగింది.ఈ సందర్భంగా గజ్జెల సత్యరాజ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ఉద్యమకారులు ముఖ్య భూమిక పోషించారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పెన్షన్, గుర్తింపు కార్డు, హెల్త్ కార్డు తదితర హామీలను ఇవ్వడం జరిగింది. ఆ హామీలను నమ్మి ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా సహకరించడం జరిగింది . మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను, అతి త్వరలో నెరవేర్చాలని ఈ సమావేశంలో ఉద్యమకారుల కమిటీకి , ప్రభుత్వానికి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపు సదానంద్, అంబటి జగదీష్ ముదిరాజ్, చీమ శ్రీనివాస్,తెలంగాణ సంపత్, కురావత్ కృష్ణ నాయక్,, సకినాల ప్రసాద్, తొలితరం ఉద్యమకారులు మాటేటి కైలాసం, లక్ష్మీనారాయణ పటేల్, ఆడెపు శివకుమార్ నేత, బొల్లెపల్లి స్వామి, మహిళా నాయకులు కళావతి,నస్రీన్, లక్ష్మి ధనుంజయ గౌడ్, మేకల శ్రీనివాస్, గణేష్ నేత,గన్నోజు సదానంద్ చారి, గిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సందెల శ్రీనివాస్, మురళి చారి, హమీద్, సురేష్ దండు, కీర్తి శ్రీనివాస్, ధనుంజయ చారి, దయానంద్, భూపాల్, జగన్ యాదవ్, బాల నరసింహ,రవి,ఉమేష్ సింగ్, సత్యనారాయణ,వస్త్రాల వెంకటేష్, చిందం నరసింహ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ సర్వసభ్య సమావేశం...

- పాల్గొన్న రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 05 :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం ఆందోల్ మైసమ్మ దేవాలయ ఆవరణలోని రాధాకృష్ణ మినీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజు తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యుల సర్వసభ్య సమావేశం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించ బడింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీలోకి కొత్తగా వచ్చిన వారికి శాలువాలతో సత్కరించి మెమొంటోళ్లను అందజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో చేనేత కార్మికులు పడుతున్న ఎదుర్కొంటున్న సమస్యల పై అనర్గళంగా మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులకు దశ దిశ నిర్దేశం చేయడం జరిగింది. అలాగే భవిష్యత్తులో ఐక్యవేదిక తరపున నిర్వహించే కార్యాచరణను కమిటీ




సభ్యులకు వివరించి మీ మీ జిల్లాలో నెలకొన్న ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువస్తే కమిటీ తరపున అట్టి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ తెలిపారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటుక మహేష్ , కోశాధికారి జెల్ల రఘు , రాష్ట్ర



మహిళా ఉపాధ్యక్షురాలు వేముల ఉమరాణి , సిరిపురం శారద , పున్న శైలజా , ఎలగందుల క్రిష్ణావేణీ , యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట బాలరాజు , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి చెన్న నర్సింగ్ రావు , మహిళా కోశాధికారి బిమనాంటి శారదా , క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ గాజుల గంగ మల్లేశం , యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఆహంకారం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరి చెట్టు కూలి బాలికకు తీవ్ర గాయాలు

**మన ప్రజావాణి చౌడేపల్లి: జూలై 05:** మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ప్రమాదంలో ఓ బాలిక తీవ్రంగా గాయపడింది. పెద్దకొండామరికి చెందిన నాగరాజు కుమార్తె దర్శిని (7) ఇంటి సమీపంలోని పూల మొక్కల వద్ద ఆడుకుంటుండగా పక్కనే ఉన్న కొబ్బరి చెట్టు ఒక్కసారిగా కూలి ఆమెపై పడింది. ఈ ప్రమాదంలో బాలిక కాలు విరిగిపోగా, తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే బాలికను చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో 108 అంబులెన్స్‌లో మెరుగైన వైద్యం కోసం మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలిక చికిత్స పొందుతోంది.



## తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షునిని మర్యాదపూర్వకంగా కలిసిన టీవైజేఎఫ్ సంగారెడ్డి జిల్లా యూనియన్ సభ్యులు



**మన సమగ్ర ప్రజావాణి జులై 05 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షునిని సంగారెడ్డి జిల్లా యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అశోక్ సామ్రాట్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, ఆందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి బాగయ్య, ఉపాధ్యక్షుడు బుచ్చయ్య, కోశాధికారి నాగరాజు, ఆర్గనైజర్ సెక్రటరీ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం - అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు లలోనె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ముందుగా కల్లూరు మండలం చిన్నకోరుకొండ గ్రామంలో రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న చిన్నకోరుకొండి - కిష్టారం మరియు వైరా - నెమలి రహదారులు మధ్య ఉన్న లింక్ రోడ్ కు, తర్వాత రూ. 6కోట్ల 30లక్షల వ్యయంతో లోకవరం పెనుబల్లి రహదారి పై హైలెవల్ బ్రిడ్జి పనులకు అనతరం నగరాభివృద్ధి లో భాగంగా కల్లూరు ప్రధాన రహదారి లో రూ.93 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు, అలాగే తిరువూరు ఎక్స్ రోడ్ కల్లూరు జంక్షన్ వద్ద రూ.8కోట్ల 60 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం నుండి అశ్వరావు పేట జాతీయ రహదారి జంక్షన్ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో ఏర్పడిన ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తోందన్నారు. ప్రజలు అందించిన ఆశీస్సులు, దీవెనల వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా, చెప్పని అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల ఇంటి ముంగిటకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా పాలన కొనసాగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి అర్హత కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గతంలో పేదలకు అందని సన్న బియ్యాన్ని ఇప్పుడు రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వని పరిస్థితిని మార్చి అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు.పేదల చిరకాల స్వప్నమైన సొంత ఇంటిని సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి సుమారు 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేశామని, అనంతరం కూడా దశలవారీగా అర్హులైన








ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతుల ఖాతాల్లో తొలి విడతగా రూ.6 వేల చొప్పున టిగ్..టిగ్ అనె మెసేజ్ ద్వారా జమ అవుతున్నాయని, రెండు మూడు రోజుల్లో పూర్తిగా అందరికీ జమ అవుతాయని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, సన్న ధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహకం అందిస్తున్నామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.తాను కల్లూరు మండలంలో పుట్టి పెరిగిన వ్యక్తినని, పాలేరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ సత్తుపల్లి నియోజకవర్గం కూడా తన సొంత ప్రాంతమేనని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని, ఇప్పటికే సుమారు రూ.15 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ రూ.15 కోట్ల పనులతోనే అభివృద్ధి ఆగిపోదని, కొత్త మున్సిపాలిటీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.పేదల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ లో A1 చికెన్ సెంటర్ 3వ బ్రాంచ్‌ను ప్రారంభించిన

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 5 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** చిలకానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన A1 చికెన్ సెంటర్ 3వ బ్రాంచ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులు సతీష్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ సంస్థ మరిన్ని విజయాలు సాధించాలని అభినందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.



# అందోల్--జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ వార్డులో బోరు తవ్వకం ప్రారంభం



**మన సమగ్ర ప్రజావాణి జూలై 05 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** అందోల్-- జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ వైస్ చైర్మన్ వార్డులో ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నూతన బోరు తవ్వకం పనులు ప్రారంభమయ్యాయి. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ పనులను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు వార్డు ప్రజల సమక్షంలో ప్రారంభించారు.బోరు తవ్వకం పూర్తయిన అనంతరం వార్డు ప్రజలకు తాగునీటి సరఫరా మరింత మెరుగుపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ జిశాన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖాలేదు, చోటుఖాన్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# గ్రామ సఫాయి కార్మికురాలు నరసమ్మ కు కుటుంబానికి

● ముదిరాజ్ సంఘ సభ్యులు ఆర్థిక సాయం10.000రు.



రాయపోల్ జూలై.05(ప్రజావాణి,)సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోనిరాంసాగర్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికురాలు మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ముదిరాజ్ సంఘం సభ్యులు. ఆదివారం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామానికి చెందిన సంపాయి కార్మికురాలు నర్సమ్మ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని ముదిరాజ్ సంఘం నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికురాలు నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నాయకులు, వారి కష్టసమయంలో అండగా నిలుస్తూ తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10 వేల నగదును అందజేశారు. నిరుపేద కుటుంబాలు ఆపదలో ఉన్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని అన్నారు. మృతురాలి కుటుంబానికి ధైర్యం చెప్పి, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, మానవత్వాన్ని చాటిచెబుతాయని పేర్కొన్నారు.ముదిరాజ్ సంఘం చేపట్టిన ఈ ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలతో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, కులస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# మానవ హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం తో ప్రజలకు సేవలు అందించాలి

● ఉప్పల్ ఎమ్ ఎల్ ఎ బండారి లక్ష్మా రెడ్డి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 5 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ బ్యూరో (ఇండియా) సభ్యులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుషాయిగూడలోని కాప్రా ప్రెస్ క్లబ్ వేదికగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ బ్యూరో (ఇండియా) ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన సభ్యులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సేవా భావంతో ప్రజలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మానవ హక్కుల



పరిరక్షణ కోసం పనిచేసే సంస్థలు సమాజంలో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులు నిబద్ధతతో సేవలందిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమ



నిర్వాహకులను అభినందిస్తూ, సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జులై 05:పరిగి మున్సిపాలిటీ పరిధిలో 10వ వార్డు,16వ వార్డు లలో కొనసాగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ శుభ్రపరిచే పనులను పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ,పరిగి పట్టణం లోని బెంగళూరు బేకరీ నుంచి గాంధీ విగ్రహం వరకు ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిగా బ్లాక్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యను గుర్తించిన వెంటనే డ్రైనేజీని పూర్తిగా శుభ్రపరిచి, చెత్తాచెదారాన్ని తొలగించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టామని చెప్పారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా



పెండింగ్‌లో ఉన్న ఈ పనులు మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ ఆధ్వర్యంలో వేగవంతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పరిగి పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స

# మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం

● రాయికల్‌లో సఖీ సంకల్ప ఆధ్వర్యంలో 15 స్టాల్స్ ఏర్పాటు

రాయికల్: జూలై 05(ప్రజావాణి) :మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించి ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో సఖీ సంకల్ప మహిళా కమ్యూనిటీ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో 15 వ్యాపార స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు సుకన్య సిద్ధార్థ్ మాట్లాడుతూ మహిళలు తమలోని ప్రతిభను వెలికితీసుకుని స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. స్టాల్స్‌లో మహిళల చేత తయారైన వస్తువులు,



హ్యాండీక్రాఫ్ట్స్, జూట్ ఉత్పత్తులు, గృహోపయోగ వస్తువులు, ఫ్యాషన్ ఉత్పత్తులు తదితర వాటిని ప్రదర్శనతో పాటు విక్రయానికి ఉంచినట్లు పేర్కొన్నారు. సఖీ సంకల్ప సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు డిజిటల్ స్కిల్స్, కంప్యూటర్ కోర్సులు, బ్యూటీషియన్, టైలరింగ్, జూట్ బ్యాగ్ తయారీ, సోషల్ మీడియా ప్రమోషన్, ఈ-కామర్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్క్ ఫ్రం హోమ్ అవకాశాలు వంటి పలు రంగాల్లో శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా త్వరలో రాయికల్‌లో సఖీ సంకల్ప ఆధ్వర్యంలో జూట్ బ్యాగ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు సుకన్య సిద్ధార్థ్ వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పర్యావరణ హిత ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొని స్టాల్స్‌ను సందర్శించి నిర్వాహకులను అభినందించారు.

# పిల్లలకు పెట్టే అన్నం టీచర్లు ఎందుకు తినరు...?

● అది త్యాగమా..నాణ్యత లేని భోజనమన్న భయమా...?

● ప్రభుత్వ టీచర్ల బాధ్యత ఏది...?

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 05ఇటీవల తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలు , జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు కూడా బ్రేక్‌ఫాస్ట్ , మధ్యాహ్న భోజనం (లంచ్) అందించాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపాధ్యాయ సంఘాలు పిఆర్ టియు వంటివి తీవ్రంగా వ్యతి రేకిస్తున్నాయి...!ఉపాధ్యాయులకు వెచ్చించే ఖర్చును విద్యార్థులకే కేటాయించి నాణ్యమైన భోజనం అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరు తున్నారు. అంటే నాణ్యత లేని భోజనం పెడు తున్నారనే కదా అర్థం..! పైకి ఇది ఉపాధ్యాయుల గొప్ప త్యాగంగా , విద్యార్థుల పట్ల వారికున్న ప్రేమగా కనిపిస్తోంది. కానీ , లోతుగా విశ్లేషిస్తే సామాన్యుల మదిలో ఎన్నో సమాధానం దొరకని ప్రశ్నలు మెదులు తున్నాయి..! టీచర్లు ఆ భోజనం ఎందుకు తినలేరు...?

నిజంగా ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం తమ భోజనాన్ని త్యాగం చేస్తున్నారా...? లేక తెలంగాణలోని ప్రభుత్వ బడుల్లో వండే నాణ్యత లేని వంటలు తినలేక ఈ సాకు చెబుతున్నారా..? అనేక ప్రభుత్వ పాఠశాలల్లో వండే అన్నంలో పురుగులు



ఉంటున్నాయన్న వార్తలు నిత్యం వస్తూనే ఉంటాయి. పప్పు నీళ్లలా ఉంటుందని , గుడ్డు సరిగా ఉడకదనీ , కూరల్లో శుభ్రత లోపించిందని స్వయంగా విద్యార్థులే ఎన్నోసార్లు ఆవేదన వ్యక్తం చేశారు..!"మాకు వద్దు , ఆ నిధులు పిల్లలకే వాడండి" అని చెప్పడం వెనుక..బడిలో వండే ఆ నాసిరకం , పురుగుల అన్నంను తిన లేమనే చేదు నిజం దాగి ఉందా...? అనే అను మానాలు వ్యక్త మవుతున్నాయి...!

టీచర్లు తింటేనే కదా నాణ్యత పెరిగేది...!

ఒకవేళ తెలంగాణ ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాన్ని ఉప యోగించుకుని , ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని అదే కంచంలో భోజనం చేస్తే ఏ మవుతుంది..? భోజనం నాణ్యత దానంతట అదే పెరుగుతుంది. రోజూ తాము కూడా అదే తినాలి కాబట్టి , బియ్యం శుభ్రంగా ఉండేలా , కూరలు రుచిగా ఉండేలా ఉపాధ్యాయులే దగ్గరుండి పర్యవేక్షిస్తారు. నాణ్యత లోపిస్తే వంట చేసే ఏజెన్సీలను నిలదీస్తారు. కానీ , వారు ఆ భోజనానికి దూరంగా ఉండటం వల్ల నష్టపోతున్నది పేద విద్యార్థులే. టీచర్లు పక్కకు తప్పుకోవడం వల్ల పర్య వేక్షణ కొరవడి , బడుగు బలహీన వర్గాల పిల్లలు అవే పురుగుల అన్నం తినాల్సిన దుస్థితి వస్తోంది..!

ప్రభుత్వ టీచర్ల బాధ్యత ఏది...?

సమాజంలో అత్యుత్తమ వేతనాలు తీసుకుంటూ , గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు నైతిక బాధ్యత ఉండాలి. బడిలో చదువుతో పాటు , పిల్లల ఆరోగ్యం కూడా వారి బాధ్యతే. "తాము తినలేని ఆహారాన్ని , పిల్లలకు ఎలా పెడతారు...?" అన్నది ఇక్కడ ప్రధాన ప్రశ్న...!

ఉపాధ్యాయ సంఘాలు నిధుల పెంపు గురించి తెలంగాణ ప్రభుత్వాన్ని అడగడం సమంజసమే. కానీ , అదే సమయంలో విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేయడం ద్వారా బడిలో వంటల నాణ్యతను పెంచే బాధ్యతను వారు తీసుకోవాలి. భోజనం వద్దనడం త్యాగం అనిపించుకోదు , అది వాస్తవ పరిస్థితులను ఎదిరించలేక బాధ్యత నుంచి తప్పుకోవడమే అవుతుంది...! పిల్లల కంచంలో ఉన్నదే టీచర్ కంచంలో కూడా ఉన్ననాడే...తెలంగాణ ప్రభుత్వ బడుల్లో భోజనం అమృతం అవుతుంది.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం లాంటిది

● ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 5 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ డివిజన్ గాంధీనగర్ కు చెందిన సుక్క జీవన్ కు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 4 లక్షల 47 వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారునికి అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ,బీరప్ప గడ్డ డివిజన్ అధ్యక్షుడు ఆకిటి ఆగం రెడ్డి, చిలకనగర్ డివిజన్ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, బజార్ జగన్నాథ్ గౌడ్, రాజేష్, నవీన్ యాదవ్, కుషాంగుల సతీష్ ముదిరాజ్, తూర్పాటి జంగయ్య, శ్రీరాములు, కాజా మూలన, సత్యనారాయణ, జగదీష్ ముదిరాజ్, శ్రీను, మంగళ నాగరాజ్, ఫషీమ్, వహీద్, , గీత ఇతర నాయకులు పాల్గొన్నారు

# అధికారులు బి ఎల్ ఎ లు సమన్వయం తో పనిచేయాలి

● మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 5 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఘట్‌కేసర్, ఎదులాబాద్, పోచారం ప్రాంతాల్లోని పలు పోలింగ్ బూత్‌లను సందర్శించిన, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు, బి ఎల్ ఎ లతో కలిసి జరుగుతున్న ప్రక్రియను సమీక్షించారు. అదేవిధంగా ఘట్‌కేసర్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బి ఎల్ ఎ ల సమీక్ష సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఘట్‌కేసర్, ఎదులాబాద్, పోచారం ప్రాంతాల్లో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని



పరిశీలించి, ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అధికారులు, బి ఎల్ ఎ లు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తే ఈ కార్యక్రమం



విజయవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# నిరు పేదకుటుంబానికి అండగా నిలుస్తున్న

● గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 2వ.కౌన్సిలర్ గోలి మమత సంతోష్



రాయపోల్ / సిద్దిపేట్.04 . (ప్రజావాణి):సమాజ సేవలో భాగంగా నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ గోలి మమత సంతోష్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఆదివారం రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సంద శ్యామల - అంజయ్య దంపతుల కూతురు సత్యలక్ష్మి వివాహానికి అవసరమైన పుస్తె మట్టెలను గోలి మమత సంతోష్ అందజేశారు. ఈ సందర్భంగా లింగారెడ్డిపల్లి ఉపసర్పంచ్ తోట శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ గోలి మమత సంతోష్ ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అవసరమైన సమయంలో సహాయం అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. నవ వధువుకు పుస్తె మట్టెలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కొరకు స్పాట్ అడ్మిషన్

పాల్వంచ/మన ప్రజావాణి (జూలై 05): 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్.సి ప్రవేశ పరీక్ష ద్వారా మొదటి దశ రెండవ దశ ప్రవేశాలు ముగిసిన తర్వాత ఉమ్మడి జిల్లా స్థాయిలో వివిధ కళాశాలలో మిగిలిన సీట్లను భర్తీ చేయుటకు 06 జూలై 2026 సోమవారం రోజున సంస్థ కార్యదర్శి కె.శారద అనుమతి ఇచ్చారు. అర్హులు: మార్చి 2026 పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులు మాత్రమే, కౌన్సిలింగ్ కి తీసుకొని రావలసిన పత్రాలు. 1.పదోతరగతి ఉత్తీర్ణత మెమో. 2.స్టడీ కండక్ట్ సర్టిఫికెట్. 3.కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు. 4.నివాస ధ్రువీకరణ పత్రం. 5.టి.సి సర్టిఫికెట్ (బదిలీ పత్రం). 6.ఆధార్ కార్డు జిరాక్స్. అన్ని ఒరిజినల్ పత్రాలతో పాటు, జిరాక్స్ పత్రాలు సమర్పించగలరు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బాలుర కౌన్సిలింగ్ కేంద్రాలు: 1. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల తిరుమలాయపాలెం (బొమ్మ ఇంజనీరింగ్ కాలేజ్), 2. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలురు అన్నపురెడ్డిపల్లి. దరఖాస్తుల స్వీకరణ సమయం ఉదయం 9గం"ల నుండి మధ్యాహ్నం 1:00 గం"ల వరకు మొదటి లిస్ట్ ప్రకటన, కౌన్సిలింగ్ నిర్వహణ 2:00గంటలకు, సీట్లు కేటాయింపు ఎస్.ఎస్.సి మార్చి 2026 పరీక్ష మార్కుల ఆధారంగా జరుగునని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల బాలురు సి.ఓ.ఈ పాల్వంచ ప్రిన్సిపాల్ తెలిపారు.



# ఇన్ స్టా మార్ట్ డెలివరీ రైడర్లు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం నగరంలో పనిచేస్తున్న ఇన్ స్టా మార్ట్ డెలివరీ రైడర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేపట్టారు . కాల్వడ్డు , జమ్మి బండ , మమత రోడ్డు ప్రాంతాల్లో ఉన్న మూడు ఇన్స్టామార్ట్ స్టోర్ల ఎదుట నిరసన చేపట్టి , కంపెనీ యాజమాన్యం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు . దీని మీద ఆధారపడి సుమారు 200 నుండి 250 మంది వరకు ఉంటారని అన్నారు . పెట్రోల్ భత్యం , ప్రయాణ దూరానికి తగిన పారితోషికం , క్యాన్సిల్ అయిన ఆర్డర్లకు ఫీజు , కొత్త రైడర్ల నియామకం , వర్షాకాల సర్జ్ ఛార్జీలు , స్టోర్లలో తాగునీటి సౌకర్యం , హెల్త్ ఇన్సూరెన్స్ , కస్టమర్ సపోర్ట్ మెరుగుదలతో పాటు ఇతర సమస్యలు ఉన్నాయని టీం లీడర్లు తమ యొక్క విన్నపాన్ని స్టోర్ హెడ్ కు మరియు మేనేజర్ కు తెలియజేసి మా సమస్యలను పరిష్కరించే మార్గం చూడాలని అభ్యర్థించారు . పెట్రోల్ , డీజిల్ , నిత్యవసర సరుకులు పెరిగిపోవడం వల్ల చాలీచాలని జీతాలతో





ఉన్నామని మా సమస్యలను అర్థం చేసుకుని సహకరించవలసిందిగా మేనేజ్మెంట్ , స్టోర్ హెడ్ , టీం లీడర్లను కోరారు . ఈ కార్యక్రమంలో యోగి , ప్రవీణ్ కుమార్ , నరేష్ , అశోక్ , వెంకట్ , వీర్ల గోపి , సురేష్ గన్నవరం , వెంకట్ మొడుగు , వీరబాబు , నాగరాజు , వాసు , సైదులు , నరేష్ , నవీన్ , కిషోర్ కుమార్ , అజయ్ తదితరులు పాల్గొన్నారు .

# వెలిదండలో స్వర్గీయ మేకల చిన్న పాపయ్య సంతాప సభలో ఎమ్మెల్యే పద్మావతి

**గరిడేపల్లి ప్రజావాణి జులై 5:**గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన స్వర్గీయ మేకల చిన్న పాపయ్య సంతాప సభలో కోదాడ శాసనసభ సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ చిన్న పాపయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుమారుడు మేకల సోమయ్యకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. చిన్న పాపయ్య సమాజానికి అందించిన సేవలను స్మరించుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య, మలిదశ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షులు మేకల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు వీసాల వెంకటేశ్వర్లు, చెన్నగాని రాములు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జంగం కోటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాశెట్టి నర్సింహారావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు చెన్నగాని జగన్, మోహన్ రంగా, వార్డు సభ్యుడు గండు యల్లయ్య, ములకలపల్లి నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు మాశెట్టి రాజీవ్, మండవ అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు ఓంకార్, గండు శ్రీను, గండు స్వామి, కేశగాని జానకిరాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు దుదీపాల గోపి, కారంగుల అంజి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనిస్వర్గీయ మేకల చిన్న పాపయ్యకి ఘన నివాళులర్పించారు.

# ఉప్పల్ నియోజకవర్గం లోని చెరువులకు 100 కోట్ల నిధులు సేకరించాం

**● ఎమ్ ఎల్ ఎ బండారి లక్ష్మా రెడ్డి**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 5 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** 89 లక్షల రూపాయలతో చిల్కానగర్ బీరప్ప గడ్డ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభివృద్ధి కి మారుపేరు బీరప్ప గడ్డ డివిజన్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట ఇచ్చి పనిచేయించి చూపించా బన్నాల అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ బీరప్ప గడ్డ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత బీరప్ప గడ్డ చిలుక నగర్ డివిజన్లలో సుమారు 89 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి బీరప్ప గడ్డ డివిజన్ లో ప్రశాంత్ నగర్ న్యూ ప్రశాంత్ నగర్ కాలనీలో 41 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సి సి రోడ్డుకు శంకుస్థాపన ధర్మపురి కాలనీలో 31 లక్షల రూపాయల వ్యయంతో సి సి రోడ్ కు శంకుస్థాపన 11 లక్షల రూపాయల వ్యయంతో బీరప్ప గడ్డ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన చిలుక నగర్ డివిజన్లో 6 లక్షల రూపాయల వ్యయం తో నిర్మిస్తున్న సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ



చిల్కానగర్ డివిజన్లో ఎంతో అభివృద్ధి చేశామని, ఉప్పల్ నియోజకవర్గం లోనే చిల్కానగర్ డివిజన్లో చేసినన్ని అభివృద్ధి పనులు ఏ డివిజన్లో జరగలేదని, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఒక ప్రణాళిక బద్ధంగా డివిజన్ ని ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నారని అభినందించారు. అదేవిధంగా ఉప్పల్ నియోజకవర్గంలో అన్ని చెరువులకు సుమారు 100 కోట్ల నిధులు సేకరించామని అన్ని చెరువులని బ్యూటీఫికేషన్ లో భాగంగా అభివృద్ధి చేస్తున్నామని కొనియాడారు. మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో చిల్కానగర్ బీరప్ప గడ్డ డివిజన్ల కు పెద్ద ఎత్తున నిధులు వచ్చాయని ఈరోజు చిలికా నగర్ నంబర్ 1 స్థానంలో ఉండడానికి ఎమ్మెల్యే ముఖ్య కారణం మరియు వారి సహకారం ఎంతో ఉందని, డివిజన్లో ఇంకా కొన్ని వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణం స్ట్రామ్ బోర్డర్ డ్రైన్ ల నిర్మాణం ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ లో నిర్మాణం కూడా చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సహకారంతో ఇవన్నీ కూడా దశలవారీగా పూర్తి చేస్తానని అన్నారు. అదేవిధంగా చిలుక నగర్, బీరప్ప గడ్డ డివిజన్ ప్రజల తరఫున ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్ , పండ్ల కిషన్ గౌడ్, కోళ్ల రవికుమార్ గౌడ్, బాణాల నారాయణరెడ్డి, బింగి శీను, తిరుపతి యాదవ్, రవి, వి బి నరసింహ,జల్లి మోహన్,బాలకృష్ణ గౌడ్, రామాంజనేయులు, మాస శేఖర్, మార్క శ్రీను, బీరప్ప గడ్డ బాలు,అసద్, బంటి గౌడ్, బాలేందర్ భాస్కర్, వెంకట్ రెడ్డి, శివ ,ధర్మపురి కాలనీ, ప్రశాంత్ నగర్, న్యూ ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు , ఉప్పల్ పుర ప్రముఖులు సళ్ల వీరారెడ్డి, చల్ల రాజిరెడ్డి, మహంకాళి నరసింహ, గుమ్మడిల్లి మల్లేష్, దిక్కుమల్ల చంద్రుడు, ఉప్పల్ కుమ్మరి సంఘం సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంలో గంగారం..

- ఘనంగా శ్రీ అంజనేయ స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు.
- మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించిన ప్రతిష్ఠోత్సవాలు.
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు
- మహాపూర్ణాహుతి, అన్నప్రసాద వితరణతో ముగిసిన మహోత్సవాలు.

**కొండాపూర్, జూలై 5 (ప్రజావాణి):**సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గంగారం గ్రామం ఆదివారం భక్తి పారవశ్యంతో కళకళలాడింది. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అంజనేయ స్వామి ఆలయంతో పాటు శివ పంచాయతనం, శ్రీ సీతారామచంద్ర స్వామి, ఎల్లమ్మ, ఊరడమ్మ దేవాలయాల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు మూడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, దాతల సహకారంతో నిర్వహించిన ఈ మహోత్సవాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహోత్సవాల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ పుణ్యాహవచనం, గణపతి పూజ, రక్షాబంధనం, అంకురార్పణ, యాగశాల ప్రతిష్ఠ, మహామంత్ర హోమాలు, కలశారాధన, మండపారాధన, ధ్వజారోహణ, గజస్తంభ ప్రతిష్ఠ తదితర క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు.



అనంతరం వేదఘోషల మధ్య దేవతా విగ్రహాలను గర్భగుడిలో ప్రతిష్ఠించగా, భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా విచ్చేసిన పీఠాధిపతులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ధర్మ పరిరక్షణ, భారతీయ సనాతన సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం ఆధ్యాత్మిక చైతన్యానికి దోహదపడుతుందని, యువత ధార్మిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. మహోత్సవాల్లో టీజీఐఐసీ నాయకురాలు నిర్మల జగ్గారెడ్డి, ఎమ్మెల్యే తనయుడు చింత సాయి, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన గ్రామ శోభాయాత్ర విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ





పరిసరాల్లో భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. చిన్నారులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాలను విజయవంతం చేశారు. మహోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ అన్నప్రసాద వితరణ చేపట్టగా వేలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. చివరి రోజు మహాపూర్ణాహుతి, మంగళహారతి, తీర్థప్రసాద వితరణతో మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని శ్రీ అంజనేయ స్వామివారిని భక్తులు ప్రార్థించారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ గారు....



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు .నిజామాబాద్ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ గారు, స్వామి,ముప్పిడి రవి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆనంద్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చిలుకూరు నూతన పాలకవర్గం ఎన్నిక

**చిలుకూరు జూలై 05 (ప్రజావాణి):** చిలుకూరు మండలంలోని ఆనంద్ పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నికలను మాజీ చైర్మన్ ముక్కా వీరబాబు, గ్రామ పెద్దలు , పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పాలకవర్గ నూతన చైర్మన్ గా కోడారు రోశయ్య, ఉపాధ్యక్షులుగా దోడ్డా రాంబాబు,సంఘ డైరెక్టర్లుగా బండి. శ్రీనివాసరావు, కోడారు. వేంకటేశ్వర్లు, మంకెన. వెంకయ్య, వేదాసు. భారతమ్మ, సురగాని. యాదగిరి,కోడారు నర్సింహారావు ,గండు లక్ష్మయ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన చైర్మన్ గా నన్ను ఎన్నుకున్నందుకు గ్రామ పెద్దలకు సంఘ సభ్యులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆనంద్ డైరీని సంఘ డైరెక్టర్లు, గ్రామ పెద్దల సహాకారంతో ముందుకు తీసుకెళ్తానని డైరీని లాభాల్లో నడపటానికి కృషి చేస్తానని తెలిపారు.



# రాయపోల్ కాంగ్రెస్ పార్టీ నూతన . అధ్యక్షున్ని జాల. దుర్గాప్రసాదును కాంగ్రెస్ కార్యకర్తలుస శాలువాతోన్మానించారు



**రాయపోల్ జూలై 05 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన జాల దుర్గాప్రసాద్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి దుర్గాప్రసాద్ సమర్థవంతంగా కృషి చేసి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అందరినీ కలుపుకొని పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామాలలో అర్హులైన పేద ప్రజలకు అందేందుకు కృషి చేయాలని సూచించారు. నూతన బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి జాల దుర్గాప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందించేందుకు అధిష్టానం పిలుపుమేరకు విశ్వాసంగా పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతానని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు సర్పంచ్ ఉషిగారి స్వామి, మాజీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, వడ్డేపల్లి గ్రామ అధ్యక్షులు నిరుడి నర్సింలు, వడ్డేపల్లి బూత్ అధ్యక్షులు చెట్టే కనకరాజు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం వినియోగదారులు సహకరించాలి : ఏఈ రామినేనిశ్రీనివాస్

**చిలుకూరు జులై 5 (ప్రజావాణి):**బేతవోలు సబ్ స్టేషన్ పరిధిలో రేపు అనగా సోమవారం పోలేనిగూడెం గ్రామశీలో విద్యుత్ అంతరాయం ఉందని వినియోగదారులు నేడు ఉదయం 9గంటల 30 నిమిషాలు నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. కొత్తగా 11 కేవీ లైన్ పనులు, మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుచున్నది కావున ఈ యొక్క విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీనివాసరావు తెలియజేశారు.



# వెలిదండ--చిలుకూరు బీటీ రహదారి మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి వినతిపత్రం అందజేసిన గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య



**గరిడేపల్లి ప్రజావాణి జులై 5:**గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామం నుండి చిలుకూరు మండలానికి వెళ్లే బీటీ రహదారి పూర్తిగా దెబ్బతిన్నందున వెంటనే మరమ్మతులు చేపట్టి, రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోదాడ శాసనసభ సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి కి వెలిదండ గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, వెలిదండ--చిలుకూరు మధ్య సుమారు 8 కిలోమీటర్ల మేర రహదారి అధ్వాన్నంగా మారి గుంతలమయంగా ఉండటంతో ప్రజలు, రైతులు, విద్యార్థులు, అత్యవసర సేవల వాహనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలు మరింత ప్రమాదకరంగా మారుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సమస్యను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి రహదారి మరమ్మతులు, అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కవితా సంకలనం ముద్రణకు ఎంపికైన జర్నలిస్ట్ మట్టె రవీందర్ కవిత



**మన ప్రజావాణి మందమర్రి:- జులై 5:** పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, కవి మట్టె రవీందర్ రచించిన కవిత కవితా సంకలనం ముద్రణకు ఎంపికైంది. తెలుగు వెలుగు జాతీయ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కవితల పోటీల్లో ప్రజానేత రావాలి అనే శీర్షికతో రవీందర్ కవిత పంపారు. మొత్తం 220 మంది ప్రముఖ కవులు పోటీల్లో పాల్గొన్నారు. వీటిలో కొన్ని కవితలు విజేతలుగా నిలువుగా, 109 మంది కవులు రాసిన కవితలు సంకలనం ముద్రణకు ఎంపికయ్యాయి. ఇందులో రవీందర్ కవిత సైతం ముద్రణకు ఎంపిక కావడం పట్ల జిల్లా జర్నలిస్టులతో పాటు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

# అర్హులందరూ SIRలో పేర్లు నమోదు చేసుకోవాలి



**ప్రజావాణి, జులై 05,:** సిర్పూర్(టి): మండలంలోని చింతకుంట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను గ్రామ సర్పంచ్ అజ్మీర చత్రునాయక్ పరిశీలించారు. గ్రామ పంచాయతీలో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియను పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడు తప్పనిసరిగా ఎస్ఐఆర్ ఫారంలో పేరు నమోదు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యమని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహిస్తున్నట్లు బీఎల్వో అనురాధ తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని సర్పంచ్ అజ్మీర చత్రునాయక్ చెప్పారు

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**మన ప్రజావాణి మందమర్రి:- జూలై 5** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం కాళేశ్వరం ప్రాజెక్ట్ కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శన నేపథ్యంలో పట్టణానికి చెందిన పలువురు బిఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించే గొంతుకలను నొక్కేయలేరని తెలిపారు. బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు అత్యంత సిగ్గు మాలిన చర్య అని మండిపడ్డారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బిఆర్ఎస్ నాయకులు ఎండి అబ్బాస్, కొంగల తిరుపతిరెడ్డి, పల్లె నర్సింగ్, కనకం రవీందర్, సీపెల్లి రాజలింగు, దాసరి రాజనర్సు, ఎల్పుల కిరణ్, మొగురం శ్రీనివాస్, కోడెం శ్రీనివాస్, అఖిలేష్ పాండే, వెంకటేశ్వర్లు లు కలరు.

# కన్నెపల్లి పంపుహౌజ్ కు బయల్దేరిన కెటిఆర్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట జూలై 5 ( ప్రజావాణి)** రైతుల శ్రేయస్సు కోసం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి తద్వారా ఎన్నో ఆయకట్టలు నిర్మించి ఎత్తిపోతల పథకం ద్వారా సరైన సమయంలో రైతులకు నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన కన్నెపల్లి పంపుహౌజ్ కు ప్రస్తుతం నీటి నిల్వ ఉన్న కూడా ప్రస్తుత ప్రభుత్వం నీటిని ఎత్తిపోయడం లో విఫలం అవడంతో కన్నెపల్లి పంపుహౌజ్ ను సందర్శించడం కోసం వచ్చినంటువంటి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొలుగురి సురేష్, చింతల శ్రీనివాస్, మంద రాజేష్ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అజ్మీర శంకర్ పార్థివదేహానికి జక్కా అశోక్ నివాళి



**చెన్నారావుపేట జూలై 5 ప్రజావాణి :** మండలంలోని జల్లి గ్రామానికి చెందిన అజ్మీర శంకర్ (55) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, శంకర్ పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జల్లి సర్పంచ్ యాట సుధాకర్, ఉప సర్పంచ్ మెరుగు బాబు, నాయకులు నూనె భాస్కర్, గంధం భాస్కర్, బాలరాజు, కొర్ర శ్రీను, మోహన్, ఎండి నిజాం, సముద్రాల భిక్షం, చిన్న మోహన్, బానోత్ జాత్రు, జరుపల స్వామి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# వెలిదండ లో కామ్రేడ్ మేకల చిన్న పాపయ్య సంతాప సభ



**గరిడేపల్లి ప్రజావాణి జులై 5** గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకులు, సమున్నత సిద్ధాంత కర్త కామ్రేడ్ మేకల చిన్న పాపయ్య సంస్మరణార్థం ఆదివారం నిర్వహించిన సంతాప సభ గరిడేపల్లి సిపిఎం మండల కార్యదర్శి ఎస్కె యాకూబ్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కామ్రేడ్ మేకల చిన్న పాపయ్య జీవితమంతా కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కుల సాధనకే అంకితమైందని అన్నారు. నిరాడంబర జీవనం, నిబద్ధత, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రజా ఉద్యమాల నిర్మాణానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు, జిల్లా కమిటీ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు, గరిడేపల్లి మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య, అమ్మడి బిక్షమయ్య బోయిళ్ళ అర్జున్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గ్రామ ఉ గ్రామ సర్పంచ్ చనగాని సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు మేకల నాగేశ్వరరావు, న్యూ డెమోక్రసీ నాయకులు మేకల కనకారావు, సిపిఎం శాఖ కార్యదర్శి యానాల బిక్షమయ్య, కుటుంబ సభ్యులు , కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొని కామ్రేడ్ మేకల చిన్న పాపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# టైప్ రైటింగ్ హయ్యర్ గ్రేడ్‌లో రాష్ట్ర తొలి ర్యాంకు సాధించిన మహిత



**సిరిసిల్ల, ప్రజావాణి :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆదర్శ టైప్ రైటింగ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థిని కూరటి మహిత ఇంగ్లీష్ హయ్యర్ గ్రేడ్ టైప్ రైటింగ్ పరీక్షలో రాష్ట్ర తొలి ర్యాంకు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. ఈ ఏడాది జనవరిలో రాష్ట్ర టెక్నికల్ బోర్డు నిర్వహించిన ఇంగ్లీష్ హయ్యర్ గ్రేడ్ టైప్ రైటింగ్ పరీక్షల్లో మహిత 200 మార్కులకు గాను 191 మార్కులు సాధించింది. ఇందులో స్పీడ్ పేపర్‌లో 100 మార్కులకు 96, రెండో పేపర్‌లో 100 మార్కులకు 95 మార్కులు పొందింది. ఆదివారం టెక్నికల్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో రాష్ట్ర తొలి ర్యాంకును కైవసం చేసుకుంది. సిరిసిల్లలోని అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆదర్శ టైప్ రైటింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రిన్సిపాల్ మజీద్, డైరెక్టర్ వాజిద్ ఆధ్వర్యంలో శిక్షణ పొంది మహిత ఈ ఘనత సాధించింది. ఈ సందర్భంగా మహిత మాట్లాడుతూ, సంస్థ ప్రిన్సిపాల్ మజీద్, డైరెక్టర్ వాజిద్ అందించిన ప్రోత్సాహం, నాణ్యమైన శిక్షణ వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆనందం వ్యక్తం చేసింది. టైప్ రైటింగ్ నేర్చుకోవడం ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఉపయోగించే లేఖలు, జీవోలు, మెమోలు, బ్యాంకింగ్, ఫైనాన్స్, అకౌంట్స్, ఇన్‌వాయిస్‌లు, డెబిట్, క్రెడిట్ నోట్లు, బ్యాలెన్స్ షీట్లు, కోర్టు తీర్పులు వంటి పలు పత్రాలను వేగంగా, కచ్చితంగా టైప్ చేయగల నైపుణ్యం పెరుగుతుందని తెలిపింది. టైప్ రైటింగ్‌తో పాటు ఇంగ్లీష్‌పై కూడా మంచి పట్టు ఏర్పడుతుందని, విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ కోర్సును నేర్చుకోవడం ఎంతో ఉపయోగకరమని పేర్కొంది.

రాష్ట్ర తొలి ర్యాంకు సాధించిన మహితను ఆదర్శ టైప్ రైటింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్, డైరెక్టర్ వాజిద్, అధ్యాపకులు, సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు.

# ఘనంగా లక్ష్మీనగర్ కాలనీ ప్రధాన ముఖద్వారం ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్త కిషోర్ గౌడ్





**మేడిపల్లి జూలై 05( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ (హుడా) ప్రజల చిరకాల స్వప్నం సాకారమైంది. కాలనీ అభివృద్ధిలో భాగంగా నూతనంగా నిర్మించిన కాలనీ ప్రధాన ముఖద్వారాన్ని కాలనీ ముఖ్య నాయకులు, ప్రముఖులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి హరినాథ్ రెడ్డి,నాయకులు కాటపల్లి రామచంద్రారెడ్డి, సామల పవన్ రెడ్డి,ప్రభాకర్ ఏంజెల్,బొమ్మక్ శ్రీనివాస్, అమర్ లింగారెడ్డి తదిత రులు పాల్గొని కాలనీ కమిటీని అభినందించారు. ఈ సందర్భంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ కాలనీ రూపురేఖలను మార్చడమే ధ్యేయంగా, అందరి సహకారంతో ఈ ఆర్చ్ నిర్మాణాన్ని పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. కాలనీ అభివృద్ధి మనందరి లక్ష్యం అనే నినాదంతో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్,ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,కోశాధికారి రామకృష్ణ, రజిత,కాలనీ ప్రముఖులు నర్సింహ్మారెడ్డి,విజయ్ బాబు,కొండ సత్యనా రాయణ,సుందర్ రామ్ రెడ్డి, రంజిత్ రెడ్డి,మనోహర్ రెడ్డి, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ సంస్థలో లేని రాజకీయ జీవితం సింగరేణిలో ఎందుకు..?

- ఎస్సీఈయు (సిఐటియు) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్ సూటి ప్రశ్న



**మన ప్రజావాణి మందమర్రి:- జులై 5:** తెలంగాణ వ్యాప్తంగా ఏ సంస్థలో లేని రాజకీయ జోక్యం కేవలం సింగరేణిలో ఎందుకు చేస్తున్నారని, సింగరేణి స్వతంత్రంగా ఎందుకు నడిపించలేకపోతున్నారని సింగరేణి యాజమాన్యాన్ని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్ సూటిగా ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే కార్మిక సంఘాలు చేసిన పలు ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయడం లేదని, కేవలం రాజకీయ అనుమతుల కోసం ఎదురుచూడటం ఎందుకని తెలిపారు. ఇప్పుడు రాజకీయ నాయకులకు సింగరేణిపై ఏమాత్రం ప్రేమ ఉన్న సంస్థకు రావలసిన బకాయిలు ఇప్పించడానికి ప్రయత్నం చేయాలని, కొత్త బొగ్గు బ్లాకులకు అనుమతులు ఇప్పించి, బె సంస్థ భవిష్యత్తు పెంచాలని డిమాండ్ చేశారు. సింగరేణి నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా, లేబర్ కోడ్ లు అమలు చేయకుండా, తమ వంతు ప్రయత్నం చేయకుండా బొగ్గు గనులపై పర్యటనలు చేయడం వల్ల లాభం ఉండదన్నారు. రాజకీయ నాయకులు పర్యటనలు చేయడం వల్ల వారి అనుబంధ యూనియన్లకు కార్మికుల్లో మద్దతు లేదన్న విషయం తెలిపోయిందని, కార్మికులు పనిచేసే పరిశ్రమల్లో కార్మిక సంఘాలతోనే కార్మిక సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఇకనైనా సంస్థను స్వతంత్రంగా పని చేయనిస్తే కార్మిక సంఘాలు యాజమాన్యంతో సంప్రదింపులతో సంస్థను కాపాడుకుంటామన్నారు. సెప్టి సమావేశాలకు గుర్తింపు సంఘాలు, ఎన్నికలతో సంబంధం లేదని, అయినా సింగరేణిలో లేబర్ కమిషనర్ నిర్వహించిన 2 సంవత్సరాల ఎన్నికల కాల పరిమితి పూర్తయినందున, సేఫ్టీ ట్రై పార్టీయేట్ సేఫ్టీ సమావేశాలకు జాతీయ సంఘాలన్నింటినీ ఆహ్వానించాలని తెలిపారు. గెలిచిన సంఘాల లోపాయకారి ఒప్పందాలతో కార్మికుల పని ప్రదేశాల్లో సమస్యలు పెరిగిపోతున్నాయని, చివరకు కార్మికులకు సరిపడా బిట్లు,కీలలు, నాణ్యమైన గ్లౌజులు సైతం సరఫరా చేయలేని స్థితికి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు చేరాయని విమర్శించారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు జడల ప్రవీణ్, బుద్ధ సురేష్, ధనిశెట్టి సురేష్, దొమ్మటి గోపాలకృష్ణ, హరీష్, చైతన్య రెడ్డి లు పాల్గొన్నారు.

# "సే నో టు డ్రగ్స్... ఎ బిగ్ యెస్ టు లైఫ్" పోస్టర్ ఆవిష్కరణ

- యువతకు మారుపాక హరీష్ పిలుపు.



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజావాణి :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో లీగల్ ప్రొటెక్షన్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ మారుపాక హరీష్ ఆధ్వర్యంలో "సే నో టు డ్రగ్స్... ఎ బిగ్ యెస్ టు లైఫ్" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మారుపాక హరీష్ మాట్లాడుతూ...నేటి యువతలో కొందరు డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. "మత్తు కాదు... మన భవిష్యత్తే ముఖ్యం" అనే సందేశాన్ని ప్రతి యువకుడు గుర్తుంచుకోవాలని కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి "డ్రగ్స్ ఫ్రీ భారత్" నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్కే ప్రొటెక్షన్ ఆఫ్ లీగల్ అండ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ సయ్యద్ అబ్దుల్ కరీం, రాష్ట్ర డిప్యూటీ చైర్మన్ మహమ్మద్ లాలా, అడ్వకేట్ అజయ్, జిల్లా డైరెక్టర్ సుధా మల్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సురేందర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మారుపాక నారాయణ, రాచర్ల గొల్లపల్లి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డమీది సాయిచంద్, చీఫ్ సెక్రటరీ మిడిదొడ్డి అనిల్, పాశం ప్రశాంత్, అజయ్, వినోద్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వివేక్ పై ఆరోపణలు మానుకోవాలి

- కాంగ్రెస్ నాయకులు తుంగపిండి రాజేష్ కుమార్



**మన ప్రజావాణి మందమర్రి:- జులై 5** చెన్నూర్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి జేయంగా నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామి పై బీఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు చేయడం వెంటనే మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు దళిత రత్న, తుంగపిండి రాజేష్ కుమార్ హితవు పలికారు. ఆదివారం పట్టణంలోని నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి దూరంగా ఉండగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చి, అభివృద్ధి పనులను పరుగులు పెట్టించిన ఘనత వివేక్ వెంకటస్వామికి దక్కు తుందన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన లెదర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు మంత్రి వివేక్ వెంకటస్వామి విశేష కృషి చేస్తున్నారని, త్వరలోనే లెదర్ పార్క్ అందుబాటులోకి వచ్చి, అనేకమంది యువకులకు ఉపాధి కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లెదర్ పార్క్ స్థలం అక్రమణకు గురి కాకుండా సిఎస్ఆర్, డిఎంఎఫ్టి నిధుల నుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేసి, లెదర్ పార్క్ అభివృద్ధికి కృషి కృషి చేస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి, యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, జర్మనీలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మంత్రి వివేక్ విశేష కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధికి, నిరుద్యోగ యువత ఉపాధికి బాటలు వేస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి పై బీఆర్ఎస్ నాయకులు చౌకబారు ఆరోపణలు మానుకొని, అభివృద్ధి పనులకు సహకరించాలని సూచించారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ నాయకులకు చెన్నూరు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట జూలై 05 ప్రజావాణి** మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన బాధవత్ కోమిటి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ స్థానిక సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్‌తో కలిసి ఆదివారం ఆమె స్వగృహానికి చేరుకుని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, బాణోత్ వీరన్న నాయక్, లావుడ్యా వెంకన్న, బోనగిరి స్వామి, బాధవత్ పెద్ద వీరు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గృహప్రవేశం



**చెన్నారావుపేట జూలై 5 ప్రజావాణి :** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా కాంగ్రెస్ నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండలంలోని లింగగిరి గ్రామంలో ఆదివారం లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నూతన గృహ యజమానుల దంపతులకు నూతన వస్త్రాలను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్‌కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మంద సోములు, చీకటి చినరాజు, మాజీ అధ్యక్షుడు చిందం కుమార్, మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్,మెంబెర్ తాడేం ప్రభాకర్, మల్లం సాగర్, బూడిద వెంకన్న, బూడిద కుమార్, చీకటి రాజు, కూరపాటి సదయ్య, జక్కుల సాల్మన్, పులి రాములు, పసునూరి ప్రణయ్, కాట యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం తొలగింపును అడ్డుకుంటాం

- చౌరస్తా సర్కిల్ మధ్యలో అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించాలి,
- బీఎస్పీ నేత, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్





**షాద్ నగర్ ప్రజావాణి జులై 05:** స్థానిక చౌరస్తా లో అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కుట్రపూరితంగా విగ్రహాన్ని తొలగించే ప్రయత్నాలను అడ్డుకుంటామని దీనిని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ (అడ్వకేట్) హెచ్చరించారు. ఆదివారం షాద్‌నగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే మహనీయుడని, అభివృద్ధికి దిక్సూచని ఆయన విగ్రహాన్ని చౌరస్తా నుంచి తొలగించే ఎలాంటి చర్యలనైనా సహించబోమని స్పష్టం చేశారు. గతంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ మరియు అంబేద్కర్ యువజన సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని చౌరస్తాను విస్తరించి అదే ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు.రోడ్డు విస్తరణకు బీఎస్పీ పార్టీ ఎప్పుడూ అడ్డు చెప్పమని అందుకు అభ్యంతరం లేదని, అయితే విగ్రహాన్ని పూర్తిగా తొలగించే ప్రయత్నాలు జరిగితే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఎస్పీ షాద్‌నగర్ అసెంబ్లీ ఇన్‌చార్జిలు గుండేటి నర్సింలు, జి. బాలయ్య, తుప్పరి కుమార్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ నీరటి రాజు, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు శివగల్ల ఆంజనేయులు, చౌదర్‌గూడ మండల అధ్యక్షుడు చెన్నయ్య, షాద్‌నగర్ మున్సిపాలిటీ 15వ వార్డు ఇన్‌చార్జి అయ్యప్ప, సి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లకు రూ.325 కోట్లు..

- రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాలాభివృద్ధి, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖల మంత్రి వాకిట శ్రీహరి
- 3,500 ఇళ్ల మంజూరుకు ఎమ్మెల్యే శంకర్ కృషి
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి - మంత్రి వాకిట శ్రీహరి
- అన్నారం గ్రామంలో గిరిజన మహిళ నేనావత్ జ్యోతి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం
- 2,780 ఇళ్లు వివిధ దశల్లో పూర్తి..
- 720 ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సి ఉంది
- లబ్ధిదారురాలిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- 'పాత ఇంట్లో భయంగా ఉండేది.. ఇప్పుడు సొంత ఇంటితో ఎంతో ఆనందంగా ఉంది' -- లబ్ధిదారురాలు జ్యోతి



**షాద్‌నగర్ ప్రజా వాణి జులై05:** నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం సుమారు రూ.325 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నామని, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పెద్దఎత్తున కృషి చేసి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించారని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాలాభివృద్ధి, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖల మంత్రి వాకిట శ్రీహరి తెలిపారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం అన్నారం గ్రామంలో గిరిజన మహిళ నేనావత్ జ్యోతి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని మంత్రి వాకిట శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఆర్డీవో ఎన్.ఆర్. సరిత, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చప్లా నాయక్, డిప్యూటీ ఇంజనీర్ సురేష్, ఏఈ సాయినాథ్, ఎంపీడీవో శ్రీకాంత్, ఎమ్మార్వో నాగయ్య తదితర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.గృహప్రవేశం సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే, అధికారులు లబ్ధిదారురాలు నేనావత్ జ్యోతి కుటుంబ సభ్యులకు సంప్రదాయం ప్రకారం కొత్త బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి వాకిట శ్రీహరి మాట్లాడుతూ, షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దూరదృష్టితో పనిచేస్తున్నారని కొనియాడారు. ఒకే నియోజకవర్గానికి తొలి విడతలోనే 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించి దాదాపు రూ.325 కోట్ల విలువైన పనులను చేపట్టించడం హర్షణీయమని అన్నారు. మంజూరైన 3,500 ఇళ్లలో ఇప్పటికే 2,780 ఇళ్లు వివిధ దశల్లో పూర్తవుతుండగా, మరో 720 ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సి ఉందని మంత్రి తెలిపారు. అన్ని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.'జ్యోతమ్మా... ప్రభుత్వాన్ని దీవించమ్మ' గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్ధిదారురాలు జ్యోతి కుటుంబ సభ్యులకు బట్టలు అందజేసిన అనంతరం, మంత్రి సమక్షంలో ఆమెతో ఆప్యాయంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. "మీకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుతోంది కదా... వెళ్తున్నావా?" అని ఎమ్మెల్యే ప్రశ్నించగా, జ్యోతి "అవును" అని సమాధానం ఇచ్చారు. అలాగే సన్నబియ్యం, రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, కళ్యాణలక్ష్మి వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందితే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సూచించారు.'శంకర్ అన్న వల్లే నాకు కొత్త ఇల్లు వచ్చింది'ఈ సందర్భంగా లబ్ధిదారురాలు నేనావత్ జ్యోతి మాట్లాడుతూ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతోనే తాను ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోగలిగానని తెలిపారు. గతంలో పాత ఇంట్లో ఉండేందుకు భయపడేదాన్నని, ఇప్పుడు కొత్త ఇంట్లో కుటుంబంతో సంతోషంగా జీవిస్తున్నానని చెప్పారు. తనకు ఇల్లు కల్పించిన మంత్రి, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, ఆర్డీవో ఎన్.ఆర్. సరిత, ఎమ్మార్వో నాగయ్య, ఎంపీడీవో శ్రీకాంత్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చప్లా నాయక్, డిప్యూటీ ఇంజనీర్ సురేష్, ఏఈ సాయినాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ ఎంపీపీలు శివశంకర్ గౌడ్, ఇద్రీస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, శేఖర్ రెడ్డి, కుమార్ గౌడ్, శేఖర్, కృష్ణారెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, తుపాకుల శేఖర్, చందులాల్, శ్రీను నాయక్, చందు నాయక్, మురళీమోహన్, అప్పి, ముబారక్ అలీ ఖాన్, నరేష్, కొప్పుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

# పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది

- రాష్ట్ర పుష్ప మర్దక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- 1966లో ప్రారంభమైన షాద్‌నగర్ పాల శీతలీకరణ కేంద్రం స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా
- పెండింగ్‌లో ఉన్న పాడి రైతుల బిల్లుల చెల్లింపునకు కృషి చేస్తాం
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- వేలాది మంది పాల ఉత్పత్తిదారుల ఆర్థికాభివృద్ధికి కేంద్రం దోహదం





**షాద్‌నగర్ ప్రజావాణి జూలై 05 :** పట్టణంలోని షాద్‌నగర్ పాల శీతలీకరణ కేంద్రం 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సేవలు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే తెలంగాణ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (టీజీఎల్ డి ఏ) చైర్మన్ చరణ్ కౌశిక్, తెలంగాణ డైరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు కేంద్రం చరిత్రను వివరించారు. 1966లో స్థాపించబడిన షాద్‌నగర్ పాల శీతలీకరణ కేంద్రం గత ఆరు దశాబ్దాలుగా వేలాది మంది పాల ఉత్పత్తిదారుల నుంచి పాలను సేకరించి పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి కీలకంగా సేవలందిస్తోందని తెలిపారు.పాడి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి వాకిటి శ్రీహరి మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, పాడి పరిశ్రమ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమని అన్నారు. పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, పాడి పరిశ్రమ మరింత అభివృద్ధి చెందేలా అవసరమైన మౌలిక సదుపాయాలు, సాంకేతిక సహాయం అందిస్తామని తెలిపారు.

పెండింగ్ బిల్లులు త్వరలో చెల్లించేలా కృషి చేస్తాం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, షాద్‌నగర్ పాల శీతలీకరణ కేంద్రం 60 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషకర విషయమని అన్నారు. ఈ కేంద్రం ద్వారా వేలాది మంది రైతులు తమ పాలను విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందారని పేర్కొన్నారు.పాడి రైతులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వీలైనంత త్వరగా విడుదల చేయించేలా మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
పాడి రైతుల సంక్షేమం, పాల ఉత్పత్తి పెంపు, సహకార పాల సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, షాద్‌నగర్ పాల శీతలీకరణ కేంద్రం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (TGLDA) చైర్మన్ చరణ్ కౌశిక్, తెలంగాణ డైరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, పాడి రైతులు, పాల సంఘాల ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ
- ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ పతాకం ఎగరవేయాలి..
- విద్య, విజ్ఞానం, నైపుణ్యంతో మాదిగ యువత అన్ని రంగాల్లో రాణించాలి



**షాద్ నగర్ ప్రజా వాణి జులై 05:** షసమాజ హితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ తత్వమని, జూలై 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహా మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణ సాధించడమే కాకుండా, సమాజంలోని పీడిత వర్గాల సంక్షేమం కోసం మూడు దశాబ్దాలుగా నిరంతర పోరాటం సాగించిందని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ జెండాను ప్రతి గ్రామంలో ఎగరవేసి ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.మాదిగలు విద్య, విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకుని అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు కావడం ఎమ్మార్పీఎస్ ఉద్యమ విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయం ప్రజల సహకారం, ఉద్యమకారుల త్యాగాల ఫలితమని తెలిపారు.దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు ప్రారంభమైనప్పటికీ లక్ష్యం సాధించే వరకు నిలబడలేకపోయాయని, అయితే ఎమ్మార్పీఎస్ మాత్రమే లక్ష్యాన్ని చేరుకొని సజీవ ఉద్యమంగా కొనసాగుతోందని అన్నారు. గాంధీ స్వాతంత్ర్య ఉద్యమం, అంబేద్కర్ ఆత్మగౌరవ ఉద్యమం తర్వాత దేశంలో బలమైన సామాజిక ఉద్యమంగా ఎమ్మార్పీఎస్ నిలిచిందని కొనియాడారు.జూలై 7 ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవమే కాకుండా సంస్థ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం కూడా కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించాలని కోరారు. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను సన్మానించి విద్యపై మరింత చైతన్యం కల్పించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, కులగణన సర్వేలో మాదిగలు అత్యధిక పేదరికం, భూమిలేని కుటుంబాలు, రోజువారీ కూలీలుగా ఉన్న వర్గంగా తేలిందని పేర్కొంటూ, ఈ పరిస్థితిని మార్చేందుకు రాజకీయాలకు అతీతంగా మాదిగ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు లేని సమాజ నిర్మాణమే ఎమ్మార్పీఎస్ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు నాగభూషణ్ మాదిగ, కేశంపేట మండల అధ్యక్షుడు చిర్ర శీను మాదిగ, నందిగామ మండల ఇన్‌చార్జ్ చెన్నగల్ల అశోక్ మాదిగ, నియోజకవర్గ నాయకుడు బొబ్బిలి పాండు మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రోళ్ల సురేష్ మాదిగ, కడుమూరు సాయి మాదిగ, సంగం శీను మాదిగ, చింతగూడెం శివ మాదిగ, జాంగారి రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

సోమవారం,
జూలై 06, 2026

మన సమగ్ర ప్రజావాణి తెలుగు దిన



# తొండం లేని వినాయకుడు- ప్రపంచంలోనే ఏకైక నరముఖ బాల గణపతి ఆలయం ఇదే!



సాధారణంగా వినాయకుని స్వరూపం అనగానే చిన్న చిన్న కళ్లు, పెద్ద చెవులు, అతి పెద్ద బొజ్జ, తొండంతో కూడిన స్వరూపం మన కళ్ల ముందు కదలాడుతుంది. సాధారణంగా గజముఖం తో దర్శనమిచ్చే దర్శనమిచ్చే వినాయకుడు ఒకచోట మాత్రం మనవాకారంలో దర్శనమివ్వడం విశేషం, అది కూడా తొండం లేకుండా! ఈ ప్రత్యేకమైన గణపతి ఆకారం ప్రపంచంలో మరెక్కడా ఉండదు. నరముఖ వినాయక ఆలయం ఎక్కడ ఉంది?మానవుని ముఖంతో తొండం లేకుండా ఉండే ఆది గణపతి ఆలయం తమిళనాడు రాష్ట్రంలోని తిలతర్పణపురి గ్రామంలో ముక్తీశ్వర ఆలయ ప్రాంగణంలో వెలసి ఉంది. ఈ దేవాలయంలో మానవ రూపంలో వినాయకుడు దర్శనమిస్తాడు. ఈ గుడి తొండం లేని ఏకైక దేవాలయంగా ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. మానవ రూపంలో కనిపించే ఈ దేవుడిని 'నర ముఖ' గణపతిగా పిలుస్తారు. ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు ముక్తీశ్వరర్?గా స్వర్ణవల్లి సమేతుడై వెలసి ఉన్నాడు.

తిలతర్పణపురి పేరు ఇలా వచ్చింది

పూర్వం శ్రీరాముడు దశరథ మహారాజు మరణానంతరం భారతదేశమంతా తిరిగి ఎన్నో చోట్ల పిండాలు పెట్టినప్పటికీ తన తండ్రికి ముక్తి లభించకపోవడంతో శివుని ప్రార్థించగా పరమశివుడు ఇక్కడ ఉన్న కొలనులో స్నానం చేసి తన తండ్రికి పితృ తర్పణాలు వదిలి పెట్టమని చెప్పినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. శ్రీరాముడు తర్పణాలు విడిచిన క్షేత్రం కాబట్టి ఈ క్షేత్రాన్ని "తిలతర్పణపురి" అంటారు. తిలలు అంటే నువ్వులు, తర్పణాలు అంటే నీటిని విడిచి పెట్టడం, పురి అంటే స్థలం. శ్రీరాముడు తన పితృదేవతలకు సద్గతులు కల్పించడం కోసం నువ్వుల నీటిని విడిచి పెట్టిన ప్రదేశం కాబట్టి ఈ క్షేత్రానికి తిల తర్పణపురి అని పేరు వచ్చింది. లింగాలుగా మారిన శ్రీరాముని పూర్వీకులు

తిలతర్పణపురిలో రాములవారు తన తండ్రి అయిన దశరథునికి నాలుగు పిండాలు పెట్టగా ఆ వంశంలోని వారు లింగాల రూపంలో మారటం జరిగిందని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. అందువల్ల ఈ ఊరిని తిలతర్పణపురిగా వ్యవహరించసాగారు.

పవిత్ర ధామంఈ ఆలయం ముఖ్యంగా భారతదేశంలోనే 7 మోక్ష ధామాలుగా భావించే కాశీ, రామేశ్వరం, శ్రీవాణ్యం తిరువెంకాడు, గయ, త్రివేణి సంగమంతో సరిసమానమైన పవిత్ర స్థలంగా ఖ్యాతి చెందింది.

పితృదోషాలు నుంచి విముక్తి

ఎవరైతే తమ పూర్వీకులకు పితృ కార్యక్రమాలు నిర్వహించలేక ఎన్నో బాధలతో ఇబ్బంది పడుతుంటారో వారు ఈ ఆలయాన్ని దర్శించి పెద్దలకు తర్పణాలు వదలటం ద్వారా ఆ దోషాల నుంచి విముక్తి పొందగలరు.

నరముఖ బాల గణపతి ప్రత్యేకత

అంతేకాక ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత కూడా ఉంది. అదేమిటంటే ఇక్కడ నర ముఖంతో ఉన్న గణపతి బాల గణపతిగా పూజలందుకుంటున్నాడు. గర్భాలయంలో గణపతి తొండం లేకుండా బాలగణపతి రూపంలో మనిషి ముఖంతో వెలసి ఉండడం విశేషం. ఇలాంటి ఆలయం చాలా అరుదుగా ఉంటుంది. దీన్నే ఆది వినాయక ఆలయం అని కూడా పిలుస్తారు.

ఇతర ఉపాలయాలు

తిలతర్పణపురి క్షేత్రంలో నరముఖ గణపతి తో పాటు పరమేశ్వరుడిని, స్వర్ణవల్లి దేవిని, సరస్వతి దేవిని కూడా దర్శించుకోవచ్చు.

అగస్త్యుడు పూజించే గణపతి

ప్రతి మాసంలో పౌర్ణమి తరువాత వచ్చే సంకటహర చతుర్థి రోజు అగస్త్య మహర్షి స్వయంగా ఆది వినాయకుడిని పూజిస్తారని ఇక్కడి భక్తుల విశ్వాసం. ఈ నరముఖ గణపతిని పూజించడం వల్ల విద్యార్థులకు బుద్ధి బలం పెరుగుతుందని, అఖండ విజయాలు సాధిస్తారని నమ్మకం. అంతేకాదు నరముఖ గణపతి దర్శనంతో కుటుంబ సంబంధాలు బలపడతాయని, కుటుంబంలో సుఖశాంతులు నెలకొంటాయని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని విశ్వాసం.

ఎలా చేరుకోవాలి?

తిలతర్పణపురి నరముఖ గణపతి ఆలయం తమిళనాడులోని కూతనూరు సరస్వతీ ఆలయానికి 3 కి. మీల దూరంలోను, తిరునల్లార్ శని భగవానుని ఆలయానికి 25కి.మీ ల దూరంలోను వెలసి ఉంది.

సిద్ధి బుద్ధిని ప్రసాదిస్తున్న ఈ నరముఖ గణపతి ఆలయాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

ఓం శ్రీ మహాగణాధిపతయే నమఃఅంతేకాక ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం .

# మటన్ ప్రియులకు అలర్ట్.. మాంసంలోని ఆ భాగాలను తింటే గుండె జబ్బులు తప్పవు.. వైద్యుల షాకింగ్ నివేదిక!




అంతర్జాతీయ వైద్య సంస్థ అయిన క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ నివేదికల ప్రకారం... మటన్‌లోని అన్ని భాగాలలో ఒకే పరిమాణంలో కొవ్వు ఉండదు. మనం కొనుగోలు చేసే భాగాలను బట్టి అందులోని కేలరీలు , సంతృప్త కొవ్వుల శాతం మారుతుంటుంది. చెడు ముక్కలను ఎంచుకోవడం వల్ల అది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను విపరీతంగా పెంచుతుంది. కాబట్టి మటన్ తినేముందు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏ భాగంలో కొవ్వు , కేలరీలు ఎక్కువగా ఉంటాయి? మాంసాహార ప్రియులు ఎక్కువగా ఇష్టపడే మటన్‌లోని రొమ్ము (దీతీమ్ఖుర్), పక్కటెముకలు (=అఎం) , మెడ (చీవఖ్ఎ) భాగాలలో కొవ్వు , కేలరీలు అత్యధిక పరిమాణంలో ఉంటాయి. ఈ భాగాలు వండిన తర్వాత తినడానికి చాలా జ్యూసీగా, మృదువుగా , ఎంతో రుచికరంగా ఉన్నప్పటికీ, వీటిలో ఉండే అధిక కొవ్వు పదార్థాలు శరీరంలో ఎల్‌డీఎల్ (ూణూ -- చెడు కొలెస్ట్రాల్) స్థాయిలను చాలా వేగంగా పెంచుతాయి. కాబట్టి గుండె జబ్బులు ఉన్నవారు లేదా బరువు తగ్గాలనుకునే వారు ఈ భాగాలకు దూరంగా ఉండటం మంచిది.ఏ భాగాలు ఆరోగ్యకరమైనవి? మీరు తక్కువ కొవ్వు , ఎక్కువ ప్రోటీన్ పొందాలనుకుంటే మటన్ కొనేటప్పుడు సరైన భాగాలను ఎంచుకోవాలి. మేక వీపు భాగం, కాలు లేదా తొడ మాంసంలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. వైద్య పరిభాషలో దీనిని 'లీన్ మీట్' అంటారు. మీరు బరువు నియంత్రణలో ఉంచుకోవాలన్నా లేదా కొలెస్ట్రాల్, గుండె ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతున్నా కూడా ఈ తొడ లేదా కాలు భాగంలోని ముక్కలను ఎంచుకుని తినడం అత్యంత సురక్షితమైన మార్గం.

గుండెపోటు ప్రమాదం మటన్‌ను పరిమితికి మించి ఎక్కువగా తినడం వల్ల శరీరానికి తీవ్రమైన హాని కలుగుతుంది. మటన్‌లోని సంతృప్త కొవ్వులు రక్తనాళాల లోపలి పొరలలో (ూతీవతీఅవం) కొవ్వు గడ్డలుగా పేరుకుపోయేలా చేస్తాయి. దీనివల్ల కాలక్రమేణా రక్త ప్రసరణకు తీవ్ర ఆటంకాలు ఏర్పడి, అధిక రక్తపోటు, గుండెపోటు వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది.

యూరిక్ యాసిడ్ , కీళ్ల నొప్పులు మటన్‌లో 'ప్యూరిన్లు' అనే రసాయన సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో జీర్ణం అయినప్పుడు యూరిక్ యాసిడ్‌గా మారతాయి.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!



నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురువు అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

## గురువారం పరిహారం!

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్జన సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

## దక్షిణామూర్తి ఆరాధన

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

## కొబ్బరి చిప్పలో దీపారాధన

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

## గోపూజ

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుయివారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని ద

## దత్త పారాయణ

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

## గురు క్షేత్రాల దర్శనం

జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురుపురం, శిర్డీ సాయినాధుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

## పిల్లలు మాట వినడం లేదా!

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరఫున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరఫున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.

విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శు భాలు పొందవచ్చు.

## ఓం శ్రీ గురుభ్యోనమః!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# వేంకటేశుని నామస్మరణతో 32 వేల సంకీర్తనల- భక్తి సాగరంలో అమృతధారగా అన్నమయ్య జీవితం



బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే!' అంట ఈ చరాచర సృష్టి మొత్తం వ్యాపించి ఉన్నది శ్రీనివాసుడే అని భావించి తన కీర్తనలతో కొండలలో నెలకొన్న కోనేటిరాయుని స్వరాభిషేకం చేసిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుని జయంతి సందర్భంగా ఆ మహనీయుని జీవిత విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం. జననంఎందరో మహనీయులు జన్మించిన వైశాఖమాసంలోనే శ్రీ అన్నమాచార్యులు కూడా జన్మించాడు. అన్నమయ్య మే 9, 1408 వ సంవత్సరంలో కడప జిల్లా మండలంలోని తాళ్లపాకలో జన్మించారు.

## అదృశ్య తేజస్సు ప్రసాదించిన దివ్య ఖడ్గం

శ్రీనివాసుని భక్తులైన నారాయణసూరి, లక్కమాంబ దంపతులకు సంతానం లేకపోవడంతో తీవ్ర వ్యధకు గురయ్యారు. ఈ పుణ్య దంపతులు సంతానం కోసం చేయని వ్రతం లేదు. తమకు సంతానం ప్రసాదించమని ఆ దంపతులు వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమల చేరుకొని స్వామి మందిరంలోకి ప్రవేశించారు. గరుడ స్థంభం వద్ద సాష్టాంగపడి మొక్కారు. ఆ సమయంలో వాళ్లకు ఏదో మైకం కమ్మినట్లైంది. కళ్లు మిరుమిట్లు గొలిపే ఒక తేజస్సు కనిపించి ధగధగ మెరిసే ఖడ్గాన్ని వాళ్ల చేతుల్లో పెట్టి అదృశ్యమైంది. ఆ విధంగా వేంకటేశ్వరస్వామి తన నిజ ఖడ్గమైన నందకాన్ని ఆ పుణ్య దంపతులకు ప్రసాదించాడు. వాళ్లు పరమానందంతో వేంకటపతిని దర్శించి, సంతోషంతో తాళ్లపాకకు తిరిగి వచ్చారు.

## అన్నమయ్య జననం

కొంతకాలానికి లక్కమాంబ గర్భవతి అయింది. వైశాఖ మాసం పౌర్ణమి రోజు విశాఖ నక్షత్రంలో ఆ పుణ్య దంపతులకు అన్నమయ్య జన్మించాడు. ఆ దంపతుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. బాల్యంలో అన్నమయ్య మాటిమాటికీ వెంకన్న పేరు చెబితేనే ఉగ్గుపాలు త్రాగేవాడు. వేంకటపతికి మొక్కమని చెబితేనే మొక్కేవాడు. వేంకటపతి మీద జోల పాడితే నిద్ర పోయేవాడు.

## తిరుమల పయనం

ఊరికే పాటలు పాడుతూ ఉంటే జీవనం ఎలా సాగుతుందని పెద్దలు మందలించిన మీదట పశువుల కోసం గడ్డి కోయడానికి అడవికి వెళ్లిన అన్నమయ్య జీవితం ఆ రోజు నుంచి గొప్ప మలుపు తిరిగింది. వేంకటనాథుని దర్శనం కోసం తిరుమల వెళ్తున్న యాత్రికుల గుంపుతో కలిసి తిరుమల చేరుకున్నాడు.

## శ్రీవారి దివ్య దర్శనం

బంగారు వాకిలి చెంతకు చేరి, దివ్య పాదాలతో, కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

**వివాహం**కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

అన్నమయ్య తిరుమలలో ఉన్నాడని తెలిసి అతని తల్లిదండ్రులు ఇంటికి రమ్మని బ్రతిమాలి తిరిగి తీసుకు వెళ్లారు. తిమ్మక్క, అక్కమ్మ అనే ఇద్దరు కన్యలను వివాహం చేసుకున్నాడు. తిరిగి తన భార్యలతో కలిసి శ్రీనివాసుని దర్శించినప్పుడు శ్రీవారికి రోజుకొక సంకీర్తన వినిపించాలని నిర్ణయిం చుకుంటాడు. అప్పటి నుంచి అన్నమయ్య శ్రీవారి మీద పుంఖానుపుంఖాలుగా కీర్తనలు రచించగా, అతని శిష్యులు వాటిని గానం చేస్తూ తాళపత్రాలకు ఎక్కించసాగారు.

## రాజాశ్రయం

కొంతకాలం అన్నమయ్య సాళ్వ నరసింగరాయలు ఆస్థానంలో రాజును ఆశ్రయించి ఉన్నాడు. కానీ రాజాశ్రయం తనకు సరైనది కాదని తలచిన అన్నమయ్య తిరుమల చేరాడు. తన శేషజీవితాన్ని స్వామి సన్నిధిలో నిత్యారాధనలో, సంకీర్తనా దీక్షలో గడిపాడు. ఈ దశలో బహుశా ఆధ్యాత్మిక సంకీర్తనలు అధికంగా రచించాడు.

## వేంకటేశ్వరునితో ఐక్యం

95 సంవత్సరాలు జీవించి, వేంకటేశుని సేవలో తన జీవితాన్ని చరితార్థం చేసుకున్న అన్నమయ్య ఫాల్గుణ బహుళ ద్వాదశి నాడు 1503 ఫిబ్రవరి 23 రోజున శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో స్వామిలో ఐక్యమయ్యాడు. ఆ కాలంలో రాగిరేకుల మీద రాసిన తిధుల కారణంగా అన్నమయ్య జనన, మరణ విశేషాలు లోకానికి తెలుస్తున్నాయి. నేటికీ ఏడుకొండలవాడు అన్నమయ్య వంశస్థులు పాడే సుప్రభాతంతో మేల్కొంటాడు. లాలిపాట తో నిద్రపోతాడు. భక్తి మార్గంలో పయనిస్తూ దాదాపు 32 వేల సంకీర్తనలతో శ్రీనివాసునికి స్వరాభిషేకం చేసిన అన్నమయ్య జయంతి ఉత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తారు. ఆ మహనీయుని జన్మదినం రోజు అన్నమయ్య చూపిన భక్తి మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి. ఓం నమో వేంకటేశాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఆ 33 బంతులే కొంపముంచాయ్



ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 190 పరుగుల భారీ స్కోరు సాధించింది. అయితే, ఒకానొక దశలో 200 పరుగులను అలవోకగా దాటేలా కనిపించిన భారత్, మిడిల్ ఓవర్లలో చేసిన కొన్ని చిన్నపాటి తప్పుల వల్ల ఆ మైలురాయిని అందుకోలేకపోయింది.అదిరిపోయే ఆరంభం ఇచ్చిన ఓపెనర్లు ..మాంచెస్టర్‌లో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన పునాది వేశారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు తొలి వికెట్‌కు కేవలం ఐదు ఓవర్లలోనే 50 పరుగులు జోడించి ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. జట్టు స్కోరు 65 పరుగుల వద్ద ఉన్నప్పుడు సూర్యవంశీ, అభిషేక్ శర్మ ఇద్దరూ అవుట్ అయినప్పటికీ, వారు అందించిన వేగం జట్టుకు ఎంతగానో ఉపయోగపడింది.శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ మెరుపులు..పవర్‌ప్లే ముగిసిన తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మైదానంలో పరుగుల వరద పారించాడు. కేవలం 22 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 37 పరుగులు చేసి భారత స్కోరును వేగంగా ముందుకు నడిపించాడు. ఇషాన్ కిషన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దిన అయ్యర్, జట్టు స్కోరును 12.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 130 పరుగులకు చేర్చాడు. ఈ దశలో భారత్ కనీసం 210 పరుగులైనా చేస్తుందని అందరూ భావించారు.ఆ 33 బంతులు.. కొంపముంచిన తడబాటు

13వ ఓవర్ చివరి బంతికి శ్రేయస్ అయ్యర్ అవుట్ కావడంతో భారత ఇన్నింగ్స్ ఒక్కసారిగా మందగించింది. 13వ ఓవర్ నుండి 18.3 ఓవర్ల మధ్య భారత్ వరుసగా 4 వికెట్లు కోల్పోయింది. ఈ 33 బంతుల్లో భారత బ్యాటర్లు కేవలం 34 పరుగులు మాత్రమే చేయగలిగారు. ఇక్కడే రన్‌రేట్ ఘోరంగా పడిపోయింది. సామ్ కరన్ బౌలింగ్‌లో శివం దుబే కేవలం 5 పరుగులు (7 బంతులు) చేసి అవుట్ కాగా, ఇషాన్ కిషన్ 49 పరుగులు చేసినప్పటికీ దాని కోసం ఏకంగా 40 బంతులు తీసుకున్నాడు. అక్షర్ పటేల్ కూడా కేవలం 2 పరుగులకే రన్ అవుట్ కావడంతో భారత్ తీవ్ర ఒత్తిడిలో పడింది.ఆదుకున్న తిలక్ వర్మ..

మిడిల్ ఆర్డర్ వైఫల్యంతో తక్కువ స్కోరుకే పరిమితం అవుతుందనుకున్న తరుణంలో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ జట్టును ఆదుకున్నాడు. చివరి ఓవర్లో జోఫ్రా ఆర్చర్ వేసిన మొదటి మూడు బంతుల్లో 2 సిక్సర్లు, ఒక ఫోర్ బాది స్టేడియాన్ని హోరెత్తించాడు. తిలక్ కేవలం 11 బంతుల్లో 24 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవడంతోనే భారత్ 190 పరుగుల గౌరవప్రదమైన స్కోరునైనా అందుకోగలిగింది. ఇంగ్లండ్ బౌలర్లలో సామ్ కరన్ 3 వికెట్లతో భారత మిడిల్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు.

# 'ఇంగ్లాండ్‌లో ఐపీఎల్ పిచ్‌లు ఉండవురా బాబూ



అద్భుతమైన ఐపీఎల్ ఫామ్‌తో, ఎన్నో భారీ అంచనాల నడుమ భారత జాతీయ జట్టులోకి అడుగుపెట్టిన 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీకి తొలి మ్యాచ్‌లోనే చేదు అనుభవం ఎదురైంది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఈ కుర్రాడు దారుణంగా విఫలమయ్యాడు. దీంతో నెట్టింట భారత అభిమానులు అతడిపై విమర్శల వర్షం కురిపిస్తూ తీవ్ర స్థాయిలో ట్రోల్ చేస్తున్నారు.

ఆరంభం అదుర్స్.. ముగింపు బెదుర్స్..!

మాంచెస్టర్ వేదికగా ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్ ద్వారా వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. సీనియర్ ఆటగాడు, వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్ సభ్యుడు సంజూ శాంసన్‌ను పక్కనపెట్టి మరీ టీమిండియా మేనేజ్‌మెంట్ ఈ 15 ఏళ్ల కుర్రాడికి ఓపెనర్‌గా అవకాశం ఇచ్చింది. ఇంగ్లాండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో భారీ సిక్సర్‌తో ఇన్నింగ్స్ ప్రారంభించిన వైభవ్.. ఆ తర్వాత అదే ఊపును కొనసాగించలేకపోయాడు. క్రీజులో ఎదుర్కొన్నది 10 బంతులే అయినా అందులో కేవలం 14 పరుగులు మాత్రమే చేసి, పార్ట్ టైమ్ స్పిన్నర్ విల్ జాక్స్ బౌలింగ్‌లో జోస్ బట్లర్‌కు చిక్కి స్టంపౌట్ అయ్యాడు. ఎంతో ఉత్కంఠగా అతడి బ్యాటింగ్ కోసం ఎదురుచూసిన అభిమానులకు ఈ ప్రదర్శన తీవ్ర నిరాశను మిగిల్చింది.సచిన్ రికార్డు బద్దలు.. కానీ ప్రదర్శన నిరాశ!

ఈ మ్యాచ్‌తో వైభవ్ సూర్యవంశీ ఒక అరుదైన చరిత్ర సృష్టించాడు. కేవలం 15 ఏళ్ల 99 రోజుల వయసులో బరిలోకి దిగి, అంతర్జాతీయ క్రికెట్ ఆడిన అత్యంత పిన్న వయస్కుడైన భారతీయ క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. 1989లో పాకిస్థాన్‌పై అరంగేట్రం చేసి దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన రికార్డును వైభవ్ బద్దలు కొట్టాడు. అయితే, రికార్డులటైమ్ స్పిన్నర్ విల్ జాక్స్ బౌలింగ్‌లో జోస్ పరంగా సచిన్‌ను దాటేసినా, మైదానంలో మాత్రం తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక విమర్శల పాలయ్యాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో పరుగుల వరద పారించి ఏకంగా ఆరెంజ్ క్యాప్ కైవసం చేసుకున్న వైభవ్ సూర్యవంశీ.. ఇంగ్లాండ్ గడ్డపై మాత్రం తేలిపోయాడు. దీంతో నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా అతడిని ఆటాడుకుంటున్నారు. "ఇంగ్లాండ్‌లో ఐపీఎల్ తరహాలో ఉండే ఫ్లాట్ పిచ్‌లు ఉండవు తమ్ముడూ.. ఇక్కడ బంతి స్వింగ్ అవుతుంది, పరుగులు చేయడం అంత సులువు కాదు" అంటూ ఘాటుగా కామెంట్లు పెడుతున్నారు. "కేవలం ఒక అద్భుతమైన ఐపీఎల్ సీజన్ చూసి, విరాట్ కోహ్లీ లాంటి దిగ్గజాలతో పోల్చడం మానేయాలి" అని మరికొందరు విమర్శిస్తున్నారు

# టీమిండియా ఫ్యాన్స్‌కు మళ్లీ నిరాశే..



ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20లో టీమిండియా ఓటమి చెందింది. మాంచెస్టర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. 20 ఓవర్లలో 190-7 పరుగులు చేసింది. ఆ తర్వాత లక్ష్యాన్ని చేధించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్.. 19 ఓవర్లలో 191-6 పరుగులతో గెలుపును సొంతం చేసుకుంది. తొలి టీ 20 వర్షం కారణంగా రద్దవ్వగా.. రెండో టీ20లో భారత్ రాణించలేకపోయింది. దీంతో రెండో టీ20 ఇంగ్లండ్ వశమైంది. భారత బ్యాటర్లలో అభిషేక్ శర్మ 43(24), ఇషాన్ కిషన్49(40), శ్రేయస్ అయ్యర్37(22), తిలక్ శర్మ 24(11) పరుగులతో రాణించారు. ఇక ఇంగ్లండ్ బ్యాటర్లలో హ్యారీ బ్రూక్ 39(15), టామ్ బాంటన్ 39(32), జాకబ్ బెథెల్ 76(46) పరుగులతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో సామ్ కర్రన్ 3, జోఫ్రా ఆర్చర్ 1, విల్ జాక్స్ 1 వికెట్ తీశారు.కాగా తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. 20 ఓవర్లలో 189-7 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (59), శ్రేయస్ అయ్యర్ (47 బంతుల్లో 68) పరుగులతో రాణించారు. ఆఖర్లో శివమ్ దూబే (21 బంతుల్లో 42 నాటౌట్)గా నలిచాడు. కానీ వర్షం కారణంగా మ్యాచ్ రద్దు కావడంతో టీమిండియా ఫ్యాన్స్ నిరాశ చెందారు.

# 10 ఏళ్లలో కోటీశ్వరులు కావాలా.. నెలకు ఎంత SIP చేయాలో తెలుసుకోండి!



ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఒక పెద్ద ఆర్థిక లక్ష్యం ఉంటుంది. అయితే, బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఖీఐ) లేదా బంగారం కొనుగోలు చేయడం ద్వారా కోటి రూపాయల వంటి భారీ నిధిని సంపాదించుకోవాలనే ఆశతో దశాబ్దాల కాలం వేచి చూడాల్సి వస్తుంది. ఒకవేళ మీరు కేవలం 10 ఏళ్ల మధ్యకాలిక వ్యవధిలోనే కోటీశ్వరులు కావాలని లక్ష్యంగా పెట్టుకుంటే, దానికి మ్యూచువల్ ఫండ్స్‌లో ూఎూ ఒక అత్యుత్తమమైన, క్రమశిక్షణతో కూడిన మార్గంగా మారుతుందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.10 ఏళ్లలో రూ. 1 కోటి: ఎంత పెట్టుబడి పెట్టాలి?:

మ్యూచువల్ ఫండ్స్ క్యాల్కులేటర్ ప్రకారం.. 10 ఏళ్లలో కోటి రూపాయల మైలురాయిని అందుకోవడానికి మీరు ప్రతి నెలా ఇన్వెస్ట్ చేయాల్సిన మొత్తం, మీ పెట్టుబడిపై వచ్చే వార్షిక రాబడి (=వ్‌బతీఅం) శాతంపై ఆధారపడి ఉంటుంది. ఆ లెక్కలు ఇలా ఉన్నాయి:12శాతం వార్షిక రాబడి లభిస్తే: ఒకవేళ మీ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిపై సగటున ఏడాదికి 12 శాతం వడ్డీ లభిస్తే, 10 ఏళ్లలో రూ.1 కోటి పూర్తి కావడానికి మీరు ప్రతి నెలా రూ. 43,150 చొప్పున ూఎూ చేయాలి. 10 సంవత్సరాల తర్వాత మీ వద్ద సుమారు రూ.1,00,25,431 నిధి సిద్ధంగా ఉంటుంది.మీ బెడ్‌రూమ్‌లో ఈ మొక్క ఉంటే చాలు.. ఆరోగ్యం,ప్రశాంతత మీ సొంతం!

14శాతం వార్షిక రాబడి లభిస్తే: స్టాక్ మార్కెట్ పనితీరు బాగుండి, మీకు వార్షికంగా 14 శాతం రిటర్న్ వస్తే, మీ నెలవారీ పెట్టుబడి భారం తగ్గుతుంది. అప్పుడు మీరు నెలకు రూ.38,250 ఇన్వెస్ట్ చేస్తే సరిపోతుంది. ఇది 10 ఏళ్లలో రూ.1,00,24,995 అవుతుంది.16శాతం వార్షిక రాబడి లభిస్తే: ఒకవేళ మీరు ఎంచుకున్న ఫండ్స్ అత్యుత్తమంగా రాణించి 16 శాతం వరకు వార్షిక రాబడిని అందిస్తే, మీ నెలవారీ భారం మరింత తగ్గుతుంది. మీరు నెలకు కేవలం రూ. 33,750 పెట్టుబడి పెడితే చాలు, 10 ఏళ్లలో రూ.1,00,05,913 మార్కును సులభంగా దాటవచ్చు.ఇక్విటీ మ్యూచువల్ ఫండ్స్ ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 10 శాతానికి మించి వార్షిక రాబడిని ఆశించే వారికి ఇక్విటీ మ్యూచువల్ ఫండ్స్ (షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టే ఫండ్స్) ఏకైక ప్రత్యామ్నాయం. డెట్ ఫండ్స్ లేదా ప్రభుత్వ పొదుపు పథకాలలో ఇంత పెద్ద మొత్తంలో రిటర్న్ రావడం కష్టం. కాబట్టి మీ లక్ష్యం 10 ఏళ్లలో కోటి రూపాయలు అయితే, మీ పెట్టుబడిలో సింహభాగం ఇక్విటీ ఫండ్స్‌లో ఉండాలి. అయితే, ఇక్విటీ మ్యూచువల్ ఫండ్స్ మార్కెట్ అస్థిరతలకు లోబడి ఉంటాయి.. కాబట్టి, పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టే ముందు ఒక సర్టిఫైడ్ ఆర్థిక సలహాదారుని సంప్రదించడం ఎల్లప్పుడూ శ్రేయస్కరం.

# గృహ బీమా తీసుకోవడం మంచిదేనా..? ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి..?



చాలామంది తమ సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు డబ్బులు పొదుపు చేసుకుంటూ ఉంటారు. తమ కష్టార్జితం మొత్తాన్ని కూడబెట్టుకుంటూ ఉంటారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణానికి అయ్యే మెటిరీయల్ ఖర్చులు పెరుగుతున్న క్రమంలో సొంతిల్లు నిర్మాణానికి అదనపు ఖర్చు అవుతుంది. దీంతో పొదుపు చేసుకున్న డబ్బులు సరిపోకపోవడం వల్ల బ్యాంకుల నుంచి హోమ్ లోన్లు తీసుకుంటున్నారు. హోమ్ లోన్లకు వడ్డీ రేటు చాలా తక్కువగా ఉంటుంది. దీంతో చాలామంది ఈ లోన్లను తీసుకుంటూ ఉంటారు. అయితే హోమ్ లోన్ తీసుకున్నప్పుడు ఇంటికి బీమా తీసుకోవడం అవసరమా.. లేదా అనే విషయాలు తెలుసుకుందాం.హోమ్ ఇన్స్యూరెన్స్ ఎలా పనిచేసుంది..?గృహ బీమా అనేది చాలా ఉపయోగపడుతుంది. రుణ గ్రహీతకు ఏదైనా లపడకుండా ఇది కాపాడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిగిలిన రుణాన్ని బీమా సంస్థ బ్యాంకులకు చెల్లిస్తుంది. దీని వల్ల ఈఎంఐ చెల్లించే చింతను తొలగిస్తుంది. లోన్ తీసుకున్న వ్యక్తి చనిపోతే బీమా సంస్థ మిగిలిన హోమ్ భూకంపాలు లాంటి ప్రమాదాల వల్ల మీ ఇంటికి హాని జరిగితే బీమా వర్తిస్తుంది.ఎప్పుడు తీసుకోవాలి..?రుణ తీసుకున్న వ్యక్తి పేరుపై ఎలాంటి లైఫ్ ఇన్స్యూరెన్స్ లేని సమయంలో గృహ బీమా అనేది తీసుకోవాలి. ఒకవేళ రుణం పొందిన వ్యక్తికి జీవిత బీమా ఉంటే హోమ్ ఇన్స్యూరెన్స్ అనేది ముఖ్యం కాదు. ఇక మీ కుటుంబాన్ని మీరు ఒక్కరే పోషిస్తుంటే గృహ బీమా అనేది తీసుకోవాలి. ఇక గృహ బీమా ప్రీమియం విషయానికొస్తే.. ప్రీమియంను ఒకేసారి చెల్లిస్తారు. ఒక్కోసారి వార్షికంగా చెల్లిస్తారు. కొన్నిసార్లు బ్యాంకులు దీనిని గృహ రుణానికి జోడించి ఈఎంఐతో పాటు క్రమంగా చెల్లించేలా చేస్తాయి.

# ఉన్నపళంగా పాత బంగారం అమ్మేస్తున్న భారతీయులు



రికార్డు స్థాయికి చేరిన తర్వాత బంగారం ధరలు తగ్గుముఖం పట్టడంతో దేశవ్యాప్తంగా అనేక కుటుంబాలు తమ వద్ద ఉన్న పాత బంగారు ఆభరణాలను విక్రయించి నగదుగా మార్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ధరలు మరింత తగ్గే అవకాశం ఉందనే అంచనాల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న అధిక ధరలను సద్వినియోగం చేసుకోవాలని చాలామంది భావిస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (×దీజీూ) గణాంకాల ప్రకారం.. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారతీయ కుటుంబాలు దాదాపు 50 టన్నుల పాత బంగారాన్ని విక్రయించాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 43 శాతం అధికం. బంగారం ధరలు గరిష్ఠ స్థాయికి చేరిన సమయంలో లాభాలను పొందేందుకు ప్రజలు పెద్దఎత్తున అమ్మకాలకు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.ఈ ఏడాది ప్రారంభంలో బంగారం ధరలు చరిత్రాత్మక గరిష్ఠ స్థాయికి చేరగా, ఇటీవల అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో కొంత తగ్గాయి. ప్రస్తుతం ధరలు ఇంకా అధికంగానే ఉన్నప్పటికీ, భవిష్యత్తులో మరింత తగ్గవచ్చనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగంలో లేని పాత ఆభరణాలను విక్రయించి నగదు పొందాలని అనేక కుటుంబాలు నిర్ణయించుకుంటున్నాయి. ఐబీజేఏ జాతీయ కార్యదర్శి సురేంద్ర మెహతా మాట్లాడుతూ.. అధిక ధరలను లాభంగా మార్చుకునేందుకు వినియోగదారులు ముందుకు వస్తున్నారని తెలిపారు. ధరలు మరింత తగ్గే అవకాశం ఉందనే భావన కూడా అమ్మకాలకు ప్రధాన కారణంగా మారిందన్నారు.పాత బంగారం విక్రయాలు పెరగడంతో దేశంలోని బంగారం రీసైక్లింగ్ పరిశ్రమకు కూడా ఊతం లభిస్తోంది. గృహాల్లో నిరుపయోగంగా ఉన్న ఆభరణాలను సేకరించి వాటిని శుద్ధి చేసి మళ్లీ ఆభరణాల తయారీదారులకు సరఫరా చేస్తున్నారు. ముత్తూట్ ఎగ్జిమ్ సంస్థ తన గోల్డ్ పాయింట్ల నెట్‌వర్క్‌లో పాత బంగారం లావాదేవీలు 40 శాతం పెరిగినట్లు వెల్లడించింది. వినియోగదారులు పారదర్శకమైన వ్యవస్థీకృత మార్గాల్లో బంగారాన్ని విక్రయించేందుకు ఆసక్తి చూపుతున్నారని సంస్థ సీఈఓ కీయుర్ షా పేర్కొన్నారు.ప్రపంచంలో అత్యధికంగా బంగారం వినియోగించే దేశాల్లో భారత్ ఒకటి. అయితే దేశ అవసరాల్లో అధిక భాగం దిగుమతుల ద్వారానే తీరుతోంది. ప్రస్తుతం రీసైకిల్ అయ్యే బంగారం పరిమాణం పెరగడం వల్ల దిగుమతులపై ఆధారపడటం కొంత మేర తగ్గే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. భారతీయ కుటుంబాల వద్ద సుమారు 30 వేల టన్నుల బంగారం నిల్వ



## నేను తెలుగు వాడినే.. ఒక్క ఛాన్స్ ఇవ్వండి ప్లీజ్

ప్రస్తుతం తమిళ చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు శ్రీమన్. వందలాది చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా మెప్పించిన ఆయన తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితమే. అయితే తాను పక్కా తెలుగువాడినని.. కానీ ఈ విషయం చాలా మందికి తెలియదని అంటున్నారు శ్రీమన్. తనకు ఒక్క ఛాన్స్ వస్తే తానేంటో నిరూపించుకుంటానని అంటున్నారు.తమిళ చిత్ర పరిశ్రమలో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు శ్రీమన్. వందలాది తమిళ సినిమాల్లో నటించినప్పటికీ, ఆయన పక్కా తెలుగువాడు అనే విషయం చాలా మందికి తెలియదు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా, మామిడాడ గ్రామానికి చెందిన శ్రీమన్.. సొంత మాతృభాష అయిన తెలుగులో సరైన గుర్తింపు రాలేదనే బాధతో ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్నారు. తాజాగా ఆయన ఆవేదనను గుర్తించి, టాలీవుడ్‌లో ఒక క్రేజీ ప్రాజెక్ట్ ద్వారా పెద్ద బ్రేక్ ఇచ్చారు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. గతంలో హైదరాబాద్‌లో విజయ్ 'వారిసు' సినిమా షూటింగ్ జరుగుతున్న సమయంలో, నిర్మాత దిల్ రాజు ద్వారా అనిల్ రావిపూడితో శ్రీమన్‌కు పరిచయం ఏర్పడింది. ఆ సమయంలోనే శ్రీమన్ తన మాతృభాషలో నటించాలనే కోరికను దర్శకుడికి తెలియజేశారు. శ్రీమన్ ప్రతిభను గుర్తించిన అనిల్ రావిపూడి, ప్రస్తుతం వెంకటేష్ , కల్యాణ్ రామ్ కాంబినేషన్‌లో తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక మల్టీస్టారర్ చిత్రంలో ఆయనకు ఒక అద్భుతమైన, కీలకమైన పాత్రను అందించారుఈ తెలుగు సినిమా అవకాశం కోసం శ్రీమన్ తమిళంలో అప్పటికే ఒప్పుకున్న నాలుగు పెద్ద సినిమాలను కూడా వదులుకోవడం విశేషం. సొంత భాషలో నటించడం కోసం ఆయన చేసిన ఈ త్యాగాన్ని తమిళ దర్శకులు, ఆయన స్నేహితులు కూడా ఎంతగానో అభినందిం చారు. ఇప్పటికే వారం రోజుల పాటు షూటింగ్‌లో పాల్గొన్న శ్రీమన్, ఈ సినిమా సెట్స్‌లో ఉన్న ఎనర్జీ , అయ్యారు."అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదు" అనే సామెతను గుర్తుచేస్తూ, అనిల్ రావిపూడి సినిమాతో తెలుగులో తనకున్న పెద్ద వెలితి తీరిపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దాదాపు రెండు మూడేళ్ల తర్వాత మళ్లీ తెలుగులో డైలాగులు చెప్పడం తనకు ఎనకామెడీ టైమింగ్ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని సోషల్ మీడియా వేదికగా ఎవెకామెడీ టైమింగ్ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ ాషనల్ లేని ఆనందాన్ని ఇస్తోందని శ్రీమన్ పేర్కొన్నారు. పూర్తి వినోదాత్మకంగా సాగే ఈ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు శ్రీమన్ మరింత దగ్గరవ్వాలని, టాలీవుడ్‌లో ఆయనకు మరిన్ని మంచి అవకాశాలు రావాలని ఆశిద్దాం.



## గత్తరలేపిన రెజీనా కాసాండ్రా.

రెజీనా కాసాండ్రా.. ఈ అందాల భామ ఒకానొక సమయంలో టాప్ హీరోయిన్ గా రాణించింది. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగు, తమిళం,కన్నడ సినిమాల్లో నటిస్తూ అలరిస్తుంది. ఈ ముద్దుగుమ్మ 1990 డిసెంబర్ 13న చెన్నైలో జన్మించింది. చిన్న వయస్సులోనే సినిమా రంగంలోకి అడుగుపెట్టిన రెజీనా, 2005లో తమిళ చిత్రం "కండా నాల్ ముదల్"తో తన నటనా జీవితాన్ని ప్రారంభించింది.తెలుగులో "శివ మనసులో శృతి" ద్వారా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ చిత్రంలో ఆమె నటనకు "సైమా ఉత్తమ తొలి చిత్ర నటి" అవార్డు కూడా వచ్చింది. రెజీనా తెలుగులో "రొటీన్ లవ్ స్టోరీ", "పిల్లా నువ్వు లేని జీవితం", "సుబ్రహ్మణ్యం ఫర్ సేల్", "పవర్" వంటి సినిమాల్లో నటించి క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. తమిళంలో "కేడి బిల్లా కిల్లాడి రంగా", "మానగరం" వంటి చిత్రాల్లో ఆమె నటన ప్రశంసలు పొందింది.తెలుగులో "శివ మనసులో శృతి" ద్వారా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ చిత్రంలో ఆమె నటనకు "సైమా ఉత్తమ తొలి చిత్ర నటి" అవార్డు కూడా వచ్చిలడ్కీ కో దేఖా తో ఐసా లగా" చిత్రంతో హిందీలో ప్రవేశించింది. తాజాగా ంది. రెజీనా తెలుగులో "రొటీన్ లవ్ స్టోరీ", "పిల్లా నువ్వు లేని జీవితం", "సుబ్రహ్మణ్యం ఫర్ సేల్", "పవర్" వంటి సినిమాల్లో నటించి క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. తమిళంలో "కేడి బిల్లా కిల్లాడి రంగా", "మానగరం" వంటి చిత్రాల్లో ఆమె నటన ప్రశంసలు పొందింది.ఈ బ్యూటీ విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటుంది. "సుబ్రహ్మణ్యం ఫర్ సేల్"లో సాంప్రదాయ అమ్మాయి, "జ్యో అచ్యుతానంద"లో స్టూడెంట్, "అ"లో డ్రగ్ అడిక్ట్ వంటి పాత్రల్లో తన సత్తా చాటింది. ఈ భామ బాలీవుడ్‌లోకి కూడా అడుగుపెట్టింది. 2019లో "ఏక్ లడ్కీ కో దేఖా తో ఐసా లగా" చిత్రంతో హిందీలో ప్రవేశించింది. తాజాగా విడుదలైన సన్నీ డియోల్ "జాట్" చిత్రంలో కీలక పాత్రలో కనిపించింది. అలాగే, వెబ్ సిరీస్‌లలో కూడా నటిస్తూ తన సత్తా చాటుతుంది.ఈ బ్యూటీ విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటుంది. "సుబ్రహ్మణ్యం ఫర్ సేల్"లో సాంప్రదాయ అమ్మాయి, "జ్యో అచ్యుతానంద"లో స్టూడెంట్, "అ"లో డ్రగ్ అడిక్ట్ వంటి పాత్రల్లో తన సత్తా చాటింది. ఈ భామ బాలీవుడ్‌లోకి కూడా అడుగుపెట్టింది. 2019లో "ఏక్ లడ్కీ కో దేఖా తో ఐసా లగా" చిత్రంతో హిందీలో ప్రవేశించింది. తాజాగా విడుదలైన సన్నీ డియోల్ "జాట్" చిత్రంలో కీలక పాత్రలో కనిపించింది. అలాగే, వెబ్ సిరీస్‌లలో కూడా నటిస్తూ తన సత్తా చాటుతుంది.

గతంలో రెజీనా చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఆమె మాట్లాడుతూ.. ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో వచ్చిన "అ" సినిమా స్క్రిప్ట్ చెప్పారు. నాకు హీరోయిన్‌గా ఛాన్స్ ఇస్తే చేస్తా.. లేదా ఏదైనా కీలకమైన , నటనకు ప్రాధలడ్కీ కో దేఖా తో ఐసా లగా" చిత్రంతో హిందీలో ప్రవేశించింది. తాజాగా―న్యత ఉన్న పాత్ర ఇస్తే చేస్తా అని చెప్పిందట.. అయితే హీరోయిన్ గా ఇప్పటికే కాజల్ ను ఫిక్స్ చేశాం అని చెప్పారు. సరే మరో బలమైన పాత్ర ఇవ్వమని అడిగాను. లేదంటే సినిమా చేయను అని తెగేసి చెప్పా అని తేలింది.



## అన్న ఎన్టీఆర్‌కు 'విశ్వవిఖ్యాత నటసార్వభౌమ' బిరుదు ఎలా వచ్చిందో తెలుసా..?

ఎన్టీఆర్ భారతీయ సినిమా చరిత్రలో ఒక అగ్ర నటుడు. ఆయన పోషించిన అనేక పాత్రల వల్ల ఆయనకు పేరు ప్రఖ్యాతులు లభించాయి. అదే సమయంలో, ఆయన నటించడం వల్ల కొన్ని పాత్రలకు అమితమైన గుర్తింపు దక్కింది. రాముడు, కృష్ణుడు, భీముడు, భీష్ముడు, కర్ణుడు, దుర్యోధనుడు, అర్జునుడు వంటి పౌరాణిక పాత్రలు పోషించినప్పుడు ఆ పురాణ పురుషులందరూ ఎన్టీఆర్‌లోకి పరకాయ ప్రవేశం చేశారని చెప్పాలి. ఆయన రూపంలో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. కృష్ణుడు ఇలా, రాముడు అలా ఉండేవాడు కాబోలు అని జనాన్ని మురిపించి, ఆనందపారవశ్యంతో మైమరచిపోయే విధంగా ఎన్టీఆర్ పౌరాణిక పాత్రలు విశ్వవిఖ్యాతమయ్యాయి. అందుకే ఆయనను విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అని పిలుచుకున్నారు. ఈ అపురూపమైన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ అనే బిరుదు ఎన్టీఆర్‌కు ఎలా వచ్చిందో, ఎవరు ఇచ్చారో తెలుసుకోవడం ఆసక్తికరం. 1963 ఆరంభంలో జరిగిన ఒక దైవిక సంఘటనతో ఈ బిరుదు ఆయన జీవితంలోకి ప్రవేశించింది. ఆ సమయంలో ఎన్టీఆర్ నటించిన నర్తనశాల చిత్రం విడుదలై విజయవిహారం చేస్తోంది. ఆ సినిమాలో ఎన్టీఆర్ పోషించిన బృహన్నల పాత్రకు అద్భుతమైన స్పందన వచ్చింది. అరివీర భయంకరుడైన అర్జునుడిగా, శాపవశాత్తూ అర్ధనారిగా మారిన బృహన్నలగా ఎన్టీఆర్ ప్రదర్శించిన నటన అసామాన్యమైనది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ ఒకరోజు గుంతకల్లుకు వెళ్లారు. సినిమా పంపిణీ రంగానికి కోస్తా ఆంధ్రలో విజయవాడ, నైజాంలో సికింద్రాబాద్ ఎలాగో, ఆ రోజుల్లో సీడెడ్‌లో గుంతకల్లు కూడా అలాగే ముఖ్యమైన కేంద్రం. సీడెడ్ అంటే రాయలసీమ జిల్లాలు. ఎన్టీఆర్ నటుడే కాదు, నిర్మాత కూడా. ఆయన సినిమాల పంపిణీ వ్యవహారాలను అట్లూరి బలరాం చూసుకునేవారు. నిర్మాత పుండరీకాక్షయ్యకు సొంత తమ్ముడే బలరాం. ఎన్టీఆర్‌కు పుండరీకాక్షయ్య దగ్గరి బంధువు, అత్యంత సన్నిహితుడు. గుంతకల్లు పర్యటనలో పనులన్నీ పూర్తయ్యాక, తిరుగు ప్రయాణానికి

## ప్రభాస్ చెప్పిన మాటలు జీవితంలో మార్చిపోలేను



విలక్షణ నటుడు రాజేంద్ర ప్రసాద్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఒకప్పుడు హీరోగా అలరించిన ఆయన.. ఇప్పుడు సహాయ నటుడిగా రాణిస్తున్నారు. తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఎన్నో విజయాలను చూశారు. అయితే, ఆయన వ్యక్తిగత జీవితంలో జరిగిన ఒక తీరని విషాదం సందర్భంగా తెలుగు సినిమా పరిశ్రమ ఆయనకు చూపిన అపూర్వ ప్రేమ, మద్దతు గురించి గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తన కుమార్తె మరణం తర్వాత సినీ రంగం మొత్తం తన పట్ల చూపిన అభిమానం తనకెప్పటికీ గుర్తుండిపోతుందని రాజేంద్ర ప్రసాద్ భావోద్వేగంగా పంచుకున్నారు. తన కుమార్తె మరణించినప్పుడు ప్రభాస్ లాంటి స్టార్ హీరో స్వయంగా తన ఇంటికి వచ్చి ఓదార్చడం తనను ఎంతగానో ఆశ్చర్యపరిచిందని అన్నారు. సాధారణంగా ప్రభాస్ బహిరంగ కార్యక్రమాలకు, ఇండస్ట్రీలో చాలా తక్కువగా బయటికి వస్తారని, అలాంటిది తన ఇంటికి వచ్చి పర్సనల్‌గా కలవడం ఆయన గొప్పదనానికి నిదర్శనం అని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ప్రభాస్ కేవలం పరామర్శించడమే కాదు, రాజేంద్ర ప్రసాద్‌కి ధైర్యాన్నిస్తూ "మీరు మాకు కావాలి. మీరు మాత్రం తగ్గద్దు, డల్ అవ్వద్దు. మీతో మాకు చాలా పని ఉంది. మీరు హుషారుగా ఉండండి ప్లీజ్" అని అన్నారని, ఆ మాటలు తనకెంతో ఆసరాగా నిలిచాయని రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మాటలను తానెప్పటికీ మర్చిపోలేనని తెలిపారు.



## మేం సరదా సరదాగానే సినిమాలు చూస్తాం

ఓటీటీలో చాలా సినిమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అటు థియేటర్స్ లో కొత్త సినిమాలు మంచి విజయాలను అందుకుంటుంటే.. ఓటీటీలో రిలీజ్ అయిన సినిమాల కూడా ప్రేక్షకులను విశేషంగా మెప్పిస్తున్నాయి. కొన్ని సినిమాలు థియేటర్స్ లో ఆకట్టుకోలేకపోయిన సినిమాలు కూడా ఓటీటీలో మెప్పిస్తాయి. థియేటర్లలో డిజాస్టర్ అయిన చిత్రాలు సైతం డిజిటల్ ప్లాట్ ఫామ్ లో సంచలనం సృష్టిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఓ సినిమా కొన్నేళ్ళుగా ఓటీటీలో దుమురేపుతుంది. ఈ సినిమా మొత్తం ఓ ఎత్తు క్లైమాక్స్ ఒకెత్తు.. ఆ సినిమా మరేదో కాదు కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించి దర్శకత్వం వహించిన కాంతార. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా ముందు కన్నడలో రిలీజ్ చేశారు. అక్కడ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఆతర్వాత ఇతర భాషల్లో విడుదల చేశారు. ఈ చిత్రానికి అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే.

2022 సంవత్సరంలో అత్యధిక వసూళ్లు సాధించిన నిలిచింది ఈ సినిమా. థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా మారింది. కేవలం రూ. 14 కోట్లతో నిర్మించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద మొత్తం వసూళ్లు రూ. 400 నుండి 450 కోట్ల వరకు కలెక్షన్స్ రాబట్టి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. దాదాపు 6 ఏళ్లుగా ఓటీటీలో ట్రెండ్ అవుతుంది ఈ సినిమా. ఈ సినిమాకు ప్రీక్వెల్ కూడా తెరకెక్కింది. ఆ సినిమా కూడా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో 'కాంతార'కి ముందు కథను చూపించారు. ఈ సినిమాకు కూడా రిషబ్ శెట్టి స్వయంగా రచన, దర్శకత్వం వహించారు. హోంబాలే ఫిల్మ్ పతాకంపై విజయ్ కిరగందూర్, చలువే గౌడ నిర్మించారు.

కాంతార సినిమాలో రిషబ్ శెట్టితో పాటు సప్తమి గౌడ, కిషోర్, అచ్యుత్ కుమార్ నటించారు. ఈ చిత్రానికి రిషబ్ శెట్టి 70వ జాతీయ చలనచిత్ర అవార్డులలో ఉత్తమ నటుడిగా అవార్డ్ అందుకున్నారు. అలాగే ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా అవార్డును అందుకుంది. కర్ణాటకలోని ఒక మారుమూల గ్రామంలో జరిగిన కథతో ఈ సినిమాను తెరకెక్కించారు ఆ ప్రాంత సంప్రదాయం.. మనిషి దురాశను చూపిస్తుంది. స్థానిక జానపద కథలు, ఆచారాలు, కర్ణాటకలోని దక్షిణ కన్నడలోని ప్రసిద్ధ సంప్రదాయం భూత కోలను ఎంతో అందంగా వెండితెరపైకి తీసుకువచ్చారు. ప్రస్తుతం కాంతార చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com